RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 182, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 12 - అక్టోబర్ - 2025 , వెల రూ.5/-

## రష్యా, చైనా కీలక ప్రతినిధుల సమక్షంలో... అత్యంత శక్తిమంతమైన క్షిపణిని ప్రదర్శించిన ఉత్తర కొరియా



వర్కర్స్ పార్టీ 80వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తర కొరియా భారీ సైనిక కవాతు

పరేడ్‌లో అత్యంత శక్తిమంతమైన హ్వాసోంగ్-20 క్షిపణి ప్రదర్శన

తమ సైనికులపై కిమ్ జాంగ్ ఉన్ ప్రశంసలు

## పాక్ హనీట్రాప్‌లో చిక్కిన రాజస్థాన్ వ్యక్తి.. ఆర్మీ రహస్యాల లీక్!



రాజస్థాన్‌లో పాక్ ఐఎస్ఐ ఏజెంట్‌గా పనిచేస్తున్న వ్యక్తి అరెస్ట్

సోషల్ మీడియా హనీట్రాప్‌లో చిక్కుకున్న నిందితుడు మంగత్ సింగ్

అల్వార్ ఆర్మీ కంటోన్మెంట్ రహస్యాలు పాకిస్థాన్‌కు లీక్

సమాచారం అందించినందుకు భారీగా డబ్బులు అందుకున్న వైనం

అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అధికారులు

## దుర్గగుడి చీరల వేలంలో రికార్డు.. ఏకంగా రూ. 8.15 కోట్లకు టెండర్ ఖరారు



దుర్గమ్మ చీరల టెండర్‌తో భారీగా పెరిగిన ఆలయ ఆదాయం

ఏడాదికి రూ. 8.15 కోట్లకు టెండర్ కైవసం చేసుకున్న గుంటూరు సంస్థ

గతంతో పోలిస్తే ఏకంగా రూ. 2.50 కోట్లకు పైగా అదనపు రాబడి

పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించిన ఆలయ అధికారులు

రాబోయే రెండేళ్లపాటు చీరల సేకరణ బాధ్యత కొత్త సంస్థదే

## చొరబాట్ల వల్లే ముస్లిం జనాభా అసాధారణంగా పెరుగుతోంది: అమిత్ షా



- దేశంలో కొన్ని ప్రాంతాల్లో జనాభా మార్పులకు చొరబాట్లే కారణమన్న అమిత్ షా
- కొన్ని పార్టీలు చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని ఆరోపణ
- అసోం, పశ్చిమ బెంగాల్‌లో ముస్లిం జనాభా అసాధారణ వృద్ధి అని వెల్లడి
- చొరబాట్లు దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి పెను ముప్పుగా అభివర్ణన
- సరిహద్దు భద్రతలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తప్పనిసరి అని స్పష్టీకరణ

# పప్పుధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి లక్ష్యంగా...

## 'ఆత్మనిర్భరత మిషన్' ప్రారంభం

2030-31 నాటికి పప్పుధాన్యాల ఉత్పత్తిని 350 లక్షల టన్నులకు పెంచడమే లక్ష్యం.

సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి 88 లక్షల ఉచిత విత్తన కిట్‌లను రైతులకు అందించాలని ప్రణాళిక.

కందులు, మినుములకు కనీస మద్దతు ధర పై 100% కొనుగోలుకు హామీబీ 1,000 ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు లక్ష్యం.



ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి మరియు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఉద్దేశించిన 'పప్పు ధాన్యాల ఆత్మనిర్భరత మిషన్'ను ఈ రోజు (అక్టోబర్ 11, 2025) లాంఛనంగా ప్రారంభించింది. ఈ ప్రతిష్టాత్మక మిషన్ యొక్క మిగతా.. 2లో

## నాకేమీ తొందర లేదు, నా తల రాత ఏమిటో నాకు తెలుసు



- ఈ ఏడాది చివరలో సీఎం మార్పు ఉంటుందని ప్రచారం
- అన్నింటికి కాలమే సమాధానం చెబుతుందన్న డీకే శివకుమార్
- ముఖ్యమంత్రి పదవి చేపట్టాలనే ఆశ ఉందని పరోక్షంగా తెలియజేసిన డీకే

తనకేమీ తొందర లేదని, తన తలరాత ఏమిటో తనకు బాగా తెలుసని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. కొంతకాలంగా కర్ణాటకలో ముఖ్యమంత్రి మిగతా.. 2లో

# బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే

- 42% కోటా కోసం సుప్రీంకోర్టుకు వెళ్లనున్న తెలంగాణ ప్రభుత్వం
- 42% రిజర్వేషన్ల జీవో పై హైకోర్టు మధ్యంతర స్టేబీ ట్రిపుల్ టెస్ట్ ఉల్లంఘనపై అభ్యంతరం.
- హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం.
- రిజర్వేషన్ల అంశం తేలేవరకు, 50% మించకుండా పాత విధానంలో స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు స్పష్టం.




: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లాల ని నిర్ణయించింది. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతు లకు (బీసీలకు) 42 శాతం రిజ ర్వేషన్లు కల్పిస్తూ ప్రభు త్వం జారీ చేసిన జీఓ 9 పై హైకోర్టు మధ్యంతర ఉత్త ర్వులు జారీ చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఈ రిజ ర్వేషన్ల పెంపుతో మిగతా.. 2లో

## ఏపీలో లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు




దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ హబ్‌గా విశాఖకు స్థానం

రక్షణ, తయారీ రంగాలలో నూతన పరిశ్రమల ఏర్పాటు

గ్రీన్ ఎనర్జీ, పర్యాటక రంగానికి ఊతం

రాజధాని నిర్మాణంతో పాటు పాలనా సంస్కరణలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ముఖ్య మంత్రి అధ్యక్షతన సమావేశమైన మంత్రిమండలి, ఏకంగా రూ. 1.27 లక్షల కోట్లకు పైగా విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు మిగతా.. 2లో

## పొత్తుకు నో అన్నారని... బీహార్‌లో భారీ ప్లాన్‌తో బరిలోకి ఒవైసీ ఎంఐఎం పార్టీ!



బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం సంచలన నిర్ణయం

ఏకంగా 100 స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రణాళిక

'ఇండియా' కూటమి నుంచి పొత్తుకు స్పందన కరవు

రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడమే లక్ష్యం

గత ఎన్నికల్లో ఐదు స్థానాలు గెలుచుకున్న ఎంఐఎం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీ కీలక నిర్ణయం తీసు కుంది. రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ఏకంగా 100 స్థానాల్లో పోటీ చేయాలని యోచిస్తు న్నట్లు ప్రకటించింది. 'ఇండియా' కూటమి నుంచి పొత్తు కోసం చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడం తో, ఒంటరిగా తమ బలాన్ని మిగతా.. 2లో

# అన్నదాతకు ఊరట

## అమరావతి రైతులకు పెండింగ్ కౌలు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

- భూ సమీకరణ రైతులకు చెల్లించాల్సిన వార్షిక కౌలులో పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది.
- దాదాపు 495 మంది రైతులకు సంబంధించి రూ. 6.64 కోట్లకు పైగా కౌలు నిధులను వారి బ్యాంకు ఖాతాల్లో సీఆర్‌డీఏ జమ చేసింది.
- సాంకేతిక కారణాలు, వారసత్వ సమస్యలతో నిలిచిన 9వ, 10వ, 11వ సంవత్సరాల కౌలు మొత్తాలను ఇప్పుడు పరిష్కరించి చెల్లించారు.
- రాజధాని నిర్మాణం తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో, భూములిచ్చిన అన్నదాతలకు హామీల అమలులో జాప్యం జరగదని ప్రభుత్వం స్పష్టం చేసింది.
- ఖాతాల్లోకి కౌలు నిధులు జమ, పెండింగ్ సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం




అమరావతి : రాజధాని అమరావతి నిర్మాణానికి భూములను త్యాగం చేసిన రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు అందించింది. భూ సమీకరణ పథకం కింద భూములిచ్చిన రైతులు, భూ యజమానులకు చెల్లించాల్సిన వార్షిక కౌలు బకాయిలను ప్రభుత్వం మిగతా.. 2లో

## 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




- లక్ష్మీ పురి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన పవన్
- పుస్తకాలు చదవడం వల్లే మానసిక పరిపక్వత వస్తుందన్న పవన్
- పవన్ కల్యాణ్ తన అభిమాన నాయకుడని చెప్పిన మంత్రి సత్యకుమార్

అమరావతి : పుస్తకాలు చదవడం ద్వారానే మానసిక పరిపక్వత సాధ్యమవుతుందని, తన జీవితంపై పుస్తకాల ప్రభావం ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఏ విషయంలోనైనా సమతుల్యత పాటించడం చాలా ముఖ్యమని, తన ఆలోచనలను ఇతరు లతో మిగతా.. 2లో

## కల్తీ మద్యం గుర్తించేందుకు కొత్త యాప్ తీసుకువస్తున్నాం : మంత్రి కొల్లు రవీంద్ర



కల్తీ మద్యం గుర్తింపునకు ఏపీఏటీఎస్ ప్రత్యేక యాప్

బాటిల్ లేబుల్ స్కాన్ చేస్తే తయారీ తేదీ, క్వాలిటీ వివరాలు

మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు

ఓటమి తర్వాతే పేర్ని నాని మానసిక దెబ్బతింది

కల్తీ మద్యం కేసుపై నాలుగు స్వతంత్ర బృందాలతో దర్యాప్తు

ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

## రష్యా, చైనా కీలక ప్రతినిధుల సమక్షంలో...
## అత్యంత శక్తిమంతమైన క్షిపణిని ప్రదర్శించిన ఉత్తర కొరియా

అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ ఉత్తర కొరియా తన సైనిక శక్తిని ప్రదర్శించడంలో వెనక్కి తగ్గడం లేదు. రష్యా, చైనా వంటి అగ్రరాజ్యాల మద్దతుతో మరింత ధీమాగా కనిపిస్తున్న ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్, తాజాగా తన అమ్ములపొదిలోని అత్యంత శక్తిమంతమైన ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. అధికార వర్కర్స్ పార్టీ 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి ప్యాంగ్యాంగ్‌లో భారీ స్థాయిలో నిర్వహించిన సైనిక కవాతులో ఈ ఆయుధ ప్రదర్శన చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి రష్యా, చైనాలకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధులు హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భారీ సైనిక కవాతులో 'హ్వాసోంగ్-20' అనే సరికొత్త ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని (ఐసీబీఎం) ఉత్తర కొరియా ప్రదర్శించింది. దీనిని తమ వద్ద ఉన్న 'అత్యంత శక్తిమంతమైన అణ్వస్త్ర వ్యూహాత్మక ఆయుధ వ్యవస్థ'గా అక్కడి ప్రభుత్వ మీడియా అభివర్ణించింది. ఈ క్షిపణితో పాటు సుదూర లక్ష్యాలను ఛేదించే క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్ లాంచ్ వాహనాలు, భూమి నుంచి గగనతలానికి, భూమి నుంచి భూమికి ప్రయోగించే ఇతర క్షిపణులను కూడా కవాతులో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి రష్యా భద్రతా మండలి డిప్యూటీ హెడ్ దిమిత్రి మెద్వెదేవ్, చైనా ప్రధాని లీ చియాంగ్, వియత్నాం నేత టో లామ్ వంటి వారు కిమ్ పక్కనే కూర్చొని వీక్షించారు. ఈ సందర్భంగా కిమ్ జాంగ్ ఉన్ మాట్లాడుతూ, తమ సైన్యం అజేయమైనదని, దేశ భవిష్యత్తు కోసం పార్టీ చేస్తున్న ప్రయత్నాలకు రెట్టింపు బలాన్ని ఇస్తోందని అన్నారు. అంతర్జాతీయ న్యాయం కోసం విదేశీ యుద్ధ క్షేత్రాల్లో తమ దళాలు ప్రదర్శిస్తున్న వీరోచిత పోరాట స్ఫూర్తి అద్భుతమని ఆయన పరోక్షంగా ఉక్రెయిన్‌లో రష్యా తరఫున పోరాడుతున్న ఉత్తర కొరియా సైనికులను ఉద్దేశించి ప్రశంసలు కురిపించారు. రష్యా కోసం పోరాడుతూ దాదాపు 600 మంది ఉత్తర కొరియా సైనికులు మరణించారని, వేలమంది గాయపడ్డారని దక్షిణ కొరియా గతంలో వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ సైనిక ప్రదర్శనను కేవలం ఒక వేడుకగా కాకుండా, ఈ ప్రాంతంలో మారుతున్న రాజకీయ సమీకరణాలకు బలమైన సంకేతంగా చూడాలని హార్వర్డ్ యూనివర్సిటీ ఆసియా సెంటర్ విజిటింగ్ స్కాలర్ సియాంగ్-హ్యోన్ లీ విశ్లేషించారు. అమెరికాతో దక్షిణ కొరియా బంధం బలపడిన కొద్దీ, దానికి ప్రతిగా తమ గడ్డపై కూడా ఒక శక్తిమంతమైన త్రైపాక్షిక కూటమి ఏర్పడుతోందనే గట్టి హెచ్చరికను ఈ కవాతు పంపుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

## పాక్ హనీట్రాప్‌లో
## చిక్కిన రాజస్థాన్ వ్యక్తి.. ఆర్మీ రహస్యాల లీక్!

పాకిస్థాన్ ఐఎస్ఐ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న ఆరోపణలతో రాజస్థాన్‌లోని అల్వార్‌కు చెందిన ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో ఒక మహిళ వలపు వలలో చిక్కుకున్న అతడు దేశ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేసినట్లు అధికారులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అల్వార్ నివాసి అయిన మంగత్ సింగ్ అనే వ్యక్తి గత రెండేళ్లుగా పాకిస్థాన్ హ్యాండ్లర్లతో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు రాజస్థాన్ ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. జాతీయ రాజధాని ప్రాంతంలో అత్యంత కీలకమైన అల్వార్ ఆర్మీ కంటోన్మెంట్‌తో పాటు, ఇతర వ్యూహాత్మక ప్రాంతాల వివరాలను అతను శత్రుదేశానికి పంపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. సోషల్ మీడియాలో 'ఇషా శర్మ' అనే నకిలీ పేరుతో ఒక పాకిస్థానీ మహిళా ఏజెంట్ మంగత్ సింగ్‌కు వలవేసినట్లు దర్యాప్తులో తేలింది. మాటలతో నమ్మించి, డబ్బు ఆశ చూపి, అతని నుంచి సైనిక రహస్యాలను రాబట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సమాచారం అందించినందుకు గాను, అతనికి పెద్ద మొత్తంలో డబ్బు ముట్టినట్లు ఆధారాలు లభించాయి. రాష్ట్రంలోని వ్యూహాత్మక ప్రదేశాల వద్ద అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా పెట్టిన ఇంటెలిజెన్స్ అధికారులు, మంగత్ సింగ్ కదలికలను పసిగట్టారు. అతని ఫోన్‌ను టెక్నికల్‌గా విశ్లేషించిన తర్వాత, అక్టోబర్ 10న అతడిని అరెస్ట్ చేశారు. "అరెస్ట్ అయ్యేంత వరకు కూడా అతను పాక్ హ్యాండ్లర్లకు సమాచారం పంపుతూనే ఉన్నాడు. రెండు పాకిస్థానీ నంబర్లతో నిరంతరం టచ్‌లో ఉన్నాడు. నిధులు ఎలా అందాయనే దానిపై దర్యాప్తు చేస్తున్నాం" అని ఇంటెలిజెన్స్ డీఐజీ రాజేశ్ మీల్ తెలిపారు.

## దుర్గగుడి చీరల వేలంలో రికార్డు..
## ఏకంగా రూ. 8.15 కోట్లకు టెండర్ ఖరారు

ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించే చీరల ద్వారా ఆలయానికి వచ్చే ఆదాయం రికార్డు స్థాయిలో పెరిగింది. పూర్తి పారదర్శకంగా నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా ఆలయ ఖజానాకు భారీగా రాబడి సమకూరింది. గతంతో పోలిస్తే ఏడాదికి ఏకంగా రూ. 2.50 కోట్లకు పైగా అదనపు ఆదాయం రావడం గమనార్హం. శుక్రవారం ఆలయ మహామండపంలో నిర్వహించిన చీరల సేకరణ టెండర్ల ప్రక్రియలో గుంటూరుకు చెందిన శ్రీ పావని కలెక్షన్స్ సంస్థ ఏడాదికి రూ. 8.15 కోట్లకు టెండర్‌ను దక్కించుకుంది. రాబోయే రెండేళ్లపాటు అమ్మవారికి భక్తులు సమర్పించే పట్టు, కాటన్, సాధారణ చీరలతో పాటు జాకెట్ ముక్కలను ఈ సంస్థ సేకరించనుంది. ఈ టెండర్ ప్రక్రియలో మొత్తం మూడు సంస్థలు పోటీపడగా, శ్రీ పావని కలెక్షన్స్ అత్యధిక మొత్తానికి పాడి దక్కించుకుంది. గతంలో రెండేళ్ల కాలానికి ఓ ప్రైవేటు సంస్థకు ఏడాదికి కేవలం రూ. 5.50 కోట్ల చొప్పున మాత్రమే చీరల సేకరణ కాంట్రాక్టును అప్పగించారు. అయితే, తాజాగా నిర్వహించిన పారదర్శక వేలం పాటతో ఆలయ ఆదాయం ఒక్కసారిగా 35 శాతం పెరిగింది. ఈ వ్యూహాత్మక చర్యతో రాబోయే రెండేళ్లలో ఆలయానికి సుమారు రూ. 16.30 కోట్ల ఆదాయం సమకూరనుంది. కమిషనర్ రామచంద్రమోహన్ సూచనల మేరకు పక్కా ప్రణాళికతో, పూర్తి పారదర్శకంగా ఈ టెండర్లను నిర్వహించామని ఆలయ ఈఓ శ్రీనానాయక్ తెలిపారు. గతంలో ఈ టెండర్ల విషయంలో లాబీయింగ్ జరిగాయన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఈసారి ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా బహిరంగ వేలం నిర్వహించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## అన్నదాతకు ఊరట: అమరావతి రైతులకు
## పెండింగ్ కౌలు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

తాజాగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. సాంకేతిక లోపాలు,  ఇతర పరిపాలనాపరమైన చిక్కుల కారణంగా గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన ఈ చెల్లింపులు పూర్తి కావడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ  ఈ చెల్లింపులకు సంబంధించిన ప్రకటనను విడుదల చేసింది. రైతులకు కౌలు చెల్లింపు ప్రక్రియలో గతంలో అనేక సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ముఖ్యంగా, రైతుల బ్యాంకు ఖాతాల అనుసంధానంలో లోపాలు, కొంతమంది రైతులు తమ ప్లాట్లను విక్రయించడం, అలాగే మరణించిన రైతుల వారసులకు సంబంధించిన ధ్రువపత్రాలు సకాలంలో అధికారులకు అందకపోవడం వంటి కారణాల వల్ల దాదాపు 495 మంది రైతులకు 9వ, 10వ, 11వ సంవత్సరాలకు సంబంధించిన కౌలు సొమ్ము పెండింగ్‌లో ఉంది. అధికారులు ఈ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న రూ. 6.64 కోట్లకు పైగా మొత్తాన్ని తాజాగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాజధాని పనులు తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో, భూములను త్యాగం చేసిన రైతులకు న్యాయం చేయడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ చెల్లింపులు పూర్తవడంతో, తమకు రావాల్సిన ఆర్థిక సహాయం అందిందని రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనుల వేగం పుంజుకుంటున్న ఈ తరుణంలో, ప్రభుత్వ తాజా నిర్ణయం అమరావతి రైతాంగానికి మరింత భరోసా కల్పిస్తోంది.

## నాకేమీ తొందర లేదు, నా తల రాత ఏమిటో నాకు తెలుసు

మొదటి పేజి తరువాయి

మార్పు అంశంపై చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది చివరలో ముఖ్యమంత్రి మార్పు ఉండవచ్చనే కథనాలు వస్తుండగా డీకే శివకుమార్ స్పందించారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది.అన్నింటికి కాలమే సమాధానం చెబుతుందని డీకే శివకుమార్ అన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలనే ఆశ ఉందని ఆయన పరోక్షంగా చెప్పారు. ప్రస్తుతం రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న 50 శాతం మంది మంత్రులను తొలగించి కొత్త వారికి అవకాశం ఇస్తారనే కథనాలు వినిపిస్తున్నాయి. నవంబర్ నెలలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది.

## పొత్తుకు నో అన్నారని...
## బీహార్‌లో భారీ ప్లాన్‌తో బరిలోకి ఒవైసీ ఎంఐఎం పార్టీ!

మొదటి పేజి తరువాయి

నిరూపించుకోవాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ పరిణామం బీహార్ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదు రెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నామని ఎంఐఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ శనివారం వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ (ఇండియా కూటమి) కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "మా ఉనికిని ఇటు ఎన్డీఏ, అటు మహాఘట్‌బంధన్ గుర్తించేలా చేస్తాం. మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు" అని ఆయన అన్నారు. పొత్తు కోసం ఆర్జేడీ అధినేతలు లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్‌లకు తాను లేఖ రాసినా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదని అఖ్తరుల్ ఇమాన్ తెలిపారు. "వారి నుంచి స్పందన లేనప్పుడు, మా పార్టీ బలాన్ని విస్తరించుకోవడానికి మేము అన్ని విధాలా ప్రయత్నించాలి. ఇప్పటికే కొన్ని భావసారూప్యత కలిగిన పార్టీలతో మూడో ఫ్రంట్ ఏర్పాటు విషయమై చర్చిస్తున్నాం. మరికొన్ని రోజుల్లో దీనిపై పూర్తి స్పష్టత వస్తుంది" అని ఆయన వివరించారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఐదు స్థానాల్లో గెలిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే, ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరడంతో ప్రస్తుతం అఖ్తరుల్ ఇమాన్ మాత్రమే పార్టీ ఏకైక శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు. బీహార్‌లో 17 శాతానికి పైగా ఉన్న ముస్లిం జనాభానే లక్ష్యంగా చేసుకుని ఎంఐఎం తమ వ్యూహాలకు పదునుపెడుతోంది. ఇటీవల పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా సీమాంచల్ ప్రాంతంలో పర్యటించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎంఐఎం పోటీతో సెక్యులర్ ఓట్లు చీలి బీజేపీకి లాభం చేకూరుతుందని విపక్షాలు ఆరోపిస్తుండగా, తమ పార్టీ ఏ కూటమికి 'బీ-టీమ్' కాదని ఎంఐఎం నేతలు స్పష్టం చేస్తున్నారు.

# పప్పుధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి లక్ష్యంగా...

మొదటి పేజి తరువాయి



ప్రధాన లక్ష్యం 2030-31 నాటికి పప్పుధాన్యాల ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడం. ఈ మిషన్ 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి 2030-31 వరకు ఆరు సంవత్సరాల పాటు అమలు చేయబడుతుంది.ఈ మిషన్ కోసం కేంద్ర కేబినెట్ మొత్తం ? 11,440 కోట్ల భారీ పెట్టుబడిని ఆమోదించింది. మిషన్ ద్వారా 2030-31 నాటికి పప్పుధాన్యాల ఉత్పత్తిని 350 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు, ఇది ప్రస్తుత అంచనా ఉత్పత్తి కంటే గణనీయంగా ఎక్కువ. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని 275 లక్షల హెక్టార్ల నుండి 310 లక్షల హెక్టార్లకు పెంచాలని మరియు పంట ఉత్పాదకతను  హెక్టారుకు 1,130 కేజీలకు పెంచాలని ప్రణాళిక రూపొందించారు. ఈ పథకం కింద రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. అధిక దిగుబడినిచ్చే మరియు తెగుళ్లను తట్టుకునే రకాల విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడానికి సుమారు 88 లక్షల ఉచిత విత్తన కిట్‌లను రైతులకు పంపిణీ చేయనున్నారు. సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి, ముఖ్యంగా వరి పండించిన తర్వాత ఖాళీగా ఉండే పొలాలలో  మరియు ఇతర అనుకూలమైన భూముల్లో అదనంగా 35 లక్షల హెక్టార్లలో పప్పుధాన్యాల సాగును ప్రోత్సహిస్తారు. ఉత్పత్తితో పాటు, పంట కోత అనంతర నష్టాలను తగ్గించడానికి కూడా ఈ మిషన్ దృష్టి సారిస్తుంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా సుమారు 1,000 ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ యూనిట్లకు గరిష్ఠంగా ? 25 లక్షల వరకు ప్రభుత్వ సబ్సిడీని కూడా అందించనున్నారు. అంతేకాకుండా, మార్కెట్ హెచ్చుతగ్గుల నుండి రైతులను రక్షించడానికి, రాబోయే నాలుగు సంవత్సరాలలో కందులు, మినుములు మరియు మసూర్ వంటి ముఖ్యమైన పప్పుధాన్యాలను కనీస మద్దతు ధర (%మీఞా%) కు 100% కొనుగోలు హామీని ప్రభుత్వం అందిస్తుంది. తద్వారా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ మిషన్ యొక్క అంతిమ లక్ష్యం.

# ఏపీలో లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి



ఆమోదం తెలుపుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఐటీ, విద్యుత్, తయారీ  , రక్షణ మరియు పర్యాటక రంగాలలో ఈ పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ నిర్ణయంతో దాదాపు 70 వేలకు పైగా యువతకు కొత్తగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా, విశాఖపట్నం కేంద్రంగా అపారమైన డేటా సెంటర్లను నెలకొల్పడానికి గ్లోబల్ టెక్ దిగ్గజ సంస్థల అనుబంధ సంస్థలకు అనుమతులు ఇవ్వడం రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా (%ఖీణ×%) పరిగణించబడుతోంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్తేజాన్ని, పారిశ్రామిక వేత్తలకు నమ్మకాన్ని ఇస్తుందని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో డేటా మరియు డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో, కేబినెట్ అత్యంత భారీ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేసింది. గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజానికి చెందిన అనుబంధ సంస్థ దాదాపు రూ. 87 వేల కోట్లకు పైగా వ్యయంతో విశాఖపట్నం కేంద్రంగా మూడు క్యాంపస్‌లలో మెగా డేటా సెంటర్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రానికి వచ్చిన అత్యధిక విదేశీ పెట్టుబడిగా రికార్డు సృష్టించనుంది. ఈ నిర్ణయం ద్వారా విశాఖ నగరం 'డేటా వ్యాలీ'గా రూపాంతరం చెందనుంది. ఈ భారీ పెట్టుబడి ఇటు ఐటీ రంగంలో, అటు ఇతర అనుబంధ సేవల రంగంలో వేలాది మందికి ఉపాధి కల్పించి, రాష్ట్ర సాంకేతిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయనుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు మంత్రిమండలి అనుమతి ఇచ్చింది. ముఖ్యంగా, రక్షణ రంగంలో దేశంలోనే కీలకమైన సంస్థ అయిన బీడీఎల్ (భారత్ డైనమిక్స్ లిమిటెడ్) సంస్థకు రక్షణ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు కోసం ప్రకాశం జిల్లాలో భూమిని కేటాయించడం జరిగింది. అదే విధంగా, రిలయన్స్ వంటి బహుళజాతి సంస్థలకు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఎఫ్ఎంసీజీ (%ఖీవీజ+%) ఉత్పత్తుల తయారీ యూనిట్లకు అనుమతి ఇచ్చారు. ఈ పరిశ్రమల స్థాపనతో స్థానికంగా వేలాది మందికి ఉద్యోగావకాశాలు మెరుగుపడటంతో పాటు, ఆయా ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం కానుంది. రాష్ట్రంలో పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. దీనిలో భాగంగా, సౌర విద్యుత్ మరియు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దాదాపు 12 వేల కోట్లకు పైగా విలువైన ఈ శక్తి ప్రాజెక్టులు రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. హోటళ్లు, రిసార్టులు ఏర్పాటు చేసే సంస్థలకు ప్రోత్సాహకాలు కల్పించేందుకు పర్యాటక పాలసీలో సవరణలు చేశారు. ఈ చర్యలు అంతర్జాతీయ పర్యాటక సంస్థల పెట్టుబడులను ఆకర్షించి, పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆదాయ వనరులలో ప్రధాన స్థానంలో నిలపడానికి దోహదపడతాయి. రాష్ట్రంలో పాలనా సౌలభ్యం, రాజధాని పునర్నిర్మాణంపై కూడా కేబినెట్ దృష్టి సారించింది. అమరావతిలో రాజ్‌భవన్ (గవర్నర్ నివాసం) నిర్మాణానికి అవసరమైన నిధులకు ఆమోదం లభించింది. అదే విధంగా, రాష్ట్రంలో వ్యాపారానుకూలతను (%ఐఝంవ శీట ఱశీఱఅస్త్ర దీబంఱఅవం%) మెరుగుపరిచేందుకు వివిధ సాంకేతిక పాలసీలలో సవరణలు చేశారు. ఈ సవరణల ద్వారా ఐటీ కంపెనీలు తక్కువ సమయంలో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో పలు భారీ, మధ్యస్థాయి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రంలో నీటిపారుదల రంగాన్ని బలోపేతం చేసేందుకు కూడా కీలక నిర్ణయం తీసుకున్నారు.

## బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే

మొదటి పేజి తరువాయి

మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించుతున్నాయని పిటిషనర్లు హైకోర్టులో అభ్యంతరం వ్యక్తం చేశారు, ఇది సుప్రీంకోర్టు 'ట్రిపుల్ టెస్ట్' నిబంధనలకు విరుద్ధమని వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, 42 శాతం రిజర్వేషన్ల జీవోపై స్టే విధించింది. అయితే, పాత విధానంలో (50% రిజర్వేషన్లు మించకుండా) ఎన్నికలను నిర్వహించుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది. దీంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన చర్చల అనంతరం, 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం ప్రకటించింది. హైకోర్టు స్టేను సవాలు చేస్తూ, త్వరలో (సోమవారం నాటికి) సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (%ూూూ%) దాఖలు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో నిర్వహించిన కుల సర్వే డేటాను ఆధారంగా చేసుకుని ఈ రిజర్వేషన్లు కల్పించామని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ న్యాయపరమైన పోరాటం స్థానిక సంస్థల ఎన్నికల భవితవ్యాన్ని నిర్ణయించనుంది.

## చొరబాట్ల వల్లే ముస్లిం జనాభా
## అసాధారణంగా పెరుగుతోంది: అమిత్ షా



దేశంలోని కొన్ని ప్రాంతాలలో ముస్లిం జనాభా అసాధారణంగా పెరగడానికి అక్రమ చొరబాట్లే ప్రధాన కారణమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం రాజకీయ సమస్య కాదని, దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదంగా పరిణమించిందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'దైనిక్ జాగరణ్' మాజీ సంపాదకుడు నరేంద్ర మోహన్ స్మారకోపన్యాసంలో అమిత్ షా ఈ మేరకు మాట్లాడారు. కొన్ని రాష్ట్రాల్లోని జనాభా లెక్కలను ఉటంకిస్తూ అమిత్ షా తన వాదనను వినిపించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం అసోంలో ముస్లిం జనాభా పదేళ్లలో 29.6 శాతం పెరిగిందని, చొరబాట్లు లేకుండా ఈ స్థాయిలో వృద్ధి అసాధ్యమని స్పష్టం చేశారు. అదేవిధంగా పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో ముస్లిం జనాభా వృద్ధి రేటు 40 శాతం వరకు, సరిహద్దు ప్రాంతాల్లో ఏకంగా 70 శాతం వరకు ఉందని తెలిపారు. ఇవన్నీ గతంలో జరిగిన చొరబాట్లకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తున్నాయని అమిత్ షా తీవ్రంగా ఆరోపించారు. "గుజరాత్, రాజస్థాన్‌లకు కూడా సరిహద్దులు ఉన్నాయి. మరి అక్కడ నుంచి చొరబాట్లు ఎందుకు జరగడం లేదు?" అని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నించారు. చొరబాట్లను అడ్డుకోవడం కేవలం కేంద్ర ప్రభుత్వం లేదా సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) బాధ్యత మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా అన్ని సరిహద్దు ప్రాంతాల్లో కంచె వేయడం సాధ్యం కాదని, అలాంటి చోట్ల రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అత్యంత కీలకమని అమిత్ షా వివరించారు. అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారిని స్థానిక జిల్లా యంత్రాంగం గుర్తించడంలో విఫలమైతే చొరబాట్లను ఎలా ఆపగలమని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ నుంచి వస్తున్న చొరబాట్ల కారణంగానే ఝూర?ండ్‌లో ఆదివాసీ జనాభా గణనీయంగా తగ్గిపోతోందని కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## 'ఆమె సూర్యుడిని కబళించింది'
## పుస్తకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

పంచు కోవడానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి పూర్వ సహాయ సెక్రటరీ జనరల్ లక్ష్మీ ముర్డేశ్వర్ పురి రచించిన 'ఆమె సూర్యుడిని కబళించింది' అనే పుస్తకాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఒక పుస్తకం చదువుతున్నప్పుడు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటాం. ఏదైనా సాధించాలంటే పట్టుదల చాలా అవసరం. ఈ పుస్తకంలోని మాలతి పాత్ర నాకు ఎంతగానో స్ఫూర్తినిచ్చింది. ఆ పాత్రలో ధైర్యసాహసాలు, మేధస్సు, స్వాతంత్ర్య కాలం నాటి భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు కనిపిస్తాయి" అని వివరించారు. తన తల్లి వంట గది నుంచే ప్రపంచాన్ని చూశారని గుర్తుచేసుకున్నారు. భారతీయ ఆలోచనా విధానం నుంచే తాను వచ్చానని, మన దేశంలో స్త్రీకి అత్యున్నత గౌరవం ఉందని పవన్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ మహిళా విభాగానికి 'ఝాన్సీ వీర మహిళ' అని పేరు పెట్టినట్లు గుర్తుచేశారు. ఇదే వేదికపై పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను త్వరలోనే అమలు చేయబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, "పవన్ కల్యాణ్ నా అభిమాన నాయకుడు. నేను ఈ రోజు మంత్రిగా కాకుండా సాధారణ వ్యక్తిగా వచ్చి ఉంటే, మీ అందరితో కలిసి కింద కూర్చుని 'పవర్ స్టార్', 'ఓజీ' అని గట్టిగా అరిచేవాడిని" అని తన అభిమానాన్ని చాటుకున్నారు. మంత్రి వ్యాఖ్యలతో సభలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## కల్తీ మద్యం గుర్తించేందుకు
## కొత్త యాప్ తీసుకువస్తున్నాం : మంత్రి కొల్లు రవీంద్ర

రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతికతను ఆయుధంగా ప్రయోగిస్తోంది. వినియోగ దారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 'ఏపీఏటీఎస్' పేరుతో ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ యాప్ తో మద్యం బాటిల్‌పై ఉన్న లేబుల్‌ను స్కాన్ చేయడం ద్వారా దాని పూర్తి వివరాలను తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. శనివారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ కీలక విషయాన్ని ప్రకటించారు.

'ఏపీఏటీఎస్' యాప్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని, మద్యం బాటిల్ లేబుల్‌ను స్కాన్ చేస్తే చాలు, ఆ మద్యం ఎప్పుడు తయారైంది, దాని నాణ్యత ప్రమాణాలు, గడువు తేదీ వంటి కీలక సమాచారం మొత్తం క్షణాల్లో కనిపిస్తుందని మంత్రి రవీంద్ర వివరించారు. ఈ ఆధునిక విధానంతో కల్తీని గుర్తించడం తేలికవుతుందని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఇది ఒక విప్లవాత్మక మార్పు తీసుకువస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య కల్తీ మద్యం వ్యాపారుల గుండెల్లో గుబులు పుట్టించడం ఖాయమని పేర్కొన్నారు.

### పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయారు!

అంతకుముందు, మాజీ మంత్రి పేర్ని నాని చేస్తున్న ఆరోపణలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. "గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం కేసులో జైలుకు వెళ్లిన విషయాన్ని నాని మరిచిపోయినట్లున్నారు. ఇప్పుడు మా ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు" అని రవీంద్ర విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు సంయమనం, క్రమశిక్షణ నేర్పించారని, అందుకే ఓపిక పట్టామని, అయితే పేర్ని నాని హద్దులు దాటితే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ఏ మరణం సంభవించినా దాన్ని మద్యానికి ముడిపెట్టి శవ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మంత్రి మండిపడ్డారు. శవాలతో రాజకీయాలు జగన్ కు అలవాటేనని ఆయన ఎద్దేవా చేశారు. కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఇప్పుడు సీబీఐ విచారణ కోరడం ఒక రాజకీయ నాటకమని కొట్టిపారేశారు. కల్తీ మద్యం వ్యవహారంపై ప్రస్తుతం నాలుగు స్వతంత్ర బృందాలు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నాయని, నిందితులు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## గుమ్మడిని పరామర్శించిన. ఐ ఎన్ టి యు సి. సీనియర్ నాయకులు గుమ్మడి వెంకటేశ్వర్లు నీ



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి. అక్టోబర్ 11.: సత్తుపల్లి జే. వి. ఆర్. ఓసీ లో గుమ్మడి వెంకటేశ్వర్లు. ఈపి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా హైదరాబాద్ బంజారా హిల్స్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టియుసి బృందం సత్తుపల్లి లోని తన స్వగృహంలో కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారిని పరామర్శించారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ నాగ ప్రకాష్ సీతారామరాజు. ఫిట్ సెక్రటరీలు. రామారావు బాలాజీ నాగేశ్వరరావు నాయకులు పోశం శ్రీనివాస్ మల్లారపు కొమరయ్య కోటి రఫీ రషీద్ పొట్టి కిరణ్ రాజశేఖర్ సీతారామరాజు రాంబాబు రక్త కుమార్ తిరుమల రావు నరేందర్ సందీప్ మురళి సదానందం మున్వర్ ఖాన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## కోట వారి వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిజిఐడిసి. చైర్మన్ మువ్వా.







నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి అక్టోబర్ 11.: సత్తుపల్లి పట్టణంలో గీతం డిగ్రీ కాలేజీ రోడ్డు నందు కోట వారి ఆహ్వానం మేరకు పొంగిలేటి మువ్వా గారి ముఖ్య అనుచరులు కాటేపల్లి కిరణ్ గారి మేనల్లుడు కోట శ్రీమన్నారాయణ మూర్తి. మాధవి దంపతుల వివాహ వేడుకల్లో పాల్గొని చిల్లుకుమారుని ఆశీర్వదించిన. టిజిఐడిసి. చైర్మన్ మువ్వ విజయ్ బాబు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్తలు పొంగిలేటి మరియు మువ్వ గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ ఆదర్శలో యోగలో శిక్షణ



చింతకాని, నేటి శుభోదయ ::: యోగా మనిషి జీవితాన్ని సమతుల్యం చేసే శాస్త్రం అని శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రతిరోజూ యోగా సాధన చేస్తే శరీరం ఆరోగ్యంగా, మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయనీ, ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలను తగ్గించే ఉత్తమ మార్గం యోగ అని ఆయన చెప్పారు.



ప్రతిరోజూ కొద్ది నిమిషాలు యోగా అభ్యాసం తప్పనిసరి చేస్తే, విద్యార్థుల మానసిక%-%శారీరక అభివృద్ధి సహజంగా జరుగుతుందన్నారు. యోగా గురువు ఆత్మకూరి నాగేశ్వరరావు విద్యార్థులకు సూర్యనమస్కారాలు, ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు రేణుక, అమరబోయిన సురేష్ , శ్రీనివాస్, ప్రశాంతి, పుల్లారావు, సుధాకర్, పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, చెక్కుల అందించిన ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు మేయర్ పునుకొల్లు నీరజ కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఖమ్మంలోని పలు డివిజన్లలోని లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులను అందించారు. 51,58. డివిజన్లో కార్యక్రమం జరిగింది. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కావొద్దనే సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తుందని మేయర్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని, దీని ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతోందని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఖమ్మం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆమె చెప్పారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్చార్జ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, జీవోలు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



## పొంగుటూరు లో కేఎస్ఆర్ రైస్ మిల్‌ను ఘనంగా ప్రారంభించిన -చిర్రి



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): కొయ్యలగూడెం మండలంలోని పొంగుటూరు గ్రామంలో కె ఎస్ ఆర్ రైస్ మిల్ ను రిబ్బన్ కట్ చేసి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి ఇలాంటి యూనిట్లు దోహదపడతాయని, రైతులకు మంచి మద్దతు ధరలు లభించేలా పరిశ్రమలు ముందుకు రావాలని అన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఈ రైస్ మిల్ ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, కూటమి పార్టీల మండల అధ్యక్షులు తోట రవి, టౌన్ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.







# రైతును రాజును చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: రైతును రాజును చేయడం, పేదలకు సొంత ఇల్లు ఇవ్వడం, ప్రతి అర్హుడికి రేషన్ కార్డు, సంక్షేమ ఫలాలు అందించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ముజ్జుగూడెం గ్రామంలో ముజ్జుగూడెం నుండి



గువ్వలగూడెం వరకు రూ. 2.60 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, పైనంపల్లి గ్రామంలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి ముజ్జుగూడెం గ్రామంలో 3.68 కోట్ల రూపాయలతో వివిధ రోడ్లు మంజూరు చేసుకొని కొన్ని పూర్తి చేసుకున్నట్లు, కొన్ని టెండర్ దశలో ఉన్నాయని అన్నారు. పైనంపల్లి గ్రామంలో 12.59 కోట్లతో రోడ్లు, వివిధ అభివృద్ధి పనులు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలల్లోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం 12 వేలకు పెంచినట్లు, పోయిన నెలలో ఒకేసారి 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ మొదటి విడత అందించామని, రెండో విడత అందించనున్నట్లు అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వంలో 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇళ్ళు కట్టుకున్న స్టేజిని బట్టి డబ్బులు లబ్దిదారుని ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వమని, ప్రజలు ఆదరించి, ప్రభుత్వానికి వెన్నంటి ఉండాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 13 నుండి 10 రోజుల పాటు నగరంలో యజ్ఞంలాగా పారిశుద్ధ్య పనులు

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నగర వ్యాప్తంగా రోడ్లు, డ్రైయిన్ పూడికతీత పనులు పూర్తి చేయాలి**

**ప్రధాన రహదారుల మరమ్మత్తులు చేపట్టాలి**

**ఖమ్మం నగరంలో కాలినడకన తిరుగుతూ, పారిశుధ్య నిర్వహణ, మట్టి తొలగించే యంత్రాల పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలో మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేపట్టేందుకు ఈ నెల 13 నుంచి పది రోజుల పాటు



ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో శనివారం ఉదయం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి బైపాస్ రోడ్, సారధినగర్, ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్ ల నందు కలినడకన తిరుగుతూ జిల్లా కలెక్టర్ పర్యటించారు. రోడ్ లకు ఇరువైపులా సైడ్ డ్రైన్ లు, చెత్త, పిచ్చి మొక్కలు, మట్టి పేరుకుపోయిన రోడ్డులను కలెక్టర్ పరిశీలించారు. నగరంలో చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



అనంతరం ప్రధాన రహదారులు, సెంట్రల్ డివైడర్స్, జంక్షన్ నందు పేరుకపోయిన మట్టిని శుభ్రపరిచే అధునికమైన పవర్ స్వీపింగ్ యంత్రాల పని తీరును ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్డులో క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని నగర వ్యాప్తంగా పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. కార్మికులు, జవాన్ వారీగా రోజుకు డివిజన్ లో ఏ ప్రాంతంలో ఎంతమేర రోడ్లు, కాలువలు శుభ్రం చేయాలో కార్యాచరణ చేయాలని అన్నారు. మున్సిపల్ శాఖ లోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని అన్నారు.



చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే ముందు, శుభ్రం చేసి తర్వాత ప్రజలకు తేడా తెలిసేలాగా ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన అదనపు కార్మికులు, జెసీబీలు, ట్రాక్టర్, స్వీపింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నగర వ్యాప్తంగా ఉన్న డ్రైయిన్ ల పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. ఏ రోజు తీసిన పూడికతీత అదే రోజు అక్కడి నుంచి తొలగించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్స్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలని అన్నారు. రోడ్డు మీద నిర్మాణ వ్యర్థాలు, ఎక్కడ పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న ఫుట్ పాత్ లు, కూడలిలు, డివైడర్ లు శుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా, అధునిక టెక్నాలజీ జోడించి నిర్దిష్టమైన మరమ్మత్తు పనులు చేయాలని, నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ యజ్ఞం లాగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ 10 రోజుల పాటు కొనసాగించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్ లు, జవాన్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్స్ కాస్మోటిక్స్ బకాయిలు విడుదల చేయాలి

**స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ 8000 కోట్లు విడుదల చేయాలి**

**ఎస్ ఎఫ్ ఐ పాలేరు డివిజన్ కార్యదర్శి గాదే వరుణ్ కుమార్**

**హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి**




తిరుమలయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలయపాలెం మండలం జల్లేపల్లి స్థానిక ఎస్సీ బాలుర హాస్టల్ని ఎస్ఎఫ్ఐ తిరుమలాయపాలెం డివిజన్ కార్యదర్శి గాదె వరుణ్ కుమార్ శనివారం సందర్శించడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటినుండి ఇప్పటివరకు కాస్మెటిక్ చార్జెస్ రావట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. టెన్త్ ఎగ్జామ్ ఫీస్ డేట్స్ వచ్చిన క్రమంలో కనీసం కాస్మోటిక్ చార్జెస్ వస్తే వాటితోటి ఆ ఎగ్జామ్ ఫీజు అయినా కట్టుకుంటామని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. కాస్మటిక్ చార్జెస్ రాకపోవడంతో విద్యార్థులు సబ్బులు, సరుపు, పేస్టు, వంటి నిత్యవసర వస్తువులను కొనుగోలు చేయడానికి పేదరికంలో మగ్గుతున్న తల్లిదండ్రులని అడగడానికి ఇబ్బందికరంగా ఉందని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ నేడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శన జల్లేపల్లి లో ఉన్న క్రమంలో ఈరోజు పేద విద్యార్థుల్లో హాస్టల్లో కాస్మటిక్ చార్జీ లేక ఇబ్బందులకు గురవుతుంటే ఈరోజు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కళ్ళకి కనిపించడం లేదా..?, ఈరోజు గ్రామ గ్రామాన్ని సందర్శిస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు సందర్శించడం లేదని ఆయన ప్రశ్నించాడు. అదే హాస్టలను సందర్శిస్తే ఆ పేద విద్యార్థులు పడుతున్నటువంటి సమస్యలు, ఇబ్బందులు ఈరోజు బయటకు వస్తాయని ఆయన హాస్టల్ ను సందర్శించిన పరిస్థితి ఉందని అన్నారు. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినటువంటి ప్రజా పాలన, గత ఏడు నెలలగా విద్యార్థులకు కాస్మోటిక్స్ బిల్లులు , మెస్ బిల్లు లేని పరిస్థితి , పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫ్లీజ్ రెమ్బుర్స్మెంట్స్ లేక ఈరోజు విద్యార్థులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్స్ ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ విధంగా అయితే గత ప్రభుత్వం గురుకులాల ద్వారా వందమంది విద్యార్థులకు మేలు చేసి వేలాది మంది విద్యార్థులకు నష్టం చేసి, గ్రామీణ ప్రాథమిక పాఠశాల నాశనం చేసిందో, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకులాల పేరుతో ఈరోజు గ్రామీణ విద్యార్థులను పేద విద్యార్థులను విద్య నుండి దూరం చేయడానికి ప్రయత్నిస్తుంది. నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎన్ ఈపి 2020 అమలు నిలిపివేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ 8000 వేల కోట్లను విడుదల చేయాలని, ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ బిల్లులను విడుదల చేయాలని తెలియజేశారు. ప్రాథమిక విద్య పై దృష్టి సారించాలని పాఠశాలల్లో , హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ నీలం సాహ్ని ఐ. ఏ.ఎస్. ని మర్యాదపూర్వకంగా కలిసిన అమ్ ఆద్మీ రాష్ట్ర నాయక బృందం

**విలీన గ్రామాల సమస్యలు,**

**ఎన్నికల గురించి చర్చించిన వైనం..**

**ఈ. సి. ని దుస్సాలువాతో సత్కరించిన నేతలు..**

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ నీలం సాహ్ని ఐ. ఏ.ఎస్. ని అమ్ ఆద్మీ రాష్ట్ర నాయక బృందం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆమెతో మాట్లాడుతూ పలు రాష్ట్ర స్థానిక ఎన్నికల గూర్చి రాజమండ్రి, కాకినాడ నగర పాలక సంస్థలో విలీన గ్రామాల ఎన్నికల



గురించి చర్చించినట్లు తెలియజేసారు. ఇంకా పలు విషయాల గురించి ఈసీ తో ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోకల వరదరాజ సాంచి, మహిళ కన్వీనర్ డాక్టర్ శీతల్ మధాన్, రాష్ట్రఅధికార ప్రతినిధి కాళ్ళూరి కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్లో నీతి నిజాయితీతో కూడిన పారదర్శకమైన ఎన్నికలు జరగాలన్నదే తమ లక్ష్యం అని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాళ్లూరి కృష్ణమోహన్ వెల్లడించారు.



## మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఆధ్వర్యం లో

# మేడిదపల్లిలో పశు వైద్య శిబిరం

### పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: మండలంలోని మేడిద పల్లి గ్రామం లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ , పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో పశు వైద్య శిబిరం నిర్వహించినారు పశు వైద్య శిబిరాన్ని మదనపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి ప్రారంభించారు ఈ శిబిరానికి ముఖ్య అతిథులకు వచ్చిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి పాల్గొని రైతుల పశు పాలకుల ఉద్దేశించి ప్రసంగించారు. రైతులు ఆర్థిక అభివృద్ధికి పస్సంపద కీలకమని, పశు వులు ఆరోగ్యంగా బాగుంటే పాల ఉత్పత్తి



పంట దిగుబడులు కూడా మెరుగుపడతాయని ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామీణ అభివృద్ధికి బలమైన పునాది వేస్తాయని అన్నారు. శిబిరంలో పశువులకు ఉచిత చికిత్సలు అందించడంతోపాటు వ్యాధి నిరోధక టీకాలు



పోషకాహార సలహాలు సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. మార్కెట్ కమిటీ శాఖ అధికారులు పర్యవేక్షణలో శిబిరం సజావుగా కొనసాగింది. స్థానిక రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ పశువులకు వైద్య సేవలు పొందారు పశువులు రోగ నిర్ధారణ, క్రిమినాశిని మందులు పంపిణీ తో రైతుల సంతృప్తి వ్యక్తం చేశారు. మండల పశువర్ధక అధికారి షేక్ జానీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఇలాంటి శిబిరాలు నిర్వహించడం ద్వారా పశువు ఆరోగ్యం పై అవగాహన పెంపొందించడం వ్యాధులు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవడం మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు శాఖ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పశు వైద్య శిబిరం నిర్వహించడంలో స్థానిక రైతులు కీలక పాత్ర పోషించినారు. గ్రామీణ రైతులకు పోస్టు సమర్థక శాఖ చేపట్టిన ఈ శిబిరం ఆర్థిక అభివృద్ధి పశువారికి రక్షణకు దోహదపడుచరేగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు,వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి ఏఎంసీ సెక్రెటరీ వీరాంజనేయులు, సుబ్లేడు పశువైద్యాధికారి షేక్ జానీ, డాక్టర్ భవిత, తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ మండలం దోసకాయలపల్లిలో అగ్నిప్రమాదం..

### సుమారు 40 మేకలు సహా సర్వం కోల్పోయిన కుటుంబం

### అగ్ని ప్రమాద బాధితుడికి అండగా.. ఎమ్మెల్యే 'బత్తుల'..

### తన సొంత డబ్బులు రూ. లక్ష ఆర్థిక సాయం ప్రకటించిన ఎమ్మెల్యే 'బత్తుల' దంపతులు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (,ఏ.కె.): రాజానగరం నియోజకవర్గ కోరుకొండ మండలం దోసకాయలపల్లిలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో 40 మేకలతో పాటు మేకల మందను మేపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న జుత్తుగా సుబ్రహ్మణ్యం కుటుంబం సర్వం కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,



నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సుమారు 40 మేకలతో పాటు ఇల్లు, గడ్డివాములు, సర్వం అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ దృశ్యాలు చూసి చలించి పోయిన ఎమ్మెల్యే 'బత్తుల' తన సొంత డబ్బులు లక్ష రూపాయలను బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తానని





ప్రకటించారు. వారికి ధైర్యం చెప్పడంతో పాటు అగ్ని ప్రమాదంతో సంభవించిన నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. అలాగే మేకలను కొనుగోలు చేయడానికి అవసరమైన రుణాన్ని మంజూరు చేయించేందుకు కృషి





చేస్తానన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే 'బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి 'నా సేన కోసం.. నా వంతు' రాష్ట్ర కో-ఆర్డినేటర్శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మార్ని రాము, జనసేన పార్టీ నాయకులు వై. పొలారావు, ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసీలంతా ఒక్కటై!...

### హక్కులకోసం ప్రభుత్వంపై గట్టిగా పోరాడుదాం!...

### ఆదివాసీ నాయకపోడు సేవా సంఘంజిల్లా అధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ(బాలు)!...



వి.ఆర్.పురం అక్టోబర్11(నేటి శుభోదయ,ప్రతినిధి)ఆదివాసులంతా ఒక్కటై గిరిజన హక్కులు కాపాడుకుందాంమని, ఆదివాసి నాయకపోడు సేవాసంఘంజిల్లా అధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ, (బాలు )పిలుపునిచ్చారు.శనివారం %+ూ% నంబర్ 3ని పునరుద్దరణ చెయ్యాలని ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ అవకాశాలు స్థానిక గిరిజనులకు ఇవ్వాలని,ఈనెల13వ తేదీన చింతూరు!ఐ.టి.డి.ఏ, ముట్టడి కార్యమానికి ఆదివాసి నిరుద్యోగయువతీ యువకులు కదిలిరావాలని ఈ కార్యక్రమానికి ఆదివాసీ నాయకపోడు సేవాసంఘం,సంపూర్ణ మద్దతు తెలుపుతూ పత్రిక ప్రకటన విడుదలచేశారు.వరరామచంద్రాపురం మండలం రేఖపల్లి గ్రామంలో ఆదివాసీనాయకపోడుసేవాసంఘం మండలం ఆదివాసీ నాయకపోడు సంఘం సభ్యులు గ్రామ పెద్దలతో ఆదివాసీనాయకపోడుసేవాసంఘం జిల్లా అధ్యక్షులు చిక్కాలబాలకృష్ణ, మాట్లాడుతూ13వతారీఖునజరుగుఐ.టి.డి.ఏ,ముట్టడి కార్యమాన్ని విజయవంతం చెయ్యాలని 5వ షెడ్యూల్



ఏరియాలో నూరుశాతం ఉద్యగా అవకాశాలు స్థానిక ఆదివాసీలకే ఇవ్వాలని,5వ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగంలో కల్పించిన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చెయ్యాలని ఏజెన్సీలో ఆదివాసులకు 100 శాంతం రిజర్వేషన్ కల్పిస్తూ ఉద్యగా ఉపాధ్యాయ నియామక చట్టం చెయ్యాలనిడిమాండ్ చేశారు. పాలక ప్రభుత్యాలు ఎన్నికల ముందు కళ్ళబొల్లి హామీలు ఇచ్చి గిరిజన హక్కులు కాపాడత మని చెప్పి అధికారం లోకి వచ్చాక గిరిజనులకు వారికీ ఇచ్చిన హామీలను, హక్కులను పట్టించుకోవటం లేదని,అటువంటి వారికి ఆదివాసులంతా ఒక్కటై సరైన బుద్ధి చెప్పాలని సూచించారు.ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు బేతి సరయ్య, వెటకాని రాముడు, పిసా కమిటి అధ్యక్ష కార్యదర్శులు సారా పాండు రాజు, వెటకాని సూరిబాబు,బేతి తిరుపతి రావు,కొట్టి ముత్యాల రావు, వెటకాని మల్లయ్య,వీర్ల శ్రీనివాసరావు, చింతకాయల భవాని శంకర్, బేతి సాయి, బేతి రాజు, గంగుల నాగేశ్వరావు బేతి సత్యనారాయణ,పట్టీల లక్ష్మణ్ రావు,పట్టీల కార్తీక్, జమిలి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో 100% రిజర్వేషన్ ఆదివాసీల హక్కు!...

### ఆదివాసులకు ద్రోహం చేస్తే చూస్తూ సహించేదిలేదు!...

### 13న జరిగే ఐ.టి.డి.ఏ!ల ముట్టడి నాలుగు దిక్కులా దద్దరిల్లేలా ఉండాలి!...

### ఆదివాసీలు ఐక్యంగాభారీగా తరలిరావాలి

### ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను!...



వి.ఆర్.పురం,అక్టోబర్11(నేటి శుభోదయ ప్రతినిధి): ఏజెన్సీలో100%రిజర్వేషన్ ఆదివాసీల హోక్కని ఆదివాసీలకు ద్రోహానికి ప్రయత్నిస్తే చూస్తూ!ఊరుకునేది నారక్తంలోనే లేదని,ఆదివాసీల కోసం,ఎందాకైనా చివరిదాక పోరాటం చేస్తానని ఏజెన్సీనాప్రజల సాక్షిగా చెప్పుతున్నానని,ఈనెల 13న జరిగే



ఐ.టి.డి.ఏ.ముట్టడి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. శనివారం ఆదివాసినిరుద్యోగులతో వరరామచంద్రాపురం,మండల కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో!ముఖ్యఅధితిగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, మాట్లాడుతూ, ఈనెల13వ తేది సోమవారం చింతూరు, రంపచోడవరం,పాడేరు ఐ.టి.డి.ఏ!లలోఆదివాసులుతలపెట్టిన ముట్టడికార్యక్రమాన్ని యావత్ ఆదివాసి ప్రజానీకం అంత ఐక్యమత్యంతో కలిసివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జీ.వో నెంబర్ 3 సుప్రీం కోర్టు రద్దుచేయటంతో ప్రస్తుతం 2025 డీఎస్సీలో ఏజెన్సీలో ఆదివాసి నిరుద్యోగులకు తీవ్రఅన్యాయం జరిగిందని,కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏజెన్సీ ఉద్యోగనియామక చట్టాన్ని చేసి ఉంటే నేడు ఆదివాసులకు ఈ పరిస్థితి ఉండేది కాదని,ఆయన చెప్పారు, ఏజెన్సీ ప్రాంతాల్లో 100% ఉద్యోగ నియామకాలు ఆదివాసులకే దక్కే విధంగా తక్షణమే ఉద్యోగ నియమక చట్టం చేయాలని 2025 మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన నాన్ ట్రైబల్ ఉపాధ్యాయులను ఏజెన్సీ పాఠశాలలో నియమించవద్దని నియమిస్తే ప్రతిఘటనతప్పదని ఆయన హెచ్చరించారు.జీ.వో నెంబర్ 3 రద్దు సాకుతో నాన్ ట్రైబల్స్ ఉద్యోగులను ఏజెన్సీ ప్రాంతాల్లో నియమించడం అంటే, నాన్ ట్రైబల్ వలసలను ప్రోత్సహించడమేనని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.ఇప్పటికే ఏజెన్సీలో 1/70 చట్టంఅమలకు నోచుకోక ఆదివాసి భూములు ప్రభుత్వ భూములు నాన్ట్రైబర్స్ కబ్జాలోకి వెళ్ళిపోతున్నాయని,ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పుడు ఉద్యోగాలపేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లోకి వలసలువచ్చి ఇక్కడ స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకున్న వాళ్ళందరూ కూడా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీలో తిష్ట వేసి ఆదివాసి



హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు.ఇది ఆదివాసి మనుగడకే ప్రమాదకరమని, ఆదివాసీలందరూ పార్టీలకతీతంగా ఆదివాసి మనుగడకోసం,ఆదివాసి స్థిరత్వంకోసం,ఈ నెల13వ తారీకు ఐ.టి.డి.ఏ!లో జరిగేనిరుద్యోగులు ముట్టడికితరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కూటమి ప్రభుత్వానికి ఏమాత్రంచిత్తశుద్ధి ఉన్నా! షెడ్యూల్ ప్రాంత నియామక చట్టాన్ని తక్షణమే అమలుచేసి ఆదివాసులతోనే స్థానిక ఉద్యోగాలు భర్తీ చేయాలని, ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంక్షేమ(ఏ.వి.ఎస్.పి) పరిషత్ చింతూరు డివిజన్ అధ్యక్షులు కూర చిట్టిబాబు, ఆదివాసి నిరుద్యోగులు ముత్యాల రెడ్డి, బీర పోయిన గౌతం కుమార్, సోదం విశ్వంత్ కుమార్, పాయం కన్నారావు, మడివి తరుణ్, గొర్రె నితిన్ కుమార్, సోడే దుర్గాప్రసాద్, కురసం ఆదిత్య, సోడే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలు

### తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్



మంచిర్యాల అక్టోబర్ 11, నేటిశుభోదయ బ్యూరో : మంచిర్యాల జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయస్థాన సేవలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా



ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందుకు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమపాక, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, న్యాయవాదులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఒకే చోట జిల్లా స్థాయిలో అన్ని రకాల న్యాయస్థానాల సేవలు అందించేందుకు 81 కోట్ల రూపాయల అంచనా విలువతో భవన నిర్మాణం పనులు ప్రారంభించడం



జరిగిందని, కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పోక్సో, ఫ్యామిలీ కోర్టులను కలుపుకొని 10o2 కోర్టులతో భవన సముదాయాన్ని నిర్మించడం జరుగుతుందని, 2027 జూన్ మాసం నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత న్యాయ నిర్మాణ వ్యవస్థ ద్వారా 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర బడ్జెట్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గోదావరి నదీ తీరాన కేంద్రీకృతమైన మంచిర్యాల జిల్లాలో వరి, పత్తి పంటలు పండుతున్నాయని, ఆధ్యాత్మికతకు నెలవైన మంచిర్యాల జిల్లాలో గూడెంలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, గాంధారి ఖిల్లా వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, శివ్వారం మొసళ్ళ అభయారణ్యం, సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు త్రవ్వకంతో పాటు విద్యుత్ ఉత్పాదకత కలిగి ఉందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. కోర్టు, వినియోగదారుల ఫోరం ఏర్పాటుకు తగు ప్రతిపాదనలు పంపిస్తే త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. 20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. మితిమీరిన స్వార్థం, స్వార్థ మనస్తత్వ ధోరణి



సమాజంలో అన్ని సమస్యలకు కారణమని, ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో తన పని చేసుకుంటూ వెళ్తే ఎలాంటి సమస్యలకు అవకాశం ఉండదని తెలిపారు. శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భవన నిర్మాణంతో కోర్టు సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటాయని, భవన నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నిర్ణీత వ్యవధిలో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, తద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అనంతరం వివిధ న్యాయ సంఘాల ప్రతినిధులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మేలుకో!...

### హక్కులసాధన కోసం కదిలిరా!... - సర్పంచ్ పిట్టా రామారావు!...



వి.ఆర్.పురం,అక్టోబర్11(నేటి శుభోదయ ప్రతినిధి): ఆదివాసీ మేలుకో హక్కుల సాధన కోసం ఈనెల 13 వ తారీకున ఐ.టి.డి.ఏ!ముట్టడికి ఆదివాసీలు భారీగా తరలిరావాలని సర్పంచ్ పిట్టా రామారావు, పిలుపునిచ్చారు. శనివారం, వరరామచంద్రాపురం, మండలం చిన్నమట్టపల్లి పంచాయతీ సమావేశం నిర్వహించారు,ఈసందర్భంగా సర్పంచ్ పిట్ట రామారావు, పిసా ఉపఅధ్యక్షుడు కోటం జయరాజు, మాట్లాడుతూ 13వ తారీకు హల్లోఆదివాసీ, చలో చింతూరు ధర్నా జయప్రదం చేయాలని కోరారు.జీవో నెంబర్3 ని పునర్దించాలని,100%ఉద్యోగాలు, ఆదివాసీలకే ఇవ్వాలనిదిక్కులుపిక్కటిల్లేలా నినదించాలని పిలుపునిచ్చారు. అలాగే పోలవరం ప్రాజెక్టువల్ల సర్వం కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలని, నిరుద్యోగయువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,సూచించారు. ఆదివాసీ, యువకులు మహిళలు గ్రామస్తులు,భారీగా కదిలి వచ్చి,హక్కుల సాధనకోసం ఐక్యంగా సావాలని చెప్పారు.ఈ ధర్నాను జయప్రదం కోసం ఆదివాసీలు భారీగా తరలిలాలన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు నివ్వెర పోయేలా నినదించాలని సూచించారు.ఈ సమావేశంలో పిట్టా కర్ణాకర్, సోడి రామారావు, పాయం సత్యనారాయణ, కోటం పాండురాజు, సోడి విజయ్, పిట్టా శంకర్, కట్టం రమేష్, ఉయక లక్ష్మణరావు, పిట్టా రాముడు, మడివి బాలరాజు, కుంజా రాజు, సోడి రవి, వినోద్ కుమార్, రామారావు, రాజులు, తదితరులు పాల్గొన్నారు.



## రాధాకృష్ణ యాదవ సంఘం భవనం కు

# 40 లక్షలు నిధులు మంజూరు

### మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

### మంథని బోయిన్ పేట యాదవ సంఘం నాయకులు




మంథని, అక్టోబర్-11,నేటిశుభోదయ: మంథని మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం బోయిన్ పేట లోని రాధాకృష్ణ యాదవ సంఘం భవనం కోసం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 40 లక్షలు రూపాయల నిధులు గొల్లగూడెం (బోయిని పేట) యాదవ సంఘం భవనం కోసం సాంక్షన్ చేయించడం జరిగింది, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం (బోయిని పేట) లో దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి గొల్లగూడెం యాదవ సోదరులు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాధాకృష్ణ యాదవ సంఘం, గొల్లగూడెం అధ్యక్షులు పర్షవేన గణేష్ యాదవ్, మంథని మండల యాదవ సంఘం అధ్యక్షులు పర్షవేణ మోహన్ యాదవ్ మాట్లాడుతూ....మంథని మునిసిపాలిటీ పరిధిలోగల గొల్లగూడెం బోయిన్ పేట శ్రీ రాధాకృష్ణ యాదవ సంఘం భవనం నిర్మించుకొని మరియు కమ్యూనిటీ హాల్ గా, అన్ని రకాలుగా మా యాదవ సంఘం కు ఉపయోగపడేటట్టుగా చేసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. మా గొల్లగూడెం యాదవ కులస్తులు అందరూ మీకు, దుద్దిల్ల కుటుంబానికి ఎంతో రుణపడి ఉంటామని తెలియజేశారు. గొల్లగూడెం యాదవ సంఘం భవనానికి నిధులు కేటాయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని టౌన్ అధ్యక్షులు పోలు శివ, పర్షవేణ (ఆర్కె) రాజు యాదవ్, మిరియాల శ్రీనివాస్ యాదవ్, పేరవేన కొమురయ్య యాదవ్, పర్షవేన సతీష్ యాదవ్,గడ్డి కుమార్ యాదవ్, పర్షవేన సంతోష్ యాదవ్, పర్షవేన శంకర్ యాదవ్, ఉడుత రవి యాదవ్, నాగనవేన సతీష్ యాదవ్, తాత అంకుష్ యాదవ్, ముచ్చర్ల రవి యాదవ్, ఎర్రవీణ వినయ్ యాదవ్, మిరియాల శ్రావణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, యాదవ సంఘం నాయకులు, కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తా...

### వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



ఏన్కూర్, నేటి శుభోదయం:: మండల పరిధిలోని నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని శనివారం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నాచారం గ్రామానికి చెందిన బొబ్బిలి అనే కాంగ్రెస్ కార్యకర్త మొక్కును చెల్లించడానికి వచ్చినట్లు తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో వైరా అసెంబ్లీ స్థానం నుండి మాలోత్ రాందాస్ నాయక్ విజయం సాధించాలని కార్యకర్త బొబ్బిలి మొక్కుకోవడం జరిగింది. అతని కోరిక మేరకు మొక్కును చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీని త్వరలో ఎన్నుకొని, దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. దేవాలయం నుండి ఏన్కూర్ ప్రధాన సెంటర్ వరకు సుప్రభాతం వినేందుకు మైకుల ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, ఈవో శేషయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ నరేందర్, మాలోత్ విగ్నేష్, ఏఎంసీ చైర్మన్ లచ్చిరాం నాయక్, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, తాళ్లూరి నవీన్, హిమామ్ నగర్ మాజీ సర్పంచ్ మాలోతు నరసింహారావు, వక్కంతుల నాగార్జున, వక్కంతుల సాగర్, కట్టా సత్యనారాయణ, గిద్ద గిరి సత్యనారాయణ, అజ్మీర సురేష్ నాయక్, దళపతి భువనేశ్వర్ రాజు, పంతగాని నరేష్,సాయి రోహిత్, నాచారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఐద్వా 16వ రాష్ట్ర మహాసభలో 13, 14, 15, తేదీల్లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కాలనీలో జెండావిష్కరణ సీనియర్ నాయకులు



కూనవరం: అక్టోబర్ 11: ( నేటి శుభోదయం) రంపచోడవరం జిల్లా ఐద్వా యటపాక మండలం గుండాల కాలనీ ఐద్వా 16వ రాష్ట్ర మహాసభలో 13, 14, 15, తేదీల్లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని. శనివారం కాలనీలో జెండావిష్కరణ సీనియర్ నాయకులు ఎన్ చిట్టెమ్మ ఎగరవేయగా అనంతరం జిల్లా కార్యదర్శి ఐ.పద్మ మాట్లాడుతూ మహిళలపై జరిగే హింస మద్యం మతపదార్థాలను అరికట్టాలని అలాగే ఈ మహాసభల్లో మూడు సంవత్సరాలు చేసినటువంటి పోరాటాలు అలాగే రాబోయే మూడు సంవత్సరాలలో చేయవలసినటువంటి కార్యక్రమాలపై మహాసభ మూడు రోజులు పాటు జరుగుతుందని ఈ మహాసభలకు జాతీయ నాయకులు అలాగే రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని 16వ తేదీన భారీ బహిరంగ సభ కూడా అనంతపురంలో జరుగుతుందని వరకట్నం నిరోధక చట్టం గృహింస నిరోధక చట్టం నిర్భయమంటే అనేక చట్టాలు సాధించడానికి అనేక ఉద్యమాలను ఐద్వా చేపట్టింది చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కొరకు అలుపు ఎరిగిన పోరాటం చేసింది అయినా 33% రిజర్వేషన్ ఎప్పటికీ అమలవ్వటం లేదు ఈ దేశంలోనే కోటి సభ్యత్వం కలిగి ఉంది స్త్రీ పురుషుల సమానత్వం కుల మత జాతి ప్రాంతం భాషల సమానత్వం కోసం నిరంతరం పోరాడుతుంది చిన్నారులపై మహిళలపై ఇటీవల అత్యాచారాలు హత్యలు విపరీతంగా పెరిగిపోయాయి అని వీటి అన్నిటిపై 2023లోనే రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై హింసరికట్టాలని పోరి యాత్ర కార్యక్రమంతో అన్ని జిల్లాల్లో పర్యటించింది మద్యం మత్తు పదార్థాల వల్ల వచ్చే అనార్థాలపై అవగాహన కల్పిస్తూ మద్యం తొలగించాలని అనేకచోట్ల ఉద్యమాలు చేసిన షాపులు మూసి వేయించింది కుటుంబంలో అనేక సమస్యలపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ఇటువంటి మహాసభ నుంచి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తోట రమణ గంటా కొండమ్మ నడిపించే చిట్టెమ్మ కొత్తపల్లి వెంకటలక్ష్మి గంపల సత్యవతి తాటి కుమారి తదితరులు పాల్గొన్నారు..

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దహనం



మంచిర్యాల అక్టోబర్ 11, నేటి శుభోదయ బ్యూరో: భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ ఆత్మహత్యకు కారకులు అయిన కాంగ్రెస్ నాయకులను, అక్రమ కేసులు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజుకుమార్, పల్లి రాకేష్, ఆకుల అశోక్ వర్ధన్ మాట్లాడుతూ... వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ మృతికి కారకులైనటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను మరియు వారి ఒత్తిడి లకు తలొగ్గి అక్రమంగా కేసు నమోదు చేసిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. తాను చేయని తప్పుకు అక్రమంగా తనపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని మానసికక్షోభకు గురై ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దాడులు మరియు అక్రమ కేసులు ప్రతిపక్ష పార్టీలపై నమోదు చేయడం జరుగుతుందని ప్రజలన్నీ గమనిస్తున్నారని అన్నారు. ఏటా మధుకర్ మృతికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వహించి వారి కుటుంబానికి అండగా నిలిచి వారి ఆత్మహత్య కారకులైనటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను తక్షణమే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని వారు డిమాండ్ చేశారు. గతంలో మంచిర్యాల నియోజకవర్గంలో కూడా ఇలాంటి దాడులకు పాల్పడితే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ మరియు జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ గారు పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర డిజిపిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అధికారం శాశ్వతం కాదని అధికార మదంతో అధికారమే శాశ్వతం అనే భ్రమలో ఉన్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. తెలంగాణలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. ఏటా మధుకర్ కుటుంబానికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని వారి మృతికి కారకులైన వారిని శిక్షించే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు గొర్రె చక్రవర్తి, శ్రీరాంపూర్ జోన అధ్యక్షులు సత్రం రమేష్, హాజీపూర్ మండల అధ్యక్షులు స్వామి రెడ్డి, మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## హిందుత్వమే భారత్ ఆత్మ

### ధర్మరక్షణే మన కర్తవ్య మార్గం
### సమరసతతో సమాజానికి శాంతి
### సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్
### ఖమ్మం నగరంలో అయ్యప్ప అన్నప్రసాద వితరణ ప్రాంగణం ప్రారంభం

ఖమ్మం, నేటి శుభోదయ ::: హిందుత్వమే భారతదేశపు ఆత్మ అని, ధర్మరక్షణే మన కర్తవ్య మార్గమని సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ ఉద్ఘాటించారు. ధర్మరక్షణ అంటే కత్తి పట్టడం కాదని, సత్యాన్ని నిలబెట్టడం అని ఆయన స్పష్టం





చేశారు. “మనిషి తనలోని చెడు ప్రవృత్తులను జయించి, పరమాత్మ సన్నిధిలో నిజాయితీగా నిలబడినప్పుడే అదే ధర్మరక్షణ” అని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో, శ్రీశ్రీశ్రీ తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి మార్గదర్శకత్వంలో, శ్రీ తాండ్ర మంజుల సేవా ట్రస్ట్ నిర్వహణలో ఏర్పాటైన అయ్యప్ప అన్నప్రసాద వితరణ ప్రాంగణం 17వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా శనివారం నిర్వహించిన



కార్యక్రమానికి అప్పాల ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. హిందుత్వం అనేది మతపరమైన పదం కాదని, అది మన సంస్కృతి, మన చరిత్ర, మన నాడి అని అప్పాల ప్రసాద్ అన్నారు. హిందూ అంటే కేవలం ఆచారంలో ఉండేవాడు కాదని, ఆలోచనలో, ఆత్మలో భారతీయతను మోసేవాడని ఆయన వివరించారు. భారతదేశ ఔన్నత్యం హిందువుల జీవన విలువలతో కొనసాగుతోందని, ఈ దేశం యుద్ధాలతో కాకుండా యజ్ఞాలతో, ఆధ్యాత్మికతతో, దయతో నిలబడిందని ఆయన చెప్పారు. హిందువులు ఏకమైతే ఏదీ అసాధ్యం కాదని, ఐక్యతలోనే శక్తి ఉందని ఆయన పిలుపునిచ్చారు. సనాతన సంస్కృతిని రక్షించాలంటే ముందుగా హిందువులు తమలోని చిన్నచిన్న విభేదాలను విడిచిపెట్టాలని కోరారు. హిందుత్వం అంటే మరే వర్గాన్ని వ్యతిరేకించడం కాదని, అది మనుష్యత్వం, సేవా భావం, సహనం, ప్రతి మనిషిలో ఉన్న దేవత్వాన్ని గుర్తించడం అని అన్నారు.



#### అన్నప్రసాద వితరణ ప్రాంగణం ప్రారంభం

ఈ సందర్భంగా తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి మాట్లాడుతూ, అయ్యప్ప భక్తుల ఐక్యతే ఈ సేవా కార్యక్రమానికి ప్రాణం అని, భక్తుల కృషితోనే 17 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతోందని, అన్నదానం అనేది భక్తికి ప్రతిరూపం అని అన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ ప్రాంగణాన్ని ప్రారంభించి అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, అఖిల భారత అయ్యప్ప దీక్ష



ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే, బొమ్మన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, ఏ ఎస్ ఏ డి పి ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేశవ గురుస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు గురుస్వామి, తెలంగాణ శబరిమల అనంతగిరి ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు తదితరులు కూడా ప్రసంగించారు. కార్యక్రమ అనంతరం ముఖ్య అతిథులను సన్మానించారు. అన్నదాన వితరణ ప్రాంగణం



ప్రారంభం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వందల మంది అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్ధిక పరిస్థితి బాగలేకపోయిన..అభివృద్ధి పై తగ్గేది లేదు

### రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కు రూ.22,500 కోట్లు మంజూరు.
### రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి నేటి శుభోదయ : రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా... అభివృద్ధి సంక్షేమ ఫధకాల అమలు పట్ల తగ్గేది లేదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కోన్నారు. మండలం లోని ముజ్జుగూడెం లో గువ్వలగూడెం-ముజ్జుగూడెం వరకు రూ.2.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు, పైనంపల్లిలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల కు శనివారం పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రజా ప్రభుత్వం ఏర్పడి నాటికి ఆర్ధిక పరిస్థితి బాగలేదని అన్నారు. అభివృద్ధి సంక్షేమం పట్ల వెనక్కి తగ్గటం లేదని అన్నారు. ఆర్ధిక పరిస్థితి ని బాగు చేస్తూ..అనేక సంఏమ పదకాలు అమలు చేసున్నట్టు తెలిపారు. ఉచిత విద్యుత్, రూ.500 లకు. సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ కింద రూ.21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలలోనే



అందించామన్నారు.రైతు భరోసా సహాయం 12 వేల కు పెంచినట్లు తెలిపారు. ఒకేసారి 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. 11 లక్షల నూతన రేషన్కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సన్న ధాన్యం మద్దతు ధరతో పాటు బోనస్ కూడ మొదటివిడత అందిచినట్లు తెలిపారు. రూ.22.500 వేల కోట్ల తో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేసినట్లు తెలిపారు. రాబోయే మూడేళ్లలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను అందిస్తామని అన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వం ను, ప్రజలు ఆదరించి ప్రభుత్వం కు వెన్నంటి ఉండాలని మంత్రి అన్నారు.

### గ్రూప్ 2 ఉద్యోగి నాగామృతను అభినందించిన మంత్రి

నేలకొండపల్లి కి చెందిన నాగామృత గ్రూప్-2 ద్వారా ఎక్సైజ్ ఎస్సై గా ఉద్యోగం సాధించటం పట్ల అమెను అభినందించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఏడిఏ సతీష్, ఏఓ యం. రాధ, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, భద్రయ్య,రాయపూడి నవీన్, గూడవల్లి రాంబ్రహ్మం, జెర్రిపోతుల అంజినీ, బచ్చలకూరి నాగరాజు, దగ్గుల రామాంజి రెడ్డి, వేగినాటి లక్ష్మినర్సయ్య, కడియాల నరేష్, ‘గుండా బ్రహ్మం. జెర్రిపోతులు సత్యనారాయణ, నల్లాని మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మేకల బాలకృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకలు.

### గోడుకొండ్ల ప్రవీణ్ సమక్షంలో కేక్ కట్ చేసిన యువకులు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 11: యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామ బీజేపీ యువ నాయకులు మేకల బాలకృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకలు తెలంగాణ భూముల పరిరక్షణ సమితిచైర్మన్ పల్లపు విజయ్,అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు.పుట్టినరోజు సందర్బంగా మిత్రులు,సన్నిహితులు,కుటుంబ సభ్యుల నడుమ పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టి బాణాసంచా కాల్చుతూ,కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.గ్రామస్థుల,స్థానిక కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలిపారు.మేకల బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.పలువురు ప్రజాప్రతినిధులు శాలువా తో సన్మానించారు.ఈ యొక్క కార్యక్రమంలో మొండిగౌరెల్లి గ్రామ యువకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి శుభోదయం కథనానికి స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు

ఏన్కూర్, నేటి శుభోదయం:: గుంతల రోడ్లకు మోక్షం ఎప్పుడో....అనే కథనాన్ని




నేటి శుభోదయ
గుంతల రోడ్లకు మోక్షం ఎప్పుడో..?
కనీసాని కి తట్ట మట్టి పోస్తే ఒట్టు.
ఇవేమి రోడ్లు బాబోయ్
ఎన్నికల వేళల్లో అయినా రోడ్లను బాగు చేస్తారా...
www.netishubhodaya.com
10 Oct 2025 - Page 5

గురువారం నేటి శుభోదయం పత్రిక లో ప్రచురించింది .దీంతో ఆర్ అండ్ బి అధికారులు స్పందించి బురద రాఘవ పురం రోడ్డ గుంతలను పూడ్చి వేశారు. దీంతో గ్రామస్తులు , వాహనదారులు ,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ “నేటి శుభోదయం “పత్రిక కు అభినందనలు తెలిపారు. అయితే శాశ్వతంగా గుంతల రోడ్లుల ను పూడ్చాల ని గ్రామ ప్రజలు, వాహనదారులు కోరారు.

## కూటమి ప్రభుత్వం పై వైసీపీ రాష్ట్ర నాయకుడు పెద్దిరాజు ఫైర్



గోకవరం నేటి శుభోదయ.: కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి సుమారుగా రెండుసంవత్సరాలు కాబోతున్నప్పటికిని పెన్షనర్స్, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా గాలి కొదిలేచిందని, వారు అయోమయ స్థితిలో ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ “పెన్షనర్స్ - రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి కండెల్ల పెద్దిరాజు గుమ్మల్లదొడ్డి ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెన్షనర్స్ %ఉ% ఉద్యోగులకు సంబందించిన పెండింగులో ఉన్న నాలుగు డిఏ(డియర్నెస్ అలవెన్సులు) / డి ఆర్ (డియర్నెస్ రిలీఫ్) సుమారుగా 30 వేల కోట్ల రూపాయలు పెండింగులో బకాయిలు ఉన్నాయని, 11 వ పి. ఆర్. సి చచెల్లింపులు అమలు చేయక పోగా, 12వ పే కమిషన్ ఏర్పాటు “ఐ ఆర్” (ఇంటెరిమ్ రిలీఫ్) అమలు చేసే ఆలోచన ఉన్నట్లు కనిపించడం లేదని, ఆవేదనలలో పెన్షనర్లు, ఆందోళనలలో ఉద్యోగులు ఉన్నారని ఆయన కూటమి ప్రభుత్వానికి గుర్తు చేసారు. నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగ, పెన్షనర్ల కు ఇచ్చిన హామీలను అమలు చేసే ఆలోచనే లేక పోవడం కడు శోచనీయం అన్నారు.. ఈ పరిస్థితుల్లో ఉద్యమమే శరణ్యమా అన్నట్టుందని, రాష్ట్రంలో ప్రతి ఉద్యోగి ప్రతి పెన్షనర్ తమ తమ ఉద్యోగ పెన్షనర్ల బకాయిలు చెల్లింపు ఉమ్మడి సమస్యలు తొందరలో తీర్చని తరుణంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పై ఉమ్మడి పోరాటానికి సిద్ధమయ్యి మరో విప్లవానికి నాంది పలకవలసి ఉంటుందని ఆయన కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 11వ పి ఆర్ సి “ఆరియర్స్” చెల్లించలేదు. పిఆర్సీ అనంతరం మంజూరు చేయబడిన డిఏల విషయంలో కూడా రెగ్యులర్ లో కలిపి అరియర్లు చెల్లించకపోవడం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికీ నాలుగు డిఏ/ డి ఆర్ లు బకాయి ఉంచింది. ఉద్యోగ పెన్షనర్ లలో నిరసనల సెగలు నింగికిఎగరకముందే కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం పెన్షనర్స్, ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకుని వీరి అగ్రహానికి గురి కాకముందే తక్షణం బకాయిలు చెలించాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గోనబోయిన పాండురంగారావు (వై. సి. పి పెన్షనర్స్ - రిటైర్డ్ ఉద్యోగుల నియోజకవర్గం అధ్యక్షులు - నిడదవోలు), జోగి రామకృష్ణ (వై. సి. పి పెన్షనర్స్ - రిటైర్డ్ ఉద్యోగుల నియోజకవర్గం అధ్యక్షులు - గన్నవరం), దువ్వాడ సొల్మానరాజ్ ( వై. సి. పి పెన్షనర్స్ - రిటైర్డ్ ఉద్యోగుల నియోజకవర్గం అధ్యక్షులు - పిఠాపురం) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం....

### హాస్టల్ బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన....



(నేటి శుభోదయ): గోకవరం మండలం గోకవరం నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఎస్. టి. గర్ల్స్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ నందు బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో డా. విఘ్నేశ్వరావు మాట్లాడుతూ బాలికల ఆరోగ్యం కుటుంబానికి సమాజానికి ముఖ్యమని బాలికలకు



ఆరోగ్యవంతమైన జీవితం భద్రత, స్వేచ్ఛ ఇచ్చే విధంగా ఉత్తమ పాలసీలు మరియు ఆరోగ్య కార్యక్రమాలు కుటుంబాలలోనూ,పాఠశాల్లలోనూ ఉండాలని, బాలికలను ప్రోత్సహించిన యెడల ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు.చాలామంది బాలికలు శారీరక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని మరియు హార్మోనల్ అసమతుల్యత, పోషకాహారలోపం,



ఒత్తిడి వంటి వాటికి దూరంగా ఉంచాలంటే వారికి ఆరోగ్యం పట్ల అవగాహన అవసరమన్నారు. మరియు విద్యార్థినులు అందరూ వసతి గృహాలలో యోగా వ్యాయామం వంటి వాటి మీద శ్రద్ధ పెట్టాలని దానివలన బుద్ధి వికాశం పెరిగి చదువులలో రాణిస్తారని తెలిపారు. అనంతరం హాస్టల్ వార్డెన్ శంభుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం అనంతరం హాస్టల్ నందు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మరియు సంజీవయ్య నగర్ నందు గల సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్.ఎల్.హెచ్.పి. అనూష, ఎమ్. పి. హెచ్. ఏ లు పవన్, శ్రీనివాస్, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు 2000 చిరంజీలు అందజేత




ఏన్కూర్, నేటి శుభోదయం:: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో చిరంజీ లు లేకపోవడంతో ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ బి .రాములు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరరావు సమాచారం ఇవ్వడంతో శనివారం ఏన్కూర్ మండల మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20 బాక్సులు 2 ఎంఎల్ చిరంజీలు సుమారు 5000 రూపాయల ఖరీదైన చిరంజీలను ప్రభుత్వ వైద్యశాలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యాధికారి భూక్య రాములు మాట్లాడుతూ..... ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో చిరంజీలు కొరత ఉన్నదని అడగగానే 2000 చిరంజీలు అందజేసిన మెడికల్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో కూడా వైద్యశాలకు రహదారి సమస్య ఉంటే మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరరావు తన సొంత ఖర్చులతో రోడ్డు రిపేరు చేయించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ వేదమణి, ఫార్మసిస్ట్ నీరజ, ల్యాబ్ టెక్నీషియన్ ఉప్పెర్ల రమణ, మధు, మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరరావు, పి.పాపారావు, కోపేల రామారావు, షేక్ హుస్సేనుద్దీన్, షేక్ పెంట్టు సాహెబ్, శివ, షేక్ జానీ, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసిన జిల్లా విద్యాధికారిణి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ఖమ్మం, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ, ప్రస్తుతం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డిప్యుటేషన్ పై పనిచేయుచున్న టి. లక్ష్మణ్ రావు ను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారిణి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. టి. లక్ష్మణ్‌రావు, స్కూల్ అసిస్టెంట్, తన హెడ్‌క్వార్టర్ వదిలి కొణిజర్ల సమీపంలోని క్రాకర్స్ దుకాణానికి వెళ్లి, ఇతరులతో కలిసి వాగ్వివాదం చేయటంతో పాటు, అసభ్య పదజాలంతో దూషించి, సీసీ టివి కెమెరాలను ధ్వంసం చేసిన ఆరోపణలపై, కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయినట్లు జిల్లా విద్యాధికారిణి అన్నారు. తెలంగాణ సివిల్ సర్వీస్ కండక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించినందుకు, తన చట్టబద్ధమైన విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, శాఖ ప్రతిష్టను భంగపరిచే చర్యలకై సస్పెన్షన్ చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో జిల్లా విద్యాధికారిణి పేర్కొన్నారు.

## ఉచిత వైద్యం చేస్తున్న గ్రామీణ వైద్యుడు కొలిశెట్టి నరేష్ కు కృతజ్ఞతలు

### వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఏన్కూరు, నేటి శుభోదయం:: గాయత్రి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ నుంచి ఎంతోమంది కి ఉచిత వైద్యం అందిస్తున్న డాక్టర్ కొలిశెట్టి నరేష్ ని శనివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అభినందించారు. మండల పరిధిలోని నాచారం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గాయత్రి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ అధినేత గ్రామీణ వైద్యులు కొలిశెట్టి నరేష్ ను కలిశారు. గత పది సంవత్సరాల నుంచి కొత్త మేడేపల్లి గ్రామంలో నివసిస్తున్న గుత్తి కోయలకు, ఏన్కూరు కాలువ కట్టమీద ఉన్న జంగాల కాలనీవాసులకు ఉచితంగా వైద్యం అందిస్తున్న డాక్టర్ కొలిశెట్టి నరేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా గాయత్రి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ తో చదువుకోలేని నిరుపేదలకి చదువు కోసం ఆర్థిక సహాయం చేసిన సంఘటనలు కూడా చాలానే ఉన్నాయి. ఇటీవల కాలంలో రేపల్లెవాడ గ్రామానికి చెందిన విద్యార్థిని ఎంబిబిఎస్ సీటు సాధించిన సంగతి తెలిసిందే ఎంబీబీఎస్ సీటు సాధించినప్పటికీ ఆర్థికంగా చదువుకొనే స్తోమత లేకపోవడంతో తన వంతు సహాయం గాయత్రీ హెల్పింగ్ హాండ్స్ ద్వారా అక్షరాల పదివేల రూపాయలను డాక్టర్ కొలిశెట్టి నరేష్ అందజేశారు. అనారోగ్యముతో బాధపడుతున్న కేసుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి కూడా పదివేల రూపాయలు సహాయం చేశారు. ఈ





విషయాలు తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నరేష్ ను ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నరేష్ సతీమణి కొలిశెట్టి రాజేశ్వరి ఇటీవల కారు దిగుతుండగా కాలుజారికింద పడిపోవడంతో కుడి కాలు ఫ్రాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గాయత్రి హాస్పిటల్ వద్ద ఆగి రాజేశ్వరిని పరామర్శించి జాగ్రత్తగా ఉండాలి ధైర్యంగాఉండాలని ధైర్యం చెప్పారు. ఎంతోమందికి సహాయం చేస్తున్నా మీ దంపతులకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అంటూ కరచాలనం చేశారు. ముఖ్యంగా కొత్త మేడిపల్లి గిరిజన గుత్తి కోయలకు ఉచితంగా పది సంవత్సరాల నుంచి వైద్యం చేయడం గ్రామీణ వైద్యుడిగా మన ఏన్కూరు మండలానికి గర్వకారణం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్ లో ప్రతిభను చాటిన అక్క చెల్లెలు

### టేబుల్ టెన్నిస్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్. రెండవ రోజు జరిగిన టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలలో అత్యంత ప్రతిభను కనపర్చిన తన్మయ్ హారికలు.



ఖమ్మం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 11: ఖమ్మం జిల్లా కేంద్రంలో కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని బాలసాని విజయ్ కుమార్తెలు ఇద్దరు తన్మయ్, హారికలు నిరూపిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా టేబుల్ టెన్నిస్ క్రీడలో సర్దార్ పటేల్ స్టేడియం నందు శిక్షణ తీసుకుంటూ పలు టోర్నమెంట్లో ఆడి ప్రస్తుతం ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియం నందు 1వ




బాలసాని సన్యాసయ్య రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీల్లో రెండవ రోజు మెరుగైన ఆటలను ప్రదర్శించారు. అక్కాచెల్లెళ్లు చదువులోనూ ఇటు క్రీడల్లోనూ ఆసక్తిని కనుబ రుస్తున్నారు. ఈనెల 10వ తారీఖున ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి ప్రారంభించిన టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలలో చక్కని ప్రతిభను కనబరుస్తున్నారు. టేబుల్ టెన్నిస్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులుగా బాలసాని విజయ్ గత సెప్టెంబర్ మాసంలో సర్దార్ పటేల్ స్టేడియం నందు నూతన ఇండోర్ స్టేడియంను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదగా ప్రారంభించుకుని ఖమ్మం టేబుల్ టెన్నిస్ క్రీడాకారులకు చక్కని అవకాశాలు కల్పిస్తున్నారు. అవకాశాలు కల్పించడమే కాకుండా తన కూతుళ్లు ఇద్దరిని టేబుల్ టెన్నిస్ క్రీడలలో ఆడించటం పట్ల ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ పై ఉన్న ఆసక్తి అభివృద్ధికి బాటలు వేసారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇండోర్ స్టేడియం ప్రారంభించుకోవడం వల్ల ఖమ్మం క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ పోటీలకు తయారు చేసేందుకు మెరుగైన శిక్షణ ఇవ్వవచ్చని ఆయన తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా పిల్లల జీవిత నైపుణ్యాలు కూడా అభివృద్ధిచెందుతాయని అన్నారు. విద్యార్థి దశలో క్రీడాకార్యాలాపాలు, నీతి,విలువలు,క్రమశిక్షణ మరియు పరస్పర భావనలు బోధిస్తాయని



అలాగే క్రీడాకారులు స్ఫూర్తి జీవితంలోని వివిధ దశలను ఎదుర్కొనటానికి సహాయపడతాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా క్రీడాకారులకు వివిధ రంగాల్లో వారి సమయ నిర్వహణ నైపుణ్యాలను మెరుగుపరచడంలో సహాయ పడుతుందని అన్నారు. ఈ క్రీడల వల్ల క్రీడాకారులకు పరస్పరగౌరవం, జాయితీ, అంకితభావం ప్రశంసలు పెంపొందిస్తాయని అన్నారు. అందువల్లనే తన ఇద్దరి కుమార్తెలను టేబుల్ టెన్నిస్ క్రీడలో ఆడించడమే కాకుండా ఖమ్మం జిల్లా క్రీడాకారులకు అత్యంత విలువైన సామాగ్రి ద్వారా ఖర్చునువెచ్చించి రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్లను జరిపించడం, క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ద్వారా వారికి అవకాశం కల్పిస్తూ అలాగే ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ క్రీడను ముందుకు తీసుకుపోవటానికి కృషి చేస్తున్నట్లు బాలసాని విజయ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం

### తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: పేదల పక్షపాతి, పేదవాడికి అండగా, పేదవాడి కోసం పనిచేసే ప్రభుత్వమే మన ఇందిరమ్మ ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. పాతర్లపాడు గ్రామంలో పాతర్లపాడు నుండి లకావత్ తండా వరకు



రూ. 1.32 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, జోగులపాడు గ్రామంలో జోగులపాడు నుండి తిలావత్ తండా వరకు రూ. 90 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, రూ.10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, జల్లెపల్లి గ్రామంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, హైదర్ సాయిపేట గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలల్లోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం 12 వేలకు పెంచినట్లు, పోయిన నెలలో ఒకేసారి 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ మొదటి విడత అందించామని, రెండో విడత అందించనున్నట్లు అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వంలో 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇళ్ళు కట్టుకున్న స్టేజిని బట్టి డబ్బులు లబ్దిదారుని ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. అన్నారు. విద్య, వైద్యానికి ప్రజాప్రభుత్వం పెద్ద పీట వేసిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షతో ప్రవేశ పెట్టిన పథకం

### జిల్లా వ్యవసాయ అధికారి ఉష.



రాజేంద్రనగర్,అక్టోబర్11 (నేటి శుభోదయ): ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం,పప్పు ధాన్యాల మిషన్ ను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ ద్వారా శనివారం ప్రారంభించారు.జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లా వ్యవసాయ అధికారి ఉష,వివిధ మండలాల నుంచి దాదాపుగా 200 మంది రైతులు,కేవీకే సెంటర్,క్రీడా తరపున శాస్త్రవేత్తలు,డివిజన్ ఏడిఏలు,మండల వ్యవసాయా అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉష మాట్లాడుతూ..పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షతో ప్రవేశ పెట్టిన పథకమని,ఈ పథకం ఆరేళ్ల పాటు కొనసాగుతుందని,వ్యవసాయ రంగం తక్కువ ఉత్పాదకత,తగినంత హామీ లేని నీటిపారుదల,పరిమిత రుణ లభ్యత,పంటకోత తర్వాత మౌలిక సదుపాయాలు లేకపోవడం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని,వ్యవసాయ సామర్థ్యం సమృద్ధిగా ఉన్నప్పటికీ,ఉత్పాదకత మరియు ఆర్థికాభివృద్ధి పరంగా వెనుకబడిన



అనేక జిల్లాల్లో ఈ సవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని,ఈ అంతరాలను పరిష్కరించాల్సిన అవసరాన్ని గుర్తించి,భారత ప్రభుత్వం 2025 కేంద్ర బడ్జెట్‌లో "పీఎం ధన్ ధాన్య కృషి యోజన" కింద 100 ఆకాంక్షాత్మక వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించిందని, ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం విజయంతో ప్రేరణ పొందిన ప్రభుత్వం,రాష్ట్రాల భాగస్వామ్యంతో,ప్రస్తుత పథకాలు,ప్రత్యేక చర్యలను కలిపి 'ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన'ను చేపడుతుందన్నారు. గ్రామీణాభివృద్ధి, సహకారం,ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు,పశుసంవర్ధక,పాడి పరిశ్రమ,మత్స్య,ఐసిఏఆర్,నీతి ఆయోగ్,నాబార్డ్,రాష్ట్రాలు, యూటీలు వంటి అనుబంధ మంత్రిత్వ శాఖలు,విభాగాలతో సన్నిహిత సహకారంతో పనిచేస్తుందని తెలిపారు.మహారాజా ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ నుంచి హరి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల యొక్క బాధ్యతను గుర్తు చేస్తూ స్వావలంబన సాధించడానికి వ్యవసాయ ఆధారిత దేశమైన భారతదేశంలో రైతులు యొక్క పాత్రను గుర్తు ఎరగాలని సూచించారు.క్రీడా శాస్త్రవేత్త డాక్టర్ భార్గవి మాట్లాడుతూ రైతులు స్వావలంబన సాధించాలి అంటే వ్యవసాయం మీదనే కాకుండా పశు పోషణ మత్య సంపద మీద కూడా దృష్టి సారించాలని రైతులకు వివరించారు.కెవికె శాస్త్రవేత్త విజయ్ కుమార్ మాట్లాడుతూ పంటల ఉత్పాదకతను పెంచుకోవడం యాంత్రకరణ అవసరతను రైతు గుర్తెరిగాలని సూచించారు.చిత్తాపూర్ గ్రామ రైతు అన్నపూర్ణ ప్రకృతి వ్యవసాయంలో తన అనుభవాలను తన తోటి రైతులతో పంచుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉష, వివిధ మండలాల నుంచి దాదాపుగా 200 మంది రైతులు,కేవీకే సెంటర్,క్రీడా తరపున శాస్త్రవేత్తలు,డివిజన్ ఏడిఏలు,మండల వ్యవసాయా అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# యధావిధిగా ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి.
## ఈ నెల 13 నుంచి ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుంది.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 11: రంగారెడ్డి జిల్లాలో స్థానిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తేదీ 6-10-2025 నుండి రద్దు చేయడం జరిగింది. కానీ స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర హై కోర్టు స్టే విధించినందున రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికలు వాయిదా వేయడం జరిగినది. కావున రద్దుపరిచిన ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా తేదీ:13-10-2025 నుండి కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాం

## - డిసిసిబి ఉద్యోగుల అసోసియేషన్ నేతలు.




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని డిసిసిబి బ్యాంకు ఉద్యోగుల సంఘం నేతలు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం డిసిసిబి ఉద్యోగుల అసోసియేషన్ (బిఈఎఫ్ఐ) సర్వసభ్య సమావేశం బ్యాంకు ప్రధాన కార్యాలయం ఖమ్మంలో అసోసియేషన్ అధ్యక్షులు జే అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలు బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఉమ్మినేని కోటయ్య , బ్యాంకు పాలకవర్గ సభ్యులు పి.రాంబ్రహ్మం , జనగం కోటేశ్వర రావు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నున్నా సుందర రావు, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వై.మంగపతి రావు, స్పెషల్ క్యాడర్ ఎంప్లాయిస్ ఆసోషియేషన్ మాజీ అధ్యక్షులు టి.సుబ్రమణ్యం, బిఈఎఫ్ఐ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు, సిఐటియు ఖమ్మం జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వర రావు,ఖమ్మం జిల్లా యూనియన్ బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ (బిఈఎఫ్ఐ ) నాయకులు బి.నాదం అసోసియేషన్ గౌరవ సలహాదారులు ఎం.పి. చౌదరి, బి.మోహన రావు, కే ప్రభాకర్, కే ఉమామహేశ్వర రావు, బి హంజా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం గురించి, బ్యాంకు అభివృద్ధి గురించి ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశం లో అసోసియేషన్ మహిళా ఉద్యోగ నాయకురాలు కే శ్రీవాణి, జి.కవిత మహిళా ఉద్యోగుల సమస్యల గురించి వివరించారు. అలాగే అసోసియేషన్ అభివృద్ధి గురించి అందరం కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశం లో నల్గొండ జిల్లా బిఈఎఫ్ఐ నాయకులు రవి, ఖమ్మం డీసీసీబీ బిఈఎఫ్ఐ అసోసియేషన్ నాయకులు , సభ్యులు డి.రవి, పి.అశోక్, ఎన్ రాంబాబు, పర్వతాలు,జానీమియా,రీటా,తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి మంగయ్య వందన సమర్పణ తో ముగిసింది.









# కోణం వెంకటేశ్వర్లు కూతురు వివాహ మహోత్సవం పాల్గొన్న ఐఎన్టియుసి బృందం





నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి. అక్టోబర్ 11.: సత్తుపల్లి సింగరేణి జి.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహించే కోనం వెంకటేశ్వర్లు కూతురు వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టియుసి బృందం నూతన దంపతులు దాంపత్యజీవితం సుఖ సంతోషాలతో జీవన ప్రయాణం సాగాలని వారంత ఆకాంక్షించి ప్రత్యేక శుభాకాంక్షలు అందించి జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి కుమార్ నాగ ప్రకాష్ పోచం శ్రీనివాస్ సీతారామరాజు కాసర్ల సమ్మయ్య రామారావు బాలాజీ నాగేశ్వరావు కోటి రఫీ మురళి రషీద్ కల్వల శ్రీనివాస్ శ్రీనివాసరావు నాగేందర్ లక్ష్మణ్ మోసిన్ సుదర్శన్ రాంబాబు శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యధావిధిగా ఈనెల 13న ప్రజావాణి కొనసాగింపు:కలెక్టర్ సి.నారాయణరెడ్డి



రాజేంద్రనగర్,అక్టోబర్ 11(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లాలో స్థానిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తేదీ 6-10-2025 నుండి రద్దు చేయడం జరిగింది.కానీ స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర హై కోర్టు స్టే విధించినందున రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికలు వాయిదా వేయడం జరిగినదన్నారు. కావున రద్దుపరిచిన ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా 13వ తేదీ నుండి కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలు,పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

## బాలికలదే భవిష్యత్తు - ఆకాశమే హద్దుగా ఎదగాలి కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ఇందిర




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాబోయే కాలంలో భవిష్యత్తు మొత్తం ఆడపిల్లలదేనని అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ప్రత్యేక అధికారిని ఇందిరా పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా స్థానిక లక్ష్మీపురం కస్తూర్బా బాలిక విద్యాలయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిని ఇందిర మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న నిర్వహించబడుతోంది. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్ మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన




అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించింది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2012, అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపబడింది అని తెలిపారు .ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు అయిన విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం లపై, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. బాలికలు, యువతులు వారివారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు తమ పాఠశాలలో చేస్తున్నట్లు ఆమె తెలిపారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి తమ సంస్థ తరఫున నిరంతరం క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల వారి సహాయ సహకారాలతో పనిచేస్తున్నామని తెలిపారు. బాలివివాహాలను బాలలపై లైంగిక దాడులను బాలల అక్రమ రవాణాను నిరోధించడానికి వారికి రక్షణగా అండగా సంస్థ పనిచేస్తుందని తెలిపారు. బాల్యవివాహాలను నిర్వహించే వారిపై ప్రోత్సహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లయితే వెంటనే చైల్డ్ లైన్ 10982 లేదా పోలీస్ డైల్ 100కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హిందూ ముస్లిం క్రిస్టియన్ తదితర మత పెద్దలు సహాయ సహకారాలతో 2030 కల్లా బాలివివాహాలు లేని ఖమ్మం జిల్లాను చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పూజారి నల్లాన్ చక్రవర్తుల కార్తీక్ చార్యులు, పాస్టర్ డేవిడ్ రాజ్, ఖాజీ అబ్దుల్లా పాల్గొని బాల్యవివాహాలను ఏ మతం కూడా ప్రోత్సహించదని కావున ఎవరూ బాల్యవివాహాలు చేసుకోవద్దని తాము కూడా బాల్య వివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రత్యేక అధికారిని ఇందిరకు, కమిటీ చైర్పర్సన్ కి మత పెద్దల చేతుల మీదుగా శాలువా, బొకే తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, సభ్యులు రామదాసు, రవిచంద్ర , పూజారి నల్లన్ చక్రవర్తుల కార్తీక్ చార్యులు, పాస్టర్ డేవిడ్ రాజ్, మసీదు కాజీ అబ్దుల్లా, కేజీబీవీ ఉపాధ్యాయునులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీలోని బొటానికల్ గార్డెన్కు కొత్త కళ

రాజేంద్రనగర్,అక్టోబర్ 11(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ ని సుమారు 46 ఎకరాలలో నెలకొల్పిన బొటానికల్ గార్డెన్ గత కొన్నేళ్ళుగా నిర్లక్ష్యానికి గురై నిరుపయోగంగా మారింది.గత 50 సంవత్సరాల క్రితం విశ్వవిద్యాలయంలో స్థాపించిన బొటానికల్ గార్డెన్ ఒకానొక సందర్భంలో ఎన్నో ప్రముఖ తెలుగు చలనచిత్రాలు తీయటానికి ఉపయోగపడింది.అంతే కాకుండా ప్రముఖ నటులైన కమల్ హసన్,సావిత్రి,వాణిశ్రీ,విజయశాంతి తదితరులు వివిధ చలనచిత్రాల షూటింగులలో పాల్గొన్న ఘనత ఈ బొటానికల్ గార్డెన్కు ఉంది.అదే విధంగా ఎంతో మంది పి.జి.పిహెచ్.డి విద్యార్థులు,మా శాస్త్రవేత్తలు ఎన్నో రకాలైన పరిశోధనలు చేయటానికి నిలయమైనది.అలాంటి చరిత్ర గల బొటానికల్ గార్డెన్ గత 15 నుంచి 20 సంవత్సరాల నుండి పూర్తి నిర్లక్ష్యానికి గురై మూసివేయబడి సందర్శకులకు,విద్యార్థులకు అందుబాటులో లేకుండా పోయింది.దీనిని గుర్తించిన ప్రస్తుత యూనివర్సిటీ యాజమాన్యం గత






సంవత్సర కాలం నుండి బొటానికల్ గార్డెన్ యొక్క పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడానికి నడుం బిగించింది.ఇందులో భాగంగా సెప్టెంబర్ 7,2025న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ బొటానికల్ గార్డెన్ నుండే వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అదే రోజు సుమారు మూడు ఎకరాలలో హెచ్ఎండిఎ సహకారంతో 1500 వివిధ రకాలైన అటవీ జాతి మొక్కలను నాటటం జరిగింది.దీనికి కొనసాగింపుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రముఖ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా పని చేస్తున్న ప్రముఖ స్వచ్ఛంధ సంస్థ నిర్మాణ్ తో పాటు వివిధ కార్పొరేట్ సంస్థల సిఎస్ఆర్ గ్రాంటుల సహకారంతో ఈ విశ్వవిద్యాలయంలోని బొటానికల్ గార్డెన్తో పాటు ఇతర ఖాళీ ప్రదేశాలలో కూడా అటవీ,సంప్రదాయేతర పండ్ల మొక్కలను నాటించే కార్యక్రమం విస్తృతంగా చేపట్టింది.దీనిలో భాగంగా బొటానికల్ గార్డెన్లో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ప్రముఖ కార్పొరేట్ కంపనీ అయిన ఆర్సీజీయం సహకారంతో నిర్మాణ్ సంస్థ,విశ్వవిద్యాలయం వివిధ ఔషధ మొక్కలవనం ఏర్పాటులో భాగంగా 10000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతితో పాటు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్,వర్సిటీ ఉన్నతాధికారులు,అగ్రోఫారెస్ట్రీ విభాగాధిపతి, ఆర్సీజీయం ప్రతినిధులు మణిదీప,సుజిత, నిర్మాణ్ సంస్థ నుండి మయూర్,తిరుపతి పాల్గొన్నారు.విశ్వవిద్యాలయ విద్యార్థులు,సిబ్బంది, ఆర్సీజీయం వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# వెల్జాల్ చెరువు నీటి ని సాగుకు విడుదల చేయాలని విన్నతి

## తాసిల్దార్ రమేష్ కు వినతిపత్రం అందజేసిన నాయకులు, రైతులు చెరువు నీటితో 2000 ఎకరాలలో సాగు చేయనున్న రైతులు




నేటిశుభోదయ/తలకొండపల్లి : నిండుకుండలా వెల్జాల్ సహదేవి సముద్రం చెరువు,తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని సహదేవి సముద్రం చెరువు ఈ సంవత్సరం వర్షాలు భారీగా రావడంతో చిరువు లోకి నీరు భారీగా చేరింది.ఆ నీటిని పంట పొలాలకు అందించాలని శనివారం వెల్జాల్ గ్రామం రైతులు, నాయకులు సహదేవి సముద్రం చెరువు నీటిని ఆయకట్టు రైతులకు విడుదల చేయాలని ఎమ్మార్వో రమేష్ కు వినతిపత్రం అందజేసిన నాయకులు రైతులు.కల్వకుర్తి నియోజకవర్గం లోనే రెండవ అతిపెద్ద



చెరువు సహదేవి సముద్రం చెరువు 100 ఎకరాల విస్తీర్ణంలో నీరు ఉండడంతో ఈ సంవత్సరం యాసింగి పంటలకు నీటిని విడుదల చేయాలని,సుమారు 2000 ఎకరాలకు సాగు చేసుకోవడానికి సులభంగా ఉంటుందని తెలిపారు.సహదేవి సముద్రం చెరువు నీటిని15 సంవత్సరాల క్రితం విడుదల చెయ్యడం జరిగింది.ఈ సంవత్సరం నీటిని విడుదల చేస్తే 2000ఎకరాలలో సాగు చేయనున్న రైతులు,కాలువలలో నీరు ప్రవహిస్తే భూగర్భ జలాలు పెరిగి బోరు మోటర్లు నిర్విరామంగా నడుస్తాయి. రైతుల కోరిక మేరకు ఎమ్మార్వో రమేష్ ఇరిగేషన్ శాఖ అధికారిని నియమించి చెరువు ఆయకట్ట పూర్తి వివరాలు తెరిపాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో వెల్జల్ చెరువు నీటిని సాగుకు విడుదల చేయనున్న అధికారులు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్,చర్ల వెంకట్ రెడ్డి,మాజీ సింగల్ విండో చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి మల్లి కేడి అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు,అజీజ్, అరీఫ్, టి కృష్ణయ్య గౌడ్,ఎం.బుచ్చయ్య, ఆర్ జంగయ్య, ఏం అంజయ్య,టి సత్యనారాయణ గౌడ్, వద్దే వెంకటయ్య, ఎం కృష్ణయ్య, ఏ. నిరంజన్ గౌడ్, చీపురి కృష్ణయ్య,వట్టెల చంద్రయ్య, పులిజాల నర్సింహ, పులిజాల విష్ణు,బాల్ చెన్నయ్య, గడ్డం రాములు, ఎండి యూసుఫ్,బి వెంకటయ్య,బి బాలస్వామి, కల్వకోల్ పాపయ్య, పులి జాల రామచంద్రయ్య, దుబ్బ నరేష్, ఈ కార్యక్రమంలో మాదాయపల్లి ఇస్రాయపల్లి చెన్నంపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పిడుగు పడి మిర్చి పంట దగ్ధం

## రైతుకు తీవ్ర నష్టం.




ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూరు మండల పరిధిలో ఇటీవల వర్షాలకు, పిడుగులు పడి రైతులు తీవ్రంగా నష్టానికి గురి అయ్యారు .మండల కేంద్రానికి సమీపంలోని పొలాల్లో పిడుగు పడి పంటలకు నష్టం వాటిల్లింది. వేముల రమేష్ అనే రైతు పొలంలో అర ఎకరానికి పైగా మిర్చి పంటపై పిడుగు పడడంతో పంట పూర్తిగా దగ్ధమైంది.



ఈ ఘటనతో రమేష్ తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు.పిడుగుల కారణంగా పంటలు నష్ట పోతుండడంతో గ్రామ రైతుల్లో ఆందోళన నెలకొంది. బాధిత రైతులు ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని, వ్యవసాయ శాఖ అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి నష్టానికి తగిన పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# రాజేందర్ నగర్ లోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి




రాజేందర్ నగర్,అక్టోబర్ 11 నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు,వివి.ప్యాట్లు,ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు.ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు.అదనపు కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ తహశీల్దార్,వేర్ హౌస్ ఇంచార్జీ రాములు,ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఖమ్మం లో మళ్లీ రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

## విలేఖరులపై దాడులు,ప్రజాస్వామ్యంపై దెబ్బ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో రేషన్ మాఫియా మళ్లీ తమ పంజా విసరింది. ఇటీవల త్రీ టౌన్ ప్రాంతంతో పాటు ఖమ్మం నగరంలో అనేక డివిజన్లలో రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లు తోంది. జనహిత కోసం రాస్తున్న జర్నలిస్టుపై రేషన్ మాఫియా డాన్ లు, వారి మనుషులు భౌతిక దాడులకు పాల్పడిన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.

### రాత్రి వీరంగం, యుద్ధరంగం

రాత్రి సమయంలో రేషన్ బియ్యం డాన్ తోపాటు వారి మనుషులు తన అనుచరులతో కలిసి దాడి చేసిన ఘటన స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది.నిజాలను బయటపెట్టడమే అతని "నేరం".




మాఫియా దందాలను వెలికితీయడమే పాపం. ఈ ఘటనతో జర్నలిజం స్వేచ్ఛపై మళ్లీ ప్రశ్నార్థక చిహ్నం పడింది. దీని వెనక రాజకీయ ఆశ్రయం ఉంది, అందుకే ఎవ్వరూ ఏమి చేయలేకపోతున్నారు" అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు అధికారులు స్వయంగా తనిఖీలు నిర్వహించే వారు ఇప్పుడు అది మొక్కుబడిగా కొనసాగుతున్న పట్టించుకోనే నాధుడే కనిపించడం లేదు మరి. రేషన్ డాన్ బలప్రయోగంతో వారి వ్యాపారం యదేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకోనే నాధుడే కరువైందనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. రేషన్ బియ్యం వ్యాపారం చేసే వారి పట్ల అప్పట్లో కూడా అధికారులు ఏమీ చేయలేదు. ఈసారి కూడా అదే దృశ్యం . ఇప్పుడు ప్రశ్న ప్రభుత్వం రేషన్ బియ్యం వ్యాపారం చేసే వారి పట్ల ముందు ఎందుకు మౌనంగా ఉంది..? మౌనంగా ఉన్న అధికారులు - ఖూనీ అవుతున్న ప్రజాస్వామ్యం అనే అనుమానం కలగమానదు. జర్నలిస్టుపై దాడి అంటే అది వ్యక్తి పైనే కాదు, ప్రజాస్వామ్యంపైన దాడి. కానీ అధికారులు మాత్రం రేషన్ బియ్యం డాన్ ల పేరు వినగానే వెనక్కి తగ్గుతున్నారు. అధికారుల భయం, రాజకీయ నాయకుల రక్షణ, డబ్బు మోజు, ఈ మూడు కలిస్తే "మాఫియా రాజ్యం" తప్పదు.




### జర్నలిస్టు సంఘాల హెచ్చరిక

"మీడియా స్వేచ్ఛను కాపాడలేకపోతే ప్రజల స్వరం మూగపోతుంది" అంటూ జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. రేషన్ బియ్యం వ్యాపారం చేసే డాన్ ల గ్యాంగ్‌పై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు చేయాలి, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి" అని డిమాండ్ చేస్తున్నాయి.

### ఇరిగేషన్-రేషన్ కాంబో, ఒకే దండయాత్ర

ఖమ్మం నగరంలో గల అన్ని ప్రాంతాల్లో రేషన్ బియ్యం డాన్ ల నేతృత్వంలోని ఈ సిండికేట్ రేషన్ గోదాములు, ఇరిగేషన్ కాంట్రాక్టులు, మట్టి ట్రాన్స్‌పోర్ట్, భూముల దందా, అన్నింటిలోనూ తన దూకుడు చూపుతోంది. ప్రభుత్వ యంత్రాంగం కళ్లముందే జరుగుతున్న ఈ అవినీతి వ్యవస్థను ప్రశ్నించినవారు, బలహీనులుగా నిలబడుతున్నారు.

### సత్యం రాసే కలానికి ఎదురు నిలిచిన గూండాల గ్యాంగ్

సత్యాన్ని రాయడం అంటే ఇప్పుడు రిస్క్. ప్రజల హక్కుల కోసం అడగడం అంటే ఇప్పుడు ముప్పు. ఇది జర్నలిజం కాదు, ఇది ఆటవికంగా మారిన రాజకీయ, మాఫియా కలయిక.

### మొత్తానికి

ఖమ్మం నగరంలో మళ్లీ "రేషన్ మాఫియా రాజ్యం" ఏలుతుంది. అధికారులు మౌనంగా ఉంటే, రేపటి రోజున జర్నలిస్టులే కాదు, ప్రజల స్వరం సైతం మోకరిల్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ప్రజాస్వామ్యం కాపాడటానికి రేషన్ బియ్యం వ్యాపారం చేసే వారు మాఫియాను బయటపెట్టే ధైర్యం చూపించాల్సిన సమయం ఆసన్నమైంది మరి.

# రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలి

## కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ



మచిలీపట్నం అక్టోబర్ 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జిల్లాలోని రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయాలని నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని, ఆయిల్ ఫామ్, కొరమేను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు పిలుపునిచ్చారు.శనివారం భారత ప్రధానమంత్రి న్యూఢిల్లీలో పీఎం కృషి యోజన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించగా, వర్చువల్ గా కృష్ణాజిల్లాలోని మండల కేంద్రమైన ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా పంట కాలువలతో ససస్ శ్యామలంగా ఉంటూ వరి, మినుము పంటల సాగులో ముందంజలో ఉందన్నారు. రాయలసీమ తదితర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో వరి పండించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. పరిస్థితులు రాను రాను మారుతున్నాయని గతంలో పంటల సాగుకు పెట్టుబడి తక్కువ ఉండేదని, ఇప్పుడు పురుగుమందులు, కూలి ఖర్చులు పెరగడంతో పెట్టుబడి ఖర్చులు కూడా పెరగడంతో ఎంత వ్యవసాయం చేసిన సంవత్సరానికి ఖర్చులన్నీ పోగా చివరకు 22 వేల రూపాయలు మాత్రమే రైతుకు మిగిలేదన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు మారాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త వ్యవసాయ విధానాల వైపు దృష్టి సారించి ఆదాయం పెంచుకోవాలన్నారు. అనంతపురం వంటి కరువు ప్రాంతాల్లో రైతులు ఉద్యాన పంటలు వైపుకు మారి అధిక ఆదాయం పొందుతున్నారన్నారు. జిల్లాలో ఒకప్పుడు పైభాగాన ఉన్న భూముల్లో కెసి చెరుకు ఫ్యాక్టరీ ఉన్నప్పుడు అందరూ రైతులు చెరుకు వేశారన్నారు. ఇప్పుడు ఆయిల్ ఫామ్ పెంపకం వైపు దృష్టి సారించారన్నారు. ప్రభుత్వం కూడా పామ్ ఆయిల్ చెట్ల పెంపకం కోసం పలు పథకాల ద్వారా రాయితీలు అందిస్తోందన్నారు. ఆయిల్ విత్తనాలను కొనుక్కునేందుకు పతంజలి కంపెనీ ఉందన్నారు. పండించిన ప్రతి ఆయిల్ గింజను కొనేందుకు చట్టం ఉందన్నారు మొదటి 4 సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగులో రాబడి ఉండదని, ఆ తర్వాత సంవత్సరానికి ప్రతి 15 రోజులకు ఒకసారి ఆదాయం పొందవచ్చున్నారు. అలాంటి పంటలు వేసుకుంటే రైతులు బాగా ఎదుగుతారన్నారు. అలాగే ఘంటసాల మండలంలోని చిట్టూర్పు గ్రామం, మొవ్వ మండలం చిన్న ముత్తేవి గ్రామంలో ఉదయ్ ఆక్వా తో ఒప్పందం కుదుర్చుకొని కొందరు రైతులు 10 సెంట్ల భూమిలో కోరమేను సాగు చేస్తున్నారన్నారు. ఇందుకోసం 5 సెంట్ల భూమిలో ట్యాంకు ఏర్పాటు చేసుకొని 1000 కొరమీను చేప పిల్లలను మొదటి 4 నెలలు అక్కడ పెంచుతారని, తదుపరి కుంటలోకి మార్చుకుని మరో 4 నెలలు ఉంచుతారన్నారు. అందులో 850 పిల్లలు బ్రతుకుతాయన్నారు. కొరమేను 300 రూపాయల నుండి 350 రూపాయల వరకు అమ్మకం ధర లభిస్తుందన్నారు. పీఎంఈజీపి పథకం కింద 35 శాతం రాయితీ ఉంటుందని, ప్రభుత్వమే దరఖాస్తులు స్వీకరించి రుణాలు కూడా మంజూరు చేయిస్తుందన్నారు. రైతులు ఆ దిశగా మొగ్గు చూపాలన్నారు. రాను రాను యూరియా వాడకం పెరుగుతోందని, దాంతో భూసారం తగ్గిపోతుందన్నారు. రైతులు యూరియాతో పాటు కలుపు మందుల వాడకం తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలన్నారు. ఇటీవల వచ్చిన తుఫానులకు సాధారణంగా సాగుచేసిన పంటలు నీట మునిగి నష్టపోయారని, అదే సేంద్రియ వ్యవసాయంతో సాగుచేసిన పంటలు వరద నీరు తగ్గాక బ్రతికాయన్నారు. భవిష్యత్తులో ప్రజలు సేంద్రియ వ్యవసాయంతో పండించిన పంటలను కొనుగోలు చేయుటకు ఆసక్తి చూపుతారన్నారు. వరి పంట వేసే ముందు పి ఎం జి ఎస్ పథకంలో భాగంగా 32 రకాల విత్తనపు బంతులు పొలాల్లో వేసి పండించాలని తద్వారా ఆ భూమిలో పోషకాలు, భూసారం పెరుగుతాయన్నారు. ఆ ప్రకారం చేయడం వలన పెట్టుబడి ఖర్చులు 30 శాతం తగ్గడంతో పాటు రైతు ఆదాయము పెరుగుతుందన్నారు. వ్యవసాయ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్తు వ్యవసాయ విద్యార్థులపై ఉందన్నారు రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా ప్రయోగాత్మకంగా పంటల ఉత్పత్తికి కృషి చేయాలని, రైతుల్లో విశ్వాసం పెంపొందించాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కృషి విజ్ఞాన కేంద్రంలోని పంటల ఉత్పత్తి, మొక్కల రక్షణ, ఉద్యాన పంటల పెంపకం పై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. తదుపరి కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఒక ఎకరా భూమిలో సేంద్రీయ పద్ధతులలో పండిస్తున్న ఎం టి యు 1318 వరి పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించి కేంద్రం సమన్వయకర్త డి సుధారాణి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డి.సుధారాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వ్యవసాయ శాఖ డిడి మనోహర్,ఎడి మణిదరు, ఎంపీడీవో సుబ్బారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చౌదరి బాబు, పలువురు రైతులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

## గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం, అక్టోబర్ 11( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. విజయవాడ రూరల్ మండలం పాతపాడు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులు సక్రమంగా పాఠాలు బోధించడం లేదంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించిన యార్లగడ్డ తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని విజయవాడ రూరల్ ఎంఈఓ ఏ. సూరిబాబును ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, విద్యార్థుల హాజరును, పరిశీలించిన ఆయన విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాన్ని పరీక్షించి విచారణ నివేదికను ఎమ్మెల్యే వెంకట్రావ్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల హాజరు పెంచేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని, ప్రతి ఒక్క విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. గన్నవరం నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యా ప్రమాణాలు మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. తమ పిల్లల విద్యావున్నతి కోసం తల్లిదండ్రులు తగిన సమయం కేటాయించాలని యార్లగడ్డ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 13న జరిగే జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ధర్నాను విజయవంతం చేయండి



యాడికి అక్టోబర్ 11 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ. ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దేశ అత్యున్నత న్యాయస్థానంలో దళితుడైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయి పై జరిగినటువంటి దాడిని నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునివ్వడంతో తాడిపత్రి నియోజకవర్గం పర్యటనలో భాగంగా యాడికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం శనివారం జరిగింది.ఈ సమావేశానికి సభాధ్యక్షులు యాడికి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బాలు మాదిగ వహించగ యాడికి మండల సమీక్ష సమావేశం పట్టణం లోని లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం నందు జరిగింది.ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా ఇన్చార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ విశిష్ట అతిథులుగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఆదినారాయణ మాదిగ యాడికి మండల ఉపాధ్యక్షులు చిరంజీవి మాదిగ, యాడికి మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పై జరిగినటువంటి దాడిని నిరసిస్తూ అనంతపురం జిల్లాలో 13వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,అదేవిధంగా ఈనెల 17న అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు జరపాలని ఈనెల 23 చలో అమరావతి భారీ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ గాంధీ మాదిగ,తాడిపత్రి నియోజకవర్గ సీనియర్ నాయకులు పుల్లయ్య మాదిగ,యాడికి మండల సీనియర్ నాయకులు నరసింహులు మాదిగ, సూర్యుడు మాదిగ, కుళ్లాయప్ప మాదిగ రామాంజనేయులు మాదిగ, చిన్నరాముడు మాదిగ, లచ్చుంపల్లి రంగస్వామి మాదిగ, సూర్యనారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డిపై పది లక్షలు డిమాండ్ చేసిన కేసు నమోదు!.







రాజేంద్ర నగర్,అక్టోబర్ 11 (నేటి శుభోదయ): నూతన ఇంటి నిర్మాణంలో చేసుకుంటున్న తరుణంలో నాకు మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నాడని నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అనంతరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ గ్రామానికి చెందిన నానాజీ రావు తన నూతన ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ క్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్ షా గోట్ 5వ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి అక్కడికి వచ్చి,'పనులు కొనసాగించాలంటే తనకు పది లక్షల రూపాయలు ఇవ్వాలంటూ' బెదిరింపులకు పాల్పడ్డారు.మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి బెదిరింపులతో భయపడిన నానాజీ రావు వెంటనే నార్సింగ్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి శ్రీనాథ్ రెడ్డిపై ఫిర్యాదు చేశాడనీ తెలిపారు.అనంతరం పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# మంత్రి సత్య కుమారు ను ఘనంగా సత్కరించిన గుడివాడ గురురాజు హెూమియోపతి పీజీ విద్యార్థులు




విజయవాడ, అక్టోబర్ 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్రంలో 210 కోట్లుతో ధర్మవరం, కాకినాడల లో రెండు ఆయుర్వేద రాయలసీమలో ఒక యునాని వైద్య కళాశాల ఏర్పాటు కానున్నట్లు మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. ఆయుష్ వైద్యశాల విస్తరణకు ఈ ఏడాది 136 కోట్లు మంజూరు చేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. ఒక్కోటి ఏడు కోట్ల రూపాయలతో ఆరు జిల్లాలలో 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఆయుష్ శాఖకు చెందిన పీజీ విద్యార్థులు హౌస్ సర్జన్లుకు ఉపకారవేతనాలు పెంచినందుకు సత్య కుమార్ ను శుక్రవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పీజీ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. గుడివాడ పీజీ విద్యార్థులు ఇంటిగ్రేటెడ్ కళాశాలను గుడివాడలో నూతనంగా నిర్మాణం చేస్తున్న గురురాజు హెూమియోపతి కళాశాల 70 పడకల భవనం నుండే ప్రారంభించాలని కోరారు. మంత్రి సత్య కుమార్ త్వరలో గుడివాడను వచ్చి పరిశీలిస్తామని అన్నారు.



# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

నేటిశుభోదయ /తలకొండపల్లి : తలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.కళాశాల ప్రిన్సిపల్ ఆర్. మాధవరావు అధ్యక్షతన కళాశాల ఫ్రిషర్స్ డే వేడుకలు తలకొండపల్లి దేవకి గార్డెన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..కొత్తగా స్థాపించినటువంటి తలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో



చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మొదటి బ్యాచ్ కాబట్టి మీరు చరిత్రలో నిలిచిపోయే విధంగా గొప్ప విజయాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్రాంత ఉపాధ్యాయుడు,ఉన్నతి అండ్ శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి, కుమారుడు ఎన్నారై ఎర్ర శ్రీనివాస్ రెడ్డి,కళాశాలకు ఇటీవల సుమారు ఐదు లక్షలతో ఫర్నిచర్ విద్యార్థులకు డ్రస్సులు, ఫోటో ఐడి కార్డ్స్,నోట్ బుక్స్ ఇప్పించడం జరిగింది.భవిష్యత్తులో కూడా వారు కళాశాల నిర్మాణానికి కచ్చితంగా దోహదపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ పట్టణానికి చెందినటువంటి సంఘ సేవకుడు పురంశెట్టి రాము, ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య, తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతయ్య,చీపునుంతల మాజీ సర్పంచ్ రఘుపతి,శ్రీరాములు,కళాశాల సిబ్బంది ఎన్సిహెచ్ కృష్ణకాంత్, షణ్ముఖ రెడ్డి,కుమారి సాయి రనిషా,విజయ్ కుమార్, సంతోష్ కుమార్,సంకు పరమేష్,ఎన్ వెంకన్న, ఆర్ పద్మ, వి గార్గేయి,బి యాదయ్య,జి శ్రీనివాలు గ్రామ ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# చీకటి జగపతిరావు చిత్రపటానికి నివాళులర్పించిన

## టిజిఐడిసి. చైర్మన్ మువ్వా.



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి అక్టోబర్ 11.: చింతలపూడి చింతకాయల కొత్తగూడెం గ్రామంలో చీకటి జగపతిరావు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి టిజిఐడిసి. చైర్మన్ మువ్వా విజయ్ బాబు ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పొంగిలేటి మరియు మువ్వ అభిమానులు పాల్గొనడం జరిగినది.

# గుమ్మడి వెంకటేశ్వర్లు నీ పరామర్శించిన ఐ.ఎన్.టి.యు.సి నాయకులు

నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి. అక్టోబర్ 11.: సత్తుపల్లి జే. వి. ఆర్. ఓసీ లో గుమ్మడి వెంకటేశ్వర్లు. ఈపి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా హైదరాబాద్

## బచ్పన్ స్కూల్లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

బచ్పన్ స్కూల్ డైరెక్టర్ బాబ్జి,జోష్న.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 11: యాచారం మండల కేంద్రంలోని మాల్ పట్టణంలో బచ్పన్ స్కూల్ డైరెక్టర్ బాబ్జి మాట్లాడుతూ,మా స్కూల్ విద్యార్థుల తాతయ్య అమ్మమ్మల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాము. స్కూల్ కి వచ్చిన విద్యార్థుల నానమ్మలు తాతయ్యలు అమ్మమ్మలు వీళ్ళ



యొక్క ప్రాముఖ్యతను,విద్యార్థులకు గుర్తించాలని తెలిపారు. మన జన్మలకి సార్ధకత ఉంది అంటే తాతయ్య నానమ్మలు ముఖ్యమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తాతయ్యలు అమ్మమ్మలు నానమ్మలు పాల్గొని,ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రాండ్ పేరెంట్స్ డే అంటే ఇలా కూడా ఉంటుందా అని హాయిగా, ఆనందంగా ఉత్సాహంగా ఆనంద ఉత్సవంలో మునిగితేలారు. నానమ్మ తాతయ్య లేకుంటే మన అమ్మానాన్న ఉండే వాళ్ళు కాదు,అమ్మానాన్న ఉన్నారు కాబట్టి తాత నాన్న ఉన్నారు కాబట్టి మనము ఎప్పుడు కానీ నానమ్మ తాతయ్యల పట్ల మనం ఎంతో ప్రేమను అభిమానాన్ని చూపించవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం చాలా ఉత్సాహంగా ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బచ్పన్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ శ్వేత ఫిజికల్ డైరెక్టర్ యమ్మ గణేష్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరించాలి

### ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, డీప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజులు



గన్నవరం, అక్టోబర్ 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఈ దేశంలో ఉంటున్న ప్రతి ఒక్కరూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్నే అనుసరించాలని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కి ఇందులో మినహాయింపు ఉండదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సమీపంలోని వేంపాడు గ్రామంలో వేగ్నేశ రామకృష్ణ రాజు విరాళంతో నిర్మించిన మైక్రో ఫిల్టర్ బెడ్ ను



డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తో కలిసి శనివారం సాయంత్రం యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలోయార్లగడ్డ మాట్లాడుతూ విజయవాడ లో అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షనీయమని అంబేద్కర్ ఆశయాలను ఆయన రాసిన రాజ్యాంగాన్ని జగన్మోహన్ రెడ్డి అనుసరించకపోవడం



శోచనీయమన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి నీతిమాలిన రాజకీయాలు చేయటం వైసీపీ నాయకులకు తగదని హితవు పలికారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా రాదని ఆ విషయం తెలిసి కూడా అసెంబ్లీకి రాకుండా పారిపోవటం తగదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. రహదారుల అభివృద్ధిలో రఘురామకృష్ణంరాజు అందరికీ మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. తన చిరకాలమిత్రుడు వేగ్నేశ రామకృష్ణరాజు సొంత నిధులతో గ్రామస్తులకు సురక్షిత త్రాగునీటిని అందించేందుకు ముందుకురావడం అభినందనీయమన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పరంగా అట్టడుగు కుచేరిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుందని యార్లగడ్డ తెలిపారు.

## బి.సి బిడ్డల్లారా హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

రాజేంద్రనగర్,అక్టోబర్11(నేటిధుభోదయ):బి.సి బిడ్డల్లారా హక్కుల సాధనకై ఉద్యమిద్దాం వెనుకబడిన



తరగతులకు అనుకూలముగా 42 శాతం రిజర్వేషన్ చేయడం హర్షణీయమని కానీ అందుకు సంబంధించి చేపట్టిన చర్యలు బి.సి బిడ్డలను దగా మోసం చేయడమేననీ వెనుకబడిన తరగతులకు చెందిన బిడ్డలుగా గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,బుద్ధోలు బాబు,ఆదిత్య,శివా ముదిరాజ్,తది తరులు దుయ్యబట్టారు.అసలు చట్టపరిది ప్రకారం రిజర్వేషన్ 50 శాతం (25 శాతం వెనుకబడిన తరగతులకు,15 శాతం హరిజనులకు,10 శాతం ఆదివాసులకు) మించకుండా ఉండాలన్న విషయాన్ని తుంగలో త్రొక్కి కన్ను కప్పి 26 సెప్టెంబర్ 2025 రోజున గవర్నమెంట్ ఆర్డర్ 9 ని విడుదల చేయడంలో కీలక పాత్ర వహించిన అధికారులు,ప్రజా ప్రతినిధులు జవాబు చెప్పవలసిన గురుతర బాధ్యతను గుర్తు చేస్తూ,1991 నుండి ప్రస్తుత తరుణం వరకు ఎన్నో పర్యాయాలు చట్ట సవరణలు చేసిన రెండు జాతీయ పార్టీల ప్రజా పాలకులు రిజర్వేషన్ 50 శాతాన్నీ సవరణ చేసి ముందుకు సాగక,2011 సెన్సెస్ తో పాటు కుల వర్గీకరణ చేయకుండా,2025 రాష్ట్ర సర్వేలో సంబంధిత అనుకూల వ్యవహారాన్ని చేపట్టక పోవడం అధికారుల, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష ధోరణికి పరాకాష్టగా ఉన్నదని,తత్ పరిణామముగా వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతి ఒక్కరూ మనోవ్యధకు గురి కావడానికి కారణ బూతులైన జాతీయ పార్టీలు రెండు చేసిన దగా మోసానికి బి.సి బిడ్డలుగా ఐక్యమై వారికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని,సంబంధిత విషయమై ఆలోచన,అవగాహన లేకుండా 42 శాతం రిజర్వేషన్ చేయడం వెనుకబడిన తరగతుల వారికి వెన్నుపోటుగా భావించడంతో పాటు ఇందుకు సంబంధించిన వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన అధికారులు,ప్రజా ప్రతినిధులు వెనుకబడిన తరగతులకు చెందిన అన్ని వర్గాల వారికి ఆశాభంగం కల్పించినందుకు పరిణామముగా వెంటనే తమ తమ పదవులకు రాజీనామాలు చేయాలని వెనుకబడిన తరగతులకు చెందిన బిడ్డలుగా డిమాండ్ చేయడం జరిగినది.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తిరుమలాయపాలెం అక్టోబర్ 11 ( నేటి శుభోదయ) : పాలేరు నియోజకవర్గ పరిధిలోని తిరుమలాయపాలెం మండలంలో శనివారం నాడు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ క్రమంలో జల్లేపల్లి గ్రామంలో అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ దగ్గర నుండి ఇప్పటివరకు సుమారు





66 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఇంకా కూడా ఎన్నో కార్యక్రమాలు చేయవలసి ఉందని, అంతేకాకుండా పలు సంక్షేమ కార్యక్రమాలు చేశామని వివరించారు స్థానిక ఎలక్షన్లో వస్తున్న క్రమంలో పగటి వేషగాళ్లు ఎంతోమంది వచ్చి మిమ్మల్ని మోసం చేస్తారని వారు ఎవరిని మీరు నమ్మవద్దని ఇందిరమ్మ రాజ్య పాలకులను నమ్మండి అని ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రామసాయం నరేష్ రెడ్డి, సేవా శివరామకృష్ణ, బెల్లం శీనన్న, కొప్పుల అశోక్, మంగీలాల్, పోట్ల కిరణ్ కుమార్ కృష్ణవేణి , తురక వేణు, బానోత్ వెంకన్న, చిప్పరపల్లి రమేష్, మేకల సైదులు, అనపర్తి రవి, పుల్లూరి పరుశురాం, దువ్వ రాజబాబు, జోగి నాగేందర్, దడిదల రవి, దడిదల అశోక్, దదుదల యుగేందర్, చింతల ఎంకన్న, ఎలక వీరస్వామి, ఎలక నరసయ్య, గాదరి వెంకన్న, రేఖ భద్రకాళి, పులిగుజ్జా భవాని తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య విశ్వవిద్యాలయంలో “ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం

### విస్తరణ విభాగాధిపతి డా.సిఎచ్ సత్యనారాయణ




రాజేంద్రనగర్,అక్టోబర్11(నేటి శుభోదయ):పి.వి.నరసింహరావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని పశు వైద్య కళాశాల,రాజేంద్రనగర్ లో “ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి డా. కిషన్ కుమార్, విస్తరణ సంచాలకులు,పివిఎన్ఆర్ టీజీయువి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ప్రసంగించారు .ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నూతన ఢిల్లీలో “ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాలు ను లాంఛనంగా ప్రారంభించారు.వారి ప్రసంగాన్ని ఈ కార్యక్రమంలో నేరుగా దృశ్య మాధ్యమం ద్వారా ప్రసారం చేశారు.ప్రధాన మంత్రి దేశవ్యాప్తంగా పప్పుధాన్యాలు,నూనెగింజల ఉత్పత్తి పెంపు,వ్యవసాయ రంగాభివృద్ధికి రూ.42,వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందర్భంలో పశు పోషణ,మత్స్య,ఆహార ప్రాసెసింగ్ రంగాలకు రూ.3,681 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించబడ్డాయి.కార్యక్రమానికి డా.డి.మాధురి,కళాశాల అసోసియేట్ డీన్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులకు పాల ఉత్పత్తి పెంపు,పశువుల పోషణ,వ్యాధుల నియంత్రణ,పశుగ్రాస పంటల సాగు,సైలేజ్ తయారీ వంటి అంశాలపై సవివరమైన అవగాహన కల్పించారు.డా.సిఎచ్ సత్యనారాయణ,విస్తరణ విభాగాధిపతి డా.సిఎచ్.రామకృష్ణ,అసోసియేట్ ప్రొఫెసర్ (అగ్రోనమీ) ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూ..పీఎం డిడికెవైపథకం పశు వుల ఉత్పాదకత పెంపు ద్వారా రైతుల ఆదాయాన్ని ద్విగుణీకృతం చేయడం లక్ష్యంగా రూపొందించబడింది. పశు ఉత్పత్తి,పశు సంరక్షణ,పోషకాహారం విషయంలో రైతులు శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలి” అన్నారు.అనంతరం డా.కిషన్ కుమార్,విస్తరణ సంచాలకులు,కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ..పీఎం డిడికెవై పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక రంగం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుంది”అనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండివచ్చిన పశువైద్యాధికారులు, వ్యవసాయాధి కారులు,స్వయం సహాయక సమూహాల మహిళలు,రైతులు,పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ‘కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం వద్ద కార్తీక మాసం నెల పొడవునా ‘మహా అన్న సమారాధన’ ఏర్పాటు చేస్తున్నాం.. విజయవంతం చేయండి..’

### నెల రోజులూ.. స్వామివారి ఆలయంలోనూ, కొండ మెట్లు పొడవునా కార్తిక దీపారాధనలు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు..

### రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): చరిత్రత్మకమైన కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో రానున్న కార్తీకమాసం నెల రోజులపాటు గత ఏడాది మాదిరిగానే ‘మహా అన్న



సమారాధన’ భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలియజేశారు. శనివారం కోరుకొండ స్వామివారి ఆలయం వద్ద కల్యాణ మండపంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పీ రంగరాజు బట్టర్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా స్వామి వారి ఆలయంలో స్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవస్థానం అధికారులు ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతి పవిత్రమైన కార్తీక మాసం నెలరోజుల పాటు స్వామివారి ఆలయం వద్ద గత ఏడాది సమారాధన విజయవంతంగా నిర్వహించమన్నారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా భారీ స్థాయిలో అన్న సమారాధన నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే స్వామివారి ఆలయంలో ప్రత్యేక



పూజలు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. ఆ నెల రోజులపాటు స్వామి వారి ఎగువ, దిగువ ఆలయాల్లోను, కొండ మెట్ల పొడవునా కార్తీకదీపం ఆరాధనలు భక్తుల, గ్రామస్తుల సహకారంతో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గత ఏడాది మాదిరిగానే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సేవ కమిటీ సీనియర్ భక్తులు, కూటమి నాయకుల అందరితోనూ ఏర్పాటు



చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులు, సందర్శకులు అందరికీ స్వామి వారి అన్న ప్రసాదం అందే విధంగా సేవ కమిటీ స్థానిక నాయకులు, గ్రామస్తులు కృషి చేయాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ పేర్కొన్నారు. త్వరలోనే టిడిపి ఇన్చార్జ్, ‘రుడా’ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజనగరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి అందరితో కలిసి మరొక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో అన్నవరం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి. సుబ్బారావు, కోరుకొండ తాసిల్దార్ సుస్వాగతం, ఎంపీడీవో అశోక్ కుమార్, కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.సత్య కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు గిరిధర్, రఘు, సర్పంచ్ శ్రీమతి లక్ష్మీ సరోజ, కూటమి నాయకులు కటకం చలం, రొంగల శ్రీనివాస్, బదిరెడ్డి దొర, కర్రీ గణేష్, మాతా సీతారాముడు, పచారి





నరసింహమూర్తి, తగరంపూడి గణపతి, కామిశెట్టి దొరబాబు, స్థానిక నాయకులు,, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## మా ఇంట్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ని తొలగించండి

### పాతర్లపాడు లకావత్ తండలో పొంగులేటికి వినతి పత్రం అందించిన బాధితుడు....



తిరుమలాయపాలెం అక్టోబర్ 11 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల పరిధిలోని చంద్రు తండా గ్రామపంచాయతీ శివారు లకావత్ తండలో తన ఇంటి ఆవరణ లో ఉన్నటువంటి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ తొలగించమని ఎన్నిసార్లు ప్రాధేయపడిన కానీ విద్యుత్ అధికారులు విని పెడచెవిన



పెడుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తూ. తన గృహంలోఉన్నటువంటి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ను తక్షణమే తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు అర్జీలు పెట్టినా గాని స్వయంగా మంత్రి చేతికి వాళ్ళు పలు దఫాలుగా దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని బాధితుడు వాపోతున్నాడు తన కుటుంబంలో ప్రమాదకరంగా ఉన్నటువంటి విద్యుత్ సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ను తక్షణమే తొలగించాలని కోరుచున్నాడు. గతంలో విద్యుత్ అధికారులకు దరఖాస్తులు కూడా ఇవ్వడం జరిగిందని. ట్రాన్స్ఫార్మర్ మా ఇంట్లో ప్రమాదకరంగా ఉందని చిన్నపిల్లలు ఆడుతున్నారని ఏ క్షణమైన ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని తక్షణమే దాన్ని తొలగించాలని మంత్రిగారి పర్యటనలో స్వయంగా కూడా మా ఇంట్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ను తొలగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశాడు తక్షణమే స్పందించిన మంత్రి తక్షణమే ట్రాన్స్ఫార్మర్ను తొలగించి మరొక దిక్కుకి మార్చవలసిందిగా ఆదేశించినారు ఇకపై కరెంటు విషయంలో నా వద్దకు ఎలాంటి అర్జీలు రాకూడదని విద్యుత్ అధికారులను హెచ్చరించినారు.

## బాపట్ల కలెక్టరేట్ లో జరిగిన బాపట్ల జిల్లా సమగ్ర అభివృద్ధి కోఆర్డినేషన్ ( దిశ ) సమావేశానికి చైర్మన్ గా లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ గారు అధ్యక్షత వహించాం




(నేటి శుభోదయ): శుక్రవారం బాపట్ల కలెక్టరేట్ లో జరిగిన బాపట్ల జిల్లా సమగ్ర అభివృద్ధి కోఆర్డినేషన్ ( దిశ ) సమావేశానికి చైర్మన్ గా లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ గారు అధ్యక్షత వహించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అవి ఎంతవరకు అమలవుతున్నది తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ గారు మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఫోన్ ద్వారా విద్యుత్ సమస్యలకు పరిష్కారం



**(నేటి శుభోదయ):** బాపట్ల టౌన్ పరిధిలో ఏమైనా విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యలు ఆయా వార్డుల పరిధిలో వున్న సబ్ స్టేషన్ నంబర్లకు ఫోన్ చేసి మీ సమస్యను తెలియపరచవచ్చు. 1.బాపట్ల టౌన్ -1 సబ్ స్టేషన్ ( 9490615546 )పరిధిలో ఉన్న వార్డులు 10,12,14,15,20,21,22, 23,24,25,27 వార్డు నంబర్ 2. బాపట్ల టౌన్ -2 సబ్ స్టేషన్ (8332958495) పరిధిలో ఉన్న వార్డులు 18,19,25,26,27, 28,29,30,31, 32,33,34 మొదలైన వార్డ్ నెంబర్లు 3. చిల్లర గొల్లపాలెం సబ్ స్టేషన్ (9491052192) పరిధిలో ఉన్న వార్డులు 9,10,11, 13,17,16 మొదలైన వార్డ్ నెంబర్లు. 4. రామ కృష్ణాపురం సబ్ స్టేషన్ (8333900485) పరిధిలో ఉన్న వార్డులు 1,2,3,4,5, 6,7,8,9 మొదలైన వార్డ్ నెంబర్లు వార్డు లో నివసిస్తున్న వినియోగదారులకు విద్యుత్ సంబంధించి సమస్యల పరిష్కారం కొరకు వార్డు పరిధిలో ఉన్న సబ్ స్టేషన్ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరుతున్నాను.

## మచిలీపట్నం వైసిపి పట్టణ అధ్యక్షుడు మేకల సుబ్బన్న అరెస్ట్



మచిలీపట్నం, అక్టోబర్ 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మచిలీపట్నం వైసీపీ పట్టణ అధ్యక్షులు మేకల సుబ్బన్న ను అరెస్ట్ చేసి జడ్జి ఎదుటహాజరు పరిచారు. ఇటీవల మెడికల్ కాలేజ్ వద్ద అనుమతులు లేకుండా వైసీపీ నాయకులు ధర్నా చేసిన విషయం విధితమే. దీనిపై మచిలీపట్నం టౌన్ పీఎస్ లో 400 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు.ఈ కేసులో ఎ 8 గా ఉన్న మేకల సుబ్బన్న41 ఎ నోటీసులకు సుబ్బన్న స్పందించకపోవడంతో అరెస్ట్ చేసిన పోలీసులు నోటీసులకు స్పందించకపోగా పోలీసులకు సహకరించవద్దని కేసులో ఉన్న ఇతర నిందితులను వాట్సాప్ లో వాయిస్ మెసేజ్ చేసిన సుబ్బన్న దీన్ని సీరియస్ గా తీసుకుని సుబ్బన్నను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ నిమిత్తం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరుపరిచారు.

## బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 22 వ వార్డు బ్యాంకు కాలనీ నందు గల మునిసిపల్ పార్కు సుందరీకరణ లో భాగంగా కమిషనర్ గారి ఆదేశాలు



బాపట్ల పురపాలక సంఘం, 11-10-2025.**(నేటి శుభోదయ):** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 22 వ వార్డు బ్యాంకు కాలనీ నందు గల మునిసిపల్ పార్కు సుందరీకరణ లో భాగంగా కమిషనర్ గారి ఆదేశాలను అనుసరించి ఈరోజు ఉదయం నుండి పార్కు నందు గల అపరిశుభ్రంగా ఉన్న వ్యర్థాలను తరలించడం జరిగినది. డోజర్ సాయంతో పార్కు పరిసరాలను చదును చేసి అందమైన మొక్కల ఏర్పాటుకు మార్గం సుగమం చేసారు. యుద్ధ ప్రాతిపదికన పార్కు సుందరీకరణ పనులు పూర్తిచేసి సాధ్యమైనంత త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కమిషనర్ శ్రీ. జి.రఘునాథరెడ్డి గారు తెలిపారు.



## మాజీ మంత్రి పేర్ని నానితో పాటు మరో 29 మందిపై కేసు



మచిలీపట్నం, అక్టోబర్ 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానితో పాటు మరో 29 మందిపై కేసు నమోదు చేశారు. ఆర్.పేట సీఐ ఏసుబాబుపై దౌర్జన్యం చేశారని చిలకలపూడి పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. వైకాపా నేత సుబ్బన్నను శుక్రవారం విచారణ కోసం మచిలీపట్నం టౌన్ పీఎస్ కు పిలిచారు. ఈక్రమంలో అక్కడికి వెళ్లిన మాజీ మంత్రి పేర్ని నాని సీఐతో వాగ్వాదానికి దిగారు. ఈ ఘటనను ఎస్పీ తీవ్రంగా పరిగణించి కేసులు నమోదు చేశారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకమైన పప్పు ధాన్యాలపై జాతీయ మిషన్,ధన్ ధాన్య యోజన కృషి

- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.






రాజేంద్రనగర్,అక్టోబర్ 11(నేటి శుభోదయ):ఎంతో ప్రతిష్టాత్మకమైన పప్పు ధాన్యాలపై జాతీయ మిషన్ అంటే,ధన్ ధాన్య కృషి యోజనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్ 11న దేశవ్యాప్తంగా ప్రారంభించారు.నారం కూడా ఈ ఆవిష్కరణలో భాగంగా ఆన్‌లైన్‌లో వీక్షించారు.చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వ్యవసాయ పర్యావరణ వ్యవస్థకు హాని కలిగించకుండా సహజ పంటలను పండించడంలో ఉత్తమ పద్ధతులకు కట్టుబడి ఉండాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు.కేంద్ర





ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలను ఆయనవివరించారు.మన స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవా లని ఆయన ప్రజలకు సూచించారు.రైతులు,నారం శాస్త్రవేత్తలు,ప్రాజెక్ట్,కాంట్రాక్టు సిబ్బంది,పిజిడిఎం-ఏబీఎం విద్యార్థులు సహాయ సిబ్బంది అకాడమీలోని డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ ఆడిటోరియంలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.ప్రధానమంత్రి ఆన్‌లైన్ ప్రసంగాన్ని విన్నారు.నారం డైరెక్టర్ I/సి,హెడ్, ఆర్ఎస్ఎం డివిజన్,డాక్టర్ వి.రామ సుబ్రమణ్యం ముఖ్య అతిథిని సత్కరించారు.అనంతరం డాక్టర్ రమేష్ నాయక్,సీనియర్ సైంటిస్ట్,నారం సభకు స్వాగతం పలికారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి మౌళిక వసతుల కల్పన**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 42వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైయిన్, వాటర్ సప్లై పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి శనివారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 42వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ సాధారణ, టియుఎఫ్ఐడిసి నిధులు 92 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ సైడ్ డ్రైన్ లు, వాటర్ సప్లై పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రితుమ్మలనాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, భవిష్యత్తుకు అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి



చేస్తామని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, బెస్ట్ అవెలెబుల్ స్కూల్ విద్యార్థులు, ఫీజు రిఅంబర్స్ మెంట్ సమస్యలను మంత్రి వర్గ క్యాబినెట్ లో చర్చించామని, గత ప్రభుత్వం చేసిన బకాయిల వలన ఈ ప్రభుత్వం పెద్ద మొత్తంలో అప్పులు చెల్లించవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నిధులు విడుదల చేస్తారని అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, స్థానిక కార్పోరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరిరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పప్పు ధాన్యాల స్వావలంబన మిషన్ ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 11 (నేటి శుభోదయ): శనివారం రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ నిజామాబాద్ ఏరియా ఆఫీస్ ఆధ్వర్యంలో నవీపేట్ మండలం నవీపేట్ గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీచే ప్రారంభించబడిన ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన,పప్పు ధాన్యాల స్వవలంబన మిషన్ ప్రారంభం.వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పశు సంవర్ధక,మత్స్య,ఆహార ప్రాసెసింగ్ రంగానికి చెందిన 1100 పైగా ప్రాజెక్టుల ప్రారంభోత్సవం శంకుస్థాపనల గురించి రైతు సోదర సోదరీమణులకు విలువైన వ్యవసాయ ప్రాజెక్టులు అందించినటువంటి కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ పూసన్య ఢిల్లీలో ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమాన్ని నవీపేట్ లోని కిసాన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ లో రైతులకు ఈ కార్యక్రమాన్ని గురించి వివరించి చెప్పడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఆర్.సి.ఎఫ్. లిమిటెడ్ నిజామాబాద్ ఏరియా మార్కెటింగ్ ఆఫీసర్ సునీల్ కుమార్,ఏవో నవీన్ కుమార్,చైర్మన్ ఆర్ పృథ్వీరాజ్,సీఓ అనీష్ రాజ్,ఆఫీస్ సిబ్బంది గడీల చంద్రశేఖర్ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# “అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ పార్టీ”

**- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 11 (నేటి శుభోదయ): కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి పనులు ఎక్కడా కనిపించడం లేదని,అవినీతి మాత్రమే విస్తరిస్తోందని ఆయన అన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి దృష్టికి పలు సార్లు అంశాలు తీసుకువెళ్లినా,ప్రభుత్వం వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన తెలిపారు.ముఖ్యంగా బీజేపీ ఎమ్మెల్యేల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.“అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై వివక్ష కొనసాగితే ఇక మేము మౌనంగా ఉండబోమని,ప్రజలతో కలిసి రోడ్లపైకి వచ్చి నిరసన చేస్తాము,” అని ఆయన హెచ్చరించారు.శుక్రవారం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి,నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి నిధుల మంజూరు కోరుతూ వినతి పత్రం అందజేశామని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.అయితే ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే ఇక ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామని ఆయన తెలిపారు.



### రైతు సమస్యలపై ఆగ్రహం

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని,ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదల వల్ల పంటలు నాశనం అయినా ప్రభుత్వం ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదని ఆయన విమర్శించారు.“కాంగ్రెస్ రైతు పక్ష పార్టీ కాదు ం రైతు బక్ష పార్టీ” అని ఆయన వ్యాఖ్యానించారు.

### గృహనిర్మాణం - మౌలిక వసతులపై డిమాండ్

అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించాలని,గత 12 సంవత్సరాలుగా బీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. నిజామాబాద్ బస్టాండ్ శిథిలావస్థలో ఉందని,ప్రజలకు అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త బస్టాండ్ నిర్మాణం తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు.అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎం.ఆర్.ఐ యంత్రం,డాక్టర్ల కొరత నివారణ,అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

### కేంద్ర నిధుల దుర్వినియోగంపై వ్యాఖ్యలు

ఆర్‌ఓబీ పనులకు కేంద్రం నిధులు కేటాయించినప్పటికీ, బీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయకుండా పనులను నిలిపివేయడం వారి చేతకానితనానికి నిదర్శనమని ఆయన అన్నారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ సీనియర్ నాయకులు న్యాలం రాజు,బీజేపీ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, నాగరాజు తారక్ వేణు,భూపతి బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్స్ మాస్టర్ శంకర్,సాయివర్ధన్,బట్టు రాఘవేందర్,నిచ్చేంగ్ లతా కృష్ణ,పుట్ట వీరేందర్,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ సి ఏ ఆర్ క్రీడాలో ప్రధానమంత్రి ధన్ దాన్య కృషి యోజన

**సి ఆర్ ఐ డి ఏ డైరెక్టర్ డాక్టర్ వికె సింగ్ పాల్గొన్నారు.**

**జాతీయ పప్పు ధాన్యాల మిషన్ ప్రారంభోత్సవ వెబ్ కార్ట్.**

హైదరాబాద్ (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 11.: భారత ప్రధానమంత్రి, ప్రధానమంత్రి కృషి యోజన, జాతీయ పప్పు ధాన్యాల మిషన్ ఇతర ప్రధాన పథకాల, ప్రారంభోత్సవాన్ని ఐసిఏఆర్, సి ఆర్ ఐ డి ఏ ప్రత్యక్ష వెబ్ కాస్టింగ్ నిర్వహించింది. ఈ వెబ్ కాస్టింగ్ ఐ సి



ఏ ఆర్, సి ఆర్ ఐ డి ఏ సిబ్బంది ఆన్లైన్ ద్వారా కూడా హాజరయ్యారు ప్రధానమంత్రి సందేశాన్ని పాల్గొనే వారికి సమర్థవంతంగా తెలియజేశారు ఆన్లైన్ ఆఫ్ లైన్ మోడల్ లో మొత్తం 1229 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెబ్ కాస్టింగ్ కు ముందు సి ఆర్ ఐ డి ఏ డైరెక్టర్ డాక్టర్ వికె సింగ్ పాల్గొన్న వారికి స్వాగతించారు. పుప్ప ధాన్యాలలో ప్రధానమంత్రి యోజన మిషన్ ఫర్ ఆత్మనిర్భరత గురించి వివరించారు. ప్రధానమంత్రి దన్ధాన్య కృషి యోజన పథకం ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యతను ప్రోత్సహించడం నీటిపారుదల నిల్వలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి ధాన్య కృషి యోజన పీఎం డిడి కేవై భారత వ్యవసాయ దృశ్యాన్ని మార్చడానికి ఒక మైలురాయి చొరవ




అని, 100 వ్యవసాయ జిల్లాల్లో వృద్ధిని ప్రేరేపించడానికి ఇది రూపొందించబడిందని 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని గ్రామీణ ప్రాంతాల్లో తగినంత అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. ఆ తర్వాత ఐ



సి ఏఆర్ సి ఆర్ ఐ డి ఏ శాస్త్రవేత్తలు రవి సీజన్ పంట ప్రణాళిక గురించి తర్వాత నీటి నిర్వహణ పల్స్ మిషన్ గురించి వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచడం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యూఢిల్లీలోని పూసల లోని నేషనల్ అగ్రికల్చర్ సైన్స్ కాంప్లెక్స్లో పీఎం దన్ ధాన్య కృషి యోజన పప్పు ధాన్యాల లో స్వలంబన మిషన్ అనే రెండు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించడంతో భారతదేశ వ్యవసాయ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పశు సంరక్షణ మత్స్య ఆహార ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించిన 1,100 కు పైగా ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు మొత్తం రూ 42,000 కోట్లకు పైగా విలువైనవి దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులకు శ్రేయ స్సు యొక్క కొత్త శకానికి నాంది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవసాయ రంగానికి అత్యుత్తమ కృషి చేసిన రైతులను, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏపీవోలు సహకార సంఘాలను సత్కరించారు. తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు రాబోయే సంవత్సరాల్లో భారతదేశ ఆర భద్రతను బలోపేతం చేయడమే కాకుండా పప్పు ధాన్యాల ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపిస్తాయని రైతులను శక్తివంతం చేయడం స్థిరమైన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను నిర్మించడం పట్ల ప్రభుత్వ నిబద్ధతను బలోపేతం చేస్తాయని అన్నారు.

## ‘పిల్లల్లో రక్తహీనత తగ్గించడానికి, ఇమ్యూనిటీ పెంచడానికి చికెన్ వంటి ఆహారం తగ్గించి, వెజిటేబుల్స్ ఎక్కువగా తీసుకుకొలి’

**ఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో కోరుకొండ జిల్లా పరిషత్ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సులో..**

**ఐసిడిఎస్ సిడిపిఓ డి.సంధ్యారాణి**





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వారి ఎదుగుదల పై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిడిపిఓ డి సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె విద్యార్థిని విద్యార్థులకు మినిస్టర్ ఐజిని ఎలా పెంపొందించుకోవాలి, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అన్న విషయాలపై, అలాగే (రీ ప్రొడక్టివ్ సిస్టం) పిల్లల్ని ఏ విధంగా కనాలి, బిడ్డకు బిడ్డకు ఎన్ని సంవత్సరాలు దూరం ఉండాలి, సైకిల్ ఫాలో అయ్యి ప్రెగ్నెన్సీని ఎలా ఆపుకోవచ్చు, పిల్లల్లో రక్తహీనత ఎలా అరికట్టవచ్చు అనే విషయాలపై, జెండర్ ఈక్వాలిటీ పై, ఎడ్యుకేషన్ కెరీర్ గైడెన్స్ పైన, ఫైనాన్షి లెట్రసీ, లీడర్షిప్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్ పైన నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలోని పాఠశాలల్లోనూ ఐసిడిఎస్ సిబ్బంది హెల్త్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామస్థాయిలో అంగన్వాడి కార్యకర్తల ద్వారా గ్రామస్తులకు, యువతకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పిల్లల్లో రక్తహీనత తగ్గించడానికి, ఇమ్యూనిటీ పెంచడానికి చికెన్ వంటి ఆహారం తగ్గించి, వాటికి బదులు వెజిటేబుల్స్ ఎక్కువగాతీసుకున్నట్లయితే యువతీ యువకుల్లో శక్తినిపెంపొందించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.







## గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం వల్ల వ్యక్తి చనిపోయాడు



నేటి శుభోదయ: ఈ రోజు ఉదయం ఒక వ్యక్తి యాక్సిడెంట్ అయి చనిపోయాడని సమాచారం వచ్చింది. ఆ సమాచారం మేరకు యాక్సిడెంట్ జరిగిన ప్రదేశానికి బాపట్ల టౌన్ పోలీస్ వారు వెళ్లి విచారించగా, ఆ యాక్సిడెంట్ ఎన్‌హెచ్ 216 మీద బాపట్ల లోని మచ్చవారిపాలెం అండర్‌పాస్ పైన జరిగింది. ఈ యాక్సిడెంట్ లో ఒక మగ వ్యక్తి సైకిల్ పై వస్తున్నట్లు,గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం వల్ల తలకి తగిలిన గాయాల వల్ల చనిపోవడం జరిగింది . ఇతని వయసు సుమారుగా 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలు మధ్యలో ఉంటుంది. ఈ చనిపోయిన వ్యక్తి ఎవరనేది ఆచూకీ తెలియ రాలేదు. కావున ఈ చనిపోయిన వ్యక్తికి సంబంధించి ఎవరైనా ఆచూకీ తెలిసిన యెడల బాపట్ల టౌన్ పోలీస్ వారిని సంప్రదించగలరు ఇట్లు 9440796171, 9700604530

## సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయ కమిటీకి 5000 రూపాయలు విరాళం అందజేసిన..

**వైసిపి నరసాపురం పార్లమెంటరీ పరిశీలికులు ముదునూ మురళి రాజు**




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): విజయదశమి పురస్కరించుకుని సత్తెమ్మ తల్లి అమ్మవారు ఆలయం వద్ద అన్న సమారాధనలు భక్తులకు, పేదలకు అక్షయపాత్రగా ఉంటున్నాయని ప్రత్తిపాడు నియోజకవర్గ నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి రాజు అన్నారు. శనివారం జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన అన్న సమారాధనకు ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు మురళి రాజు హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అమ్మవారి ఆలయాల్లో నిర్వహిస్తున్న అన్న సమారాధనలతో గ్రామాల్లో శాంతి నెలకొంటుందని అలాగే అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ వారికి ఐదు వేల రూపాయలు విరాళం మురళి రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు



## ఓటర్లు జాబితా అవకతవకలు పై కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు



కాకినాడజిల్లా,ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలా మారిందని కేంద్ర మాజీ మంత్రి ఎం ఎం పల్లంరాజు అన్నారు. ఓటర్ల జాబితా పై దేశవ్యాప్తంగా జరుగుతున్న అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం ప్రత్తిపాడు అంబేద్కర్ కళామందిర్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్, పీసీసీ మెంబర్ ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ప్రధాన రహదారి గుండా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లంరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా సెప్టెంబరు 15 నుండి అక్టోబర్ 15 వరకు దేశవ్యాప్తంగా



కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి మద్దతు తెలిపి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎన్నికల కమిషన్ ఫోటోలతో స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎన్నికల ముందు ఓటర్ల జాబితాలో మార్పు, చేర్పులు సంబంధించిన వివరాలు బహిరంగపరచాలన్నారు. తొలగించిన ఓట్లలో తప్పులు దొర్లితే సమస్య పరిష్కారానికి ఫిర్యాదుల వ్యవస్థ అందుబాటులో ఉండాలన్నారు. ఎన్నికలకు చివరి నిమిషంలో ఓట్ల తొలగింపు, చేర్పులను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానంద రావు, కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ మల్లిపూడి శ్రీ రామచంద్ర మూర్తి, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి నీరుకొండ సత్యనారాయణ, జిల్లా నాయకులు కొప్పన కోటేశ్వరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మొయ్యటి సూర్య ప్రకాష్ రావు, ఉమ్మిడి సురేష్, కొల్లు వీర గణేష్, దాసర సత్తిబాబు, కందిమల్ల శామ్యూల్, చక్రం తదితరులు పాల్గొన్నారు

## మళ్లీ పులి భయం..భయం



ఆసిఫాబాద్ అక్టోబర్ 11 నేటి శుభోదయ బ్యూరో: ఆసిఫాబాద్ జిల్లా జిల్లాలో మళ్లీ బెబ్బులి బయం మొదలైంది. గత కొన్ని రోజులుగా స్తబ్దుగా ఉన్న జిల్లాలో మళ్లీ పులి కదలికలు మొదలు కావడంతో సరిహద్దు గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గత కొన్ని రోజులుగా పులి కదలికలు లేకపోవడంతో ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ప్రజలు మళ్లీ పులి కదలికల వల్ల ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. జిల్లాలోని సిర్పూర్ కాగజ్నగర్ నియోజకవర్గం పరిధిలోని పెంచికల్ పేట మండలంలోని జిల్లెడ, మొర్లిగూడ గ్రామాల పరిసర ప్రాంతాలలో ఇటీవల పులి కదలికలు కనిపించాయి. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో తల్లి, పిల్ల పులులు ఆ సంచరిస్తున్నాయని సరిహద్దు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పంట పొలాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగాబి వెళ్లకూడదని, పొలాల్లో గమనిస్తూ పనులు చేసుకోవాలని అటవి శాఖా అధికారులు పేర్కొంటున్నారు. ఐతే పులులు ఉంటేనే అభయారణ్యాలు సస్యశ్యామలంగా ఉంటాయని ప్రకృతి ప్రేమికులు భావిస్తూ ఉంటారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో తాజాగా



సంచరిస్తున్న బెబ్బులి కొత్తది అని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. గత కొన్నేళ్ల నుండి కాగజ్నగర్ అటవీ డివిజన్ పరిధిలో పులులు సంచరిస్తున్నాయి. గతంలో వేటగాళ్ల ఉచ్చుకు 2024 ఏడాదిలో కాగజ్నగర్ మండలంలోని రింగా రేట్ అటవీ ప్రాంతంలో ఎస్ 9, కె 15 అనే రెండు ఆడ పులులు మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకోవడం రాష్ట్రంలో కలకలం రేపింది. అంతేకాకుండా పెంచికల్ పేట మండలంలో నివాసం ఏర్పరచుకొని ఉంటున్న కె 8 ఆడ పులి సైతం ఇదే ఏడాది మే నెలలో వేటగాళ్ల ఉచ్చుకు బలి కావడం కలకలం రేపింది. ఇదిఇలాఉండగా తాజాగా మహారాష్ట్ర నుండి కాగజ్ నగర్ అటవీ పరిధిలోకి బెబ్బులి ప్రవేశించింది. బెబ్బులి జిల్లాలోకి ప్రవేశించడంతో దాని పాదముద్రలను సేకరించి అటవీశాఖ అధికారులు పులిగానే నిర్ధారించారు. కొత్తగా జిల్లాలోకి ప్రవేశించిన బెబ్బులిని దాన్ని కాపాడుకునేందుకు, ఎప్పటికప్పుడు దాని కదలికలు తెలుసుకునేందుకు అటవీశాఖ అధికారులు ట్రాప్ కెమెరాలను సైతం ఏర్పాటు చేశారు.

## కుమ్మరి కులవృత్తి దారులకు సంక్షేమ ఫలాలు అందజేసేందుకు కృషి...

### శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పేరేపి ఈశ్వర్



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు,(నేటి శుభోదయ) రాష్ట్రంలోని కుమ్మరి శాలివాహన చేతివృత్తిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేసేందుకు సాయి శక్తుల కృషి చేస్తామని ఏపీ కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ప్రేరేపి ఈశ్వర్ చెప్పారు. కాకినాడ జిల్లా పర్యటనకు తొలిసారిగా శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహానికి విచ్చేసిన చైర్మన్కు, కార్పొరేషన్ డైరెక్టర్ భీమా వత్తుల సత్యనారాయణ, కాకినాడ కుమ్మరి శాలివాహన సంఘ అధ్యక్షుడు పసలపూడి ప్రసాద్ రావు కార్యదర్శి దాలిపర్తి శ్రీనివాసరావు లతోపాటు సంఘ పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం బోర్డ్ క్లబ్ వద్ద గల శాలివాహనుల ఆడపడుచు కవయిత్రి మొల్లమాంబ విగ్రహానికి ఈశ్వర్ పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తిపై ఆధారపడి జీవించే సామాజిక వర్గీయులకు వృత్తి పనిముట్లు పరికరాలు మట్టి మంజూరుకు కృషి చేస్తామన్నారు. 50 ఏళ్లు నిండిన వారికి సామాజిక భద్రత పింఛన్, ప్రతి జిల్లాలో కుమ్మరి శాలివాహన భవనం ఏర్పాటు వంటి అంశాలను ఎప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అనంతరం సామర్లకోట పెద్దాపురం జగ్గంపేట నీలాద్రి రావు పేట ఇలలోని కుమ్మరి శాలివాహన వృత్తిదారుల అను కలుసుకొని వారి సమస్యలను కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ప్రకాష్ రావు విశ్వనాథం దుర్గాప్రసాద్ న్యాయవాది చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## నారా భువనేశ్వరి సేవలు తెలుగు జాతికి ఆదర్శం..!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్ 11(నేటి శుభోదయ): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రెండు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలు తెలుగు జాతికి ఆదర్శమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో మీడియాకు వెల్లడించారు. ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ట్రస్టీగా విస్తారమైనా.., అప్రతిహతమైన ప్రజా సేవలు అందించినందుకు గానూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ డిస్టింగ్విష్ట్ ఫెలోషిప్ అవార్డ్-2025కు నారా భువనేశ్వరి ఎంపికకావడం ఆడపడుచులకు ఎంతో గర్వకారణమన్నారు. దేశ వ్యాప్తంగా విశిష్ట వ్యక్తులకు మాత్రమే అందించే ఈ అవార్డుకు ఎంపికకావడం గౌరవప్రదమన్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించిన సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి శుభాకాంక్షలు తెలియజేశారు.




## రాష్ట్రంలో మొట్టమొదటిసారి సైబర్ నేరాల మీద ప్రివెంటివ్ డిటెన్షన్ (పి.డి) యాక్ట్ కేసు నమోదు

### నిజామాబాద్ లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎవ్వరయిన తమ పద్ధతులను మార్చుకోవాలి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.యస్., వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 11 (నేటి శుభోదయ): తరుచు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, దొంగతనాలకు పాల్పడుతూ,ప్రజలలో తరచు భయాందోళలను కలిగించే వారిపై సాధారణంగా చట్ట ప్రకారం చర్యతీసికోవడం జరుగుతుంది.వారు మరోకసారి అటువంటి నేర ప్రవృత్తికి పాల్పడకుండా కేసులు వేసి కోర్టుల ద్వారా శిక్షించడం జరుగుతుంది. అయినప్పటికీ కొంత మంది తమ ప్రవృత్తిని మార్చుకోకుండా తిరిగి అదే తరహ నేరాలకు పాల్పడుతూ సమాజానికి ఒక చీడపురుగులా మారతారు.ఇటువంటి నేరస్థులు భయట ఉంటే సమాజానికి నష్టం జరుగుతుంది.అందుకే వీరిని కొంతకాలం పాటు బయటకి రాకుండా నిరోధించడానికి " ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని " ఉపయోగించడం జరుగుతుంది.ఈ చట్టం క్రింద గత,తరచు నేరాలకు పాల్పడే వారిని నిర్ణీత సంఖ్యలో నేరాలు చేసి సమాజానికి ప్రమాదకరంగా పరిణమించిన వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారి రిపోర్టు మేరకు పోలీస్ కమీషనర్" ప్రివెంటివ్ డిటెన్షన్" ఉత్తర్వులను జారీచేస్తారు.ఈ ప్రక్రియలో భాగంగా తరుచు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తు,దొంగతనాలకు పాల్పడుతు ప్రజలలో తరుచు బయాందోళనకు కలిగిస్తున్న వారు కానీ,ఈ మద్య కాలంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని కొంత మంది నిరుద్యోగ యువతకు కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తాము అని నమ్మబలికి లావోస్,థాయిలాండ్ దేశాలకు పంపించి అక్కడ సైబర్ నేరాలకు పాల్పడేలా బలవంతం చేస్తున్న వ్యక్తిని నిజామాబాద్ పోలీసులు అరెస్టు చేశారు.ప్రస్తుతం పోలీసుల సమాచారం ప్రకారం సైబర్ నేరాలు చేయిస్తున్న నిందితుడు యువతకు మంచి ఉద్యోగాలు,అధిక వేతనాలు ఇస్తామని చెప్పి వారిని లావోస్, థాయిలాండ్ దేశాలకు పంపించేవాడు.అక్కడకు వెళ్లిన తర్వాత వారి



పాస్పోర్టులు స్వాధీనం చేసుకుని చట్ట విరుద్దమైన సైబర్ మోసాలకు బలవంతంగా పని చేయిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన కోలనాటి నాగశివ తండ్రి పేరు సత్యనారాయణ రాజు కోలనాటి,వయస్సు 36 సం,ప్రస్తుతం ఇంటి నెంబర్ 6-264/3/4/6/ఎ,వెంకటేశ్వరకాలనీ,సుచిత్ర,జీడిమెట్ల,తెలంగాణ,ఇతనిపై పలువురు బాధితుల నుంచి ఫిర్యాదులు రాగా 4 కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ గ్యాంగ్ అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తోందని,ఇందుకు గాను ప్రధాన సూత్రదారుడైన కోలనాటి నాగశివ పై తేది:13-9-2025 నాడు,పి.డి యాక్ట్ -1986 తెలంగాణ (ప్రివెన్షన్ డిటెన్షన్) ను ప్రయోగించి ఇతనిని చెంచల్ గూడా జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.అదే విధంగా నిజామాబాద్ జిల్లా నుండి జారీ చేసిన ప్రివెన్షన్ డిటెన్షన్ (పి.డి) ఆర్డర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కన్ఫర్మేషన్ చేస్తుంది అని తెలియజేయడం జరిగింది.కాబట్టి సమాజంలో మట్కా,గుట్కా,గ్యాంబ్లింగ్,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎవ్వరయిన తమ పద్ధతులను మార్చుకోవాలని, ఎవ్వరూకూడా చట్టానికి విరుద్ధముగా వ్యవహరించరాదని ఆ విధంగా చట్టానికి విరుద్ధముగా వ్యవహారించే వారి సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వగలరు.సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచబడును.ప్రస్తుతానికి నిజామాబాద్, ఆర్మూర్,బోధన్ డివిజన్ పరిధిలలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో నేరస్థుల వివరాలను వెలికితీయాలని అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., సమాజంలోని ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని,సమాజ శాంతికి భంగం కలిగించే వారిపైన" నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినాము,అట్టి వారిపై పి.డియాక్టు చట్టం క్రిందికి తీసుకురావడం జరుగుతుందని హెచ్చరించారు.

## ప్రతి రూపాయి ప్రజల అవసరాలకు వినియోగించాల్లన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం:యాగంటి

మాచర్ల ఆర్సి ఇంచార్జ్ అక్టోబర్ 11:(నేటి శుభోదయ): టీడీపీ కూటమి నాయకులు ఏర్పాటు చేసిన సూపర్ జి ఎస్ టి -సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు హాజరై, ప్రజలకు జి ఎస్ టి సేవల ప్రాధాన్యతను వివరించారు... ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ!! ప్రతి రూపాయి ఆదాయాన్ని ప్రజల అవసరాలకు వినియోగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం జి ఎస్ టి ద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని ప్రజల సంక్షేమానికి మలచడమే కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని మాచర్ల పట్టణం నందు వ్యాపార సంస్థలను సందర్శించి జీఎస్టీ రేట్లు తగ్గించి అమ్ముతున్నారా లేదా అని వ్యాపారస్తుల నుంచి అడిగి తెలుసుకున్నారు... ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందచేసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వివరించారు.... అలాగే జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ, భారతీయ బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే



జరిగిందన్నారు. జిఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 10000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ లాభం కలిగిస్తాయి అని అన్నారు...అలాగే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో, అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు. అలాగే జీఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఏవైతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జీఎస్టీ తీసివేయడం గారూ,అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరూ కూడా హర్షిస్తా ఉన్నారని అని వెల్లడించారు..

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో

మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు.అలాగే జిఎస్టీలో తీసుకువచ్చిన నూతన సంస్కరణల వల్ల సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు... పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు.. ఇవాళ జీఎస్టీ తగ్గింపు సంస్కరణలలో ఏ విధమైన మార్పులు తీసుకువస్తున్నాయో దేశ ప్రజానికానికి అందరికీ తెలియజేస్తూన్నాను.ముఖ్యంగా క్యాన్సర్ కు ఉపయోగించే ఔషధాలను ,ఇతర వైద్య సేవలు గాని వాటన్ని%శీ%టికీ సంబంధించి 18% ఉన్న జీఎస్టీను జీరో % కు తగ్గించడం ద్వారా పెద్ద ఎత్తున రోగులకు ఉపశమనం కలిగించే చర్యలను నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇవాళ కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది.అదేవిధంగా అనేక రకమైన మెడికల్ కిట్స్ ఉన్నాయి ఆ మెడికల్ కిట్స్ అన్నింటిపై 12% ఉన్న జీఎస్టీని 5% మరియు జీరో % తీసుకురావడం ద్వారా పెద్ద ఎత్తున ఇవాళ ఉపయోగకరంగా ఉండేలా చేయడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి ఏదైతే భారతదేశం వ్యవసాయం ప్రాధాన్యత కలిగిన దేశం.ముందు దానికి ముఖ్యంగా వ్యవసాయానికి సంబంధించి ఏదైతే పనిముట్లు గాని, ఇతర వాటికి వాడతా ఉన్నామో దానికి సంబంధించిన జిఎస్టిని 18% నుంచి 5 % కు తీసుకురావడం జరిగింది.... ముఖ్యంగా హెూం అప్లికేషన్స్ మీద గాని, ప్రొడక్ట్స్ మీద గాని, మెడిసిన్స్ మీద గాని, టూ వీలర్స్,ఫోర్ వీలర్స్ పైన గానీ, అదే విధంగా అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ పైన గాని పెద్ద ఎత్తున సేవింగ్స్ రావడం జరిగింది.దసరా గత సంవత్సరం కన్న 40 శాతం అమ్మకాలు పెరిగయని ఈ జి ఎస్ టి తగ్గడం వల్ల కొనుగోలు శాతం పెరిగిందని దీనివలన ఆర్థికంగా కేంద్ర ప్రభుత్వంకి కానీ, రాష్ట్ర ప్రభుతం మీద భారం తగ్గింది. వినియోగదరుల మీద భారం పడకుండా చేయడం జరుగుతుంది అని వెల్లడించారు.. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్, పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిక్క కొండలు, బొట్టు కోటేశ్వరరావు, బండ్ల బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ సంతోష్ గారు, దేవర శెట్టి బ్రాహ్మం, షేక్ మస్తావాలి, ఈశ్వరయ్య, రఫీ,స్వామి,కృష్ణ, చెంచయ్య, తదుపరులు పాల్గొన్నారు....

## జిల్లాల పీసీసీ కోఆర్డినేటర్ గా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి నియామకం



రాజేంద్రనగర్,అక్టోబర్11(నేటి శుభోదయ):కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు నాపై నమ్మకంతో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాకు ములుగు,జయశంకర్ భూపాలపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు పీసీసీ కోఆర్డినేటర్ గా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డినీ నియమానికి అభ్యర్థించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి,నా యూత్ కాంగ్రెస్ మిత్రులకు హృదయపూర్వక అభినందనలు ములుగు,జయశంకర్ భూపాలపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పీసీసీ కోఆర్డినేటర్,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్ రెడ్డి తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..మీరు అప్పగించిన బాధ్యతను,మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని,నా కొత్త బాధ్యతల్లో కూడా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ ఆలోచనలను,ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లో బలంగా చాటి చెప్తున్నాననీ ములుగు,జయశంకర్ భూపాలపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పీసీసీ కోఆర్డినేటర్,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్ రెడ్డి తెలిపారు.

## గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా సాయి గణేష్..



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘం కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా ఎం వి రమణ నియమింపబడ్డారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామ వ్యవసాయ సహాయకులు కె.సాయి గణేష్ ను నియమించారు. ఈ ఈ సందర్భంగా 42 మంది సభ్యులతో ఏర్పడిన నూతన గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘాన్ని పలువురు అభినందించారు



## నేడే ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణకు పరిటాల శ్రీరామ్ రాక..

### బొబ్బిల్లంక నుంచి భారీ ర్యాలీతో స్వాగతం ఏర్పాట్లు..

### 'రుడా' చైర్మన్, టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): రాజానగరం నియోజకవర్గ సీతానగరం మండలం ముని కూడలి గ్రామానికి ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నేత పరిటాల శ్రీరామ్ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా కోరుకొండ మండలం బూరుగుపూడి గెట్ వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ వాటి వివరాలు తెలియజేశారు. ఆదివారం మధ్యాహ్నం టిడిపి యువ నేత పరిటాల శ్రీరామ్ సీతానగరం మండలంలో పర్యటించనున్నట్లు తెలియజేశారు. ముని కొడవలి గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. భారీ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బొబ్బిలి లంక నుండి మునికూడలి వరకు భారీ బైక్ ర్యాలీగా శ్రీరామ్ కి ఘన స్వాగతం పలుకుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొంటారని వెంకటరమణ చౌదరి తెలియజేశారు.



# ముచ్చటగా మూడోసారి పీవీ సింధు

భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ... బ్యాడ్మింటన్ ప్రపంచ సమాఖ్య అథ్లెట్స్ కమిషన్‌లో మూడోసారి చోటు దక్కించుకుంది. 2025 నుంచి 2029 నవంబర్ వరకుగానూ బీడబ్ల్యూఎఫ్ శుక్రవారం సభ్యుల పేర్లను వెల్లడించింది. సింధు 2017 నుంచి కమిషన్‌లో కొనసాగుతోంది. ఇక 2020 బీడబ్ల్యూఎఫ్ సమగ్రత అంబాసిడర్‌గానూ ఉంది. తాజాగా అన్ సె యంగ్ (కొరియా), దోహా హానీ (ఈజిప్ట్), జియా యి ఫ్యాన్ (చైనా), డెబోరా జిల్లే (నెదర్లాండ్స్)తో కలిసి సింధు అథ్లెట్స్ కమిషన్‌కు ఎంపికైంది. ఎలాంటి పోటీ లేకపోవడంతో వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.





## ప్రతి నిర్ణయ ప్రభావం వారిపైనే

'బీడబ్ల్యూఎఫ్‌నకు అథ్లెట్లే కీలకం. మేం తీసుకునే ప్రతి నిర్ణయ ప్రభావం వారిపైనే పడుతుంది. బీడబ్ల్యూఎఫ్ అథ్లెట్స్ కమిషన్... ప్రపంచ బ్యాడ్మింటన్ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు దోహదపడుతుంది. కొత్త సభ్యులకు శుభాకాంక్షలు. వీరి చేరికతో కమిషన్ మరింత బలోపేతం అవుతుంది. మనందరం కలిసి బ్యాడ్మింటన్‌ను ప్రపంచంలోని ప్రముఖ క్రీడల్లో ఒకటిగా నిలిపేందుకు కృషి చేయాలి. భవిష్యత్తు కార్యచరణ రూపొందించడంలో వారి సహకారాన్ని ఆశిస్తున్నాము' అని బీడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు ఖున్‌యింగ్ పటామా లీస్వాడ్రకుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెట్స్ కమిషన్ బీడబ్ల్యూఎఫ్ కౌన్సిల్‌కు సంప్రదింపుల సంస్థగా పనిచేస్తుంది. టోర్నమెంట్‌ల నియమ నిబంధనలు, అథ్లెట్ల సంక్షేమం, అంతర్జాతీయ సర్క్యూట్‌లో ఎదురయ్యే సవాళ్లు ఇలా పలు కీలక అంశాలపై కమిషన్ సూచనలు చేయనుంది. ప్రస్తుతం కమిషన్‌లో ఐదుగురు సభ్యులు ఉండగా... కో అప్షన్ మెంబర్‌ను ఎంపిక చేయడం ద్వారా ఆ సంఖ్యను ఆరుకు పెంపొందించుకునే అవకాశం బీడబ్ల్యూఎఫ్‌నకు ఉంది. కొత్తగా ఏర్పడిన కమిషన్... త్వరలో చైర్మన్‌ను ఎన్నిక చేసుకోనుంది.

## భారత జట్టులో శ్రీజ, స్నేహిత్

భువనేశ్వర్: ఆసియా టేబుల్ టెన్నిస్ (టీటీ) టీమ్ చాంపియన్‌షిప్ పోటీలకు రంగం సిద్ధమైంది. శనివారం నుంచి ఈ నెల 15 వరకు భువనేశ్వర్ వేదికగా జరగనున్న ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ ప్లేయర్లు ఆకుల శ్రీజ, సురావజ్జుల స్నేహిత్ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరితో పాటు స్టార్ ప్లేయర్లు మనికా బత్రా, దియా చిటాలే, స్వస్తిక ఘోష్, మానవ్ ఠక్కర్ జాతీయ జట్టు తరఫున బరిలోకి దిగనున్నారు. అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య, ఆసియా టేబుల్ టెన్నిస్ యూనియన్, భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య సంయుక్తంగా ఈ టోర్నీ నిర్వహిస్తున్నాయి. చైనా, జపాన్, కొరియా, చైనీస్ తైపీ, బంగ్లాదేశ్ సహా మొత్తం 22 దేశాలకు చెందిన 500 మందికి పైగా ప్లేయర్లు ఇందులో పాల్గొంటున్నారు. ఇప్పటికే భారత్‌కు చేరుకున్న పలువురు అంతర్జాతీయ స్టార్‌లు ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యారు. ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన జట్టు 2026లో లండన్ వేదికగా జరగనున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ టీమ్ చాంపియన్‌షిప్‌నకు అర్హత సాధించనుంది.

భారత జట్టు: మహిళల విభాగం: ఆకుల శ్రీజ, మనిక బత్రా, దియా చిటాలే, యశస్విని, స్వస్తిక ఘోష్.

పురుషుల విభాగం: మానవ్ ఠక్కర్, మనుశ్ షా, స్నేహిత్, అంకుర్ భట్టాచార్య, పాయస్ జైన్.

# ఉన్నత విద్యలోనూ ఏఐ

## అనుమతిస్తున్న 60% విద్యాసంస్థలు

## బోధనాంశాల అభివృద్ధికి వినియోగం

## ఈవై-పార్థనాన్-ఫిక్కీ నివేదికలో వెల్లడి



స్పెషల్ డెస్క్: ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్న కృత్రిమ మేధ(ఏఐ) తాజాగా విద్యార్థుల చదువుల్లోనూ భాగమైంది. దేశంలోని 60 శాతంపైగా ఉన్నత విద్యాసంస్థలు ఏఐ సాధనాలను ఉపయోగించడానికి విద్యార్థులకు అనుమతిస్తున్నట్లు ఈవై-పార్థనాన్-ఫిక్కీ తాజా నివేదిక వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం లెర్నింగ్ మెటీరి యల్స్‌ను (బోధనాంశాలు) అభివృద్ధి చేయడానికి జనరేటివ్ ఏఐని ఇప్పటికే 53 శాతం విద్యాసంస్థలు ఉపయోగించడం ప్రారంభించాయి. దేశవ్యాప్తంగా 30 ఉన్నత విద్యాసంస్థలపై చేపట్టిన సర్వే ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. ఇందులో విశ్వవిద్యాలయాలు, కళాశాలలు బోధన, పరిపా లనలో ఏఐను ఎలా స్వీకరిస్తున్నాయో వివరించింది. 40 శాతం ఉన్నత విద్యాసంస్థలు ఏఐ-ఆధారిత ట్యూటరింగ్ సిస్టమ్స్, చాట్‌బాట్స్‌ను ఉపయోగిస్తుండగా 39 శాతం సంస్థలు అడాప్టివ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌ను వినియోగిస్తున్నాయి. అలాగే 38 శాతం కాలేజీలు ఆటోమేటెడ్ గ్రేడింగ్ కోసం ఏఐని ఉపయోగిస్తున్నాయని అధ్యయనం తెలిపింది. అయితే ప్రభుత్వాల విధివిధానాల మార్గనిర్దేశంలో ఏఐ వినియోగం జరగాలని నివేదిక సూచించింది.

### అన్ని విభాగాలలో ఏఐ..

ఉన్నత విద్యారంగంలోని అన్ని రకాల కోర్సుల్లో ఏఐ అక్షరాస్యతను పెంపొందించాలని నివేదిక ప్రతిపాదించింది. విద్యార్థులంతా ఏఐ భావనలు, నీతి, అప్లికేషన్స్‌పై ప్రాథ మిక అవగాహనను అలవర్చుకోవాలని సూచించింది. ఇందులో డిజిటల్ నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన, డేటా వినియోగం తదితర అంశాలపై నైతిక అవగాహన కల్పించాలని నివేదిక వివరించింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) ప్రోగ్రామ్స్‌లో మెషీన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, రోబోటిక్స్ వంటి అధునాతన కంటెంట్‌ను ప్రధాన పాఠ్యాంశాల్లో ప్రవేశపెట్టడం ముఖ్యమని నివేదిక అభిప్రాయపడింది. భారతీయ గ్రాడ్యుయేట్లను కేవలం ఏఐ వినియోగదారులుగానే కాకుండా ఏఐ సృష్టికర్తలు, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నివేదిక సూచించింది.

### శిక్షణ, మౌలిక వసతులకు..

విద్యార్థుల్లో ఏఐపట్ల ఉత్సాహం అధికంగా ఉన్న ప్పటికీ ఏఐ బోధకులు ఆ స్థాయిలో లేకపోవడం సవాల్‌గా మారిందని నివేదిక పేర్కొంది. అధ్యాపకులను సన్నద్ధం చేయడం, డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం తక్షణ అవసరాలని పేర్కొంది. ఏఐ స్వీకరణను సమర్థంగా తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి విద్యాసంస్థలు అధ్యాపకులకు శిక్షణ, మౌలికవసతుల మెరుగుదల కోసం పెట్టుబడి పెట్టాలని సిఫార్సు చేసింది. ఈ అంశాలు కార్యరూపం దాలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత విజ్ఞానం, ఆవిష్కరణల్లో భారత్ ముందంజలో ఉంటుందని నివేదిక వివరించింది. ఉన్నత విద్యాసంస్థలు ఏఐ%-%ఆధారిత కార్యకలాపాల వైపు ముందుకు సాగుతున్నప్పటికీ ఆవిష్కరణలు, సమగ్రత మధ్య సమతూకం పాటించడం సవాలేనని అధ్యయన నివేదిక అభిప్రాయపడింది.

# గుజరాత్ జెయింట్స్‌పై ఘనవిజయం

# ప్లే ఆఫ్స్‌కు దబంగ్ ఢిల్లీ

చెన్నై: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌లో అదరగొడుతున్న దబంగ్ ఢిల్లీ 'ప్లే ఆఫ్స్' బెర్త్‌ను ఖరారు చేసుకుంది. తద్వారా తాజా సీజన్‌లో ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా నిలిచింది. సీజన్ ఆరంభం నుంచి తిరుగులేని ప్రదర్శన కనబరుస్తున్న దబంగ్ ఢిల్లీ శుక్రవారం జరిగిన పోరులో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. రెయిడర్లు రాణించడంతో దబంగ్ ఢిల్లీ 39-33 పాయింట్ల తేడాతో గుజరాత్‌పై గెలుపొందింది. దబంగ్ ఢిల్లీ తరఫున అక్షిత్ ధుల్ 12 పాయింట్లతో సత్తా చాటాడు. గుజరాత్ జెయింట్స్ తరఫున హిమాన్షు 11 పాయింట్లు సాధించాడు. అశు మలిక్ గైర్హాజరీలో అక్షిత్ సూపర్ రెయిడ్‌లతో చెలరేగడంతో ఢిల్లీ విజయం ఖాయమైంది. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో ఢిల్లీ 23 రెయిడ్ పాయింట్లు సాధిస్తే... జెయింట్స్ 16కే పరిమితమైంది. ట్యాక్లింగ్‌లో గుజరాత్ 15 పాయింట్లు ఖాతాలో వేసుకోగా... ఢిల్లీ 10 పాయింట్లు సాధించింది. తాజా సీజన్‌లో 14 మ్యాచ్‌లాడిన ఢిల్లీ 12 విజయాలు, 2 పరాజయాలతో 24 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక 'టాప్'లో నిలిచింది. శనివారం నుంచి పీకేఎల్ పోటీలు ఢిల్లీ వేదికగా జరగనుండగా... సొంతగడ్డపై అడుగుపెట్టకముందే ఢిల్లీ జట్టు 'ప్లే ఆఫ్స్' బెర్తు ఖరారు చేసుకుంది.



గుజరాత్ జెయింట్స్ 13 మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 9 పరాజయాలతో 8 పాయింట్లు సాధించి పట్టిక పదో స్థానంలో కొనసాగుతోంది. మరోమ్యాచ్‌లో యు ముంబా 48-29 పాయింట్ల తేడాతో బెంగాల్ వారియర్స్‌పై నెగ్గింది. యు ముంబా తరఫున సందీప్ కుమార్ 13, అజిత్ చవాన్ 12 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. బెంగాల్ వారియర్స్ తరఫున దేవాంక్ 14 పాయింట్లతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. ఈ విజయంతో యు ముంబా పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి ఎగబాకగా... బెంగాల్ వారియర్స్ 9వ స్థానంలో ఉంది. లీగ్‌లో భాగంగా శనివారం బెంగళూరు బుల్స్‌తో జైపూర్ పింక్ పాంథర్స్, తమిళ్ తలైవాస్‌తో పుణేరి పల్టన్ తలపడనున్నాయి.

# రక్షించిన రహీమ్ అలీ

సింగపూర్: ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఎఫ్‌సీ) ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో భారత ఫుట్‌బాల్ జట్టు ఆశలు సజీవంగా ఉంచుకుంది. మూడో రౌండ్‌లో భాగంగా గ్రూప్ 'సి'లో పటిష్ట సింగపూర్‌తో మ్యాచ్‌ను భారత్ 'డ్రా' చేసుకుంది. గురువారం సింగపూర్‌తో జరిగిన పోరును భారత్ 1-1 గోల్స్‌తో 'డ్రా'గా ముగించింది. భారత్ తరఫున రహీమ్ అలీ (90వ నిమిషంలో) అద్భుత గోల్ సాధించగా... సింగపూర్ తరఫున ఇఖ్‌సాన్ ఫండీ (45o1వ నిమిషంలో) ఓ గోల్ చేశాడు. కేవలం పది మంది ఆటగాళ్లతోనే ద్వితీయార్ధం మొత్తం పోరాడిన భారత్... ప్రత్యర్థిని నిలువరించడం విశేషం. ఖాలిద్ జమీల్ శిక్షణలోని భారత జట్టు... గొప్ప పోరాట పటిమ కనబర్చింది. మ్యాచ్ ఆరంభం నుంచి సింగపూర్ జట్టు ఆధిపత్యం సాగింది. 60 శాతానికి పైగా బంతిని నియంత్రణలో పెట్టుకున్న ఆ జట్టు... పకడ్బందీ పాసింగ్‌తో భారత డిఫెన్స్‌ను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. సొంతగడ్డపై పూర్తి ఆత్మవిశ్వాసంతో ఆడిన సింగపూర్... చిన్నచిన్న పాస్‌లతో బంతిని ఏమారుస్తు మన డిఫెండర్లను బోల్తా కొట్టించింది. తొలి అర్ధభాగం ముగియడానికి క్షణాల ముందు ఇఖ్‌సాన్ ఫండీ భారత డిఫెన్స్ లోపాలను వాడుకుంటూ చక్కటి గోల్ చేయడంతో ఆతిథ్య జట్టు ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అప్పటికే భారత డిఫెండర్ సందేశ్ జింఘాన్‌కు రెఫరీ రెండుసార్లు యెల్లో కార్డు చూపడంతో... 47వ నిమిషంలో అతడు మైదానం వీడాల్సి వచ్చింది. అప్పటికే ప్రత్యర్థికి ఆధిక్యం అప్పగించుకున్న టీమిండియా... ఇక ఆ తర్వాత చివరి వరకు 10 మంది ప్లేయర్లతోనే ఆడింది. మ్యాచ్ మొత్తం 90 నిమిషాల్లో భారత జట్టుకు ఒక్కటంటే ఒక్క అవకాశం కూడా రాలేదు. ఇక సింగపూర్ విజయం ఖాయమైపోయిన దశలో సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగిన రహీమ్ అలీ అద్భుతం చేశాడు. అఖర్లో అవకాశం దక్కించుకున్న రహీమ్ చక్కటి గోల్‌తో భారత జట్టును పోటీలోకి తెచ్చాడు. దీంతో స్కోరు 1-1తో సమం కాగా... ఆ తర్వాత మిగిలిన సమయంలో ఇరు జట్లు ఎంత ప్రయత్నించినా మరో గోల్ సాధించలేకపోవడంతో మ్యాచ్ 'డ్రా'గా ముగిసింది. గ్రూప్ 'సి'లో ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లాడిన భారత్... హాంకాంగ్ చేతిలో ఓడి... బంగ్లాదేశ్, సింగపూర్‌లతో మ్యాచ్‌లను 'డ్రా' చేసుకొంది. 2 పాయింట్లతో పట్టిక మూడో స్థానంలో ఉంది. సింగపూర్ 5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఒక్కో గ్రూప్‌లో టాప్‌లో నిలిచిన జట్టు మాత్రమే 2027 ఆసియాకప్‌నకు అర్హత సాధించనుంది. గ్రూప్ దశలో ఒక్కో జట్టు మిగిలిన మూడు జట్లతో ఇంటా బయట మ్యాచ్‌లు ఆడనుంది. ఇరు జట్ల మధ్య 14న గోవా వేదికగా రెండో మ్యాచ్ జరగనుంది.




# మీ చర్మం ఆరోగ్యంగా ఉండడంతోపాటు ముఖ సౌందర్యం పెరగాలంటే.. రోజూ ఈ పండ్లను తినాలి..!



చర్మం మృదువుగా, తేమగా ఉండడంతోపాటు సురక్షితంగా ఉండాలని, కాంతివంతంగా మారి మెరవాలని చాలా మంది కోరుకుంటుంటారు. అందులో భాగంగానే చర్మ సంరక్షణకు అనేక మార్గాలను అనుసరిస్తుంటారు. కొందరు బ్యూటీ పార్లర్ చికిత్సలను తీసుకుంటారు. ఇంకా కొందరు ఇంట్లోనే పలు చిట్కాలను పాటిస్తుంటారు. అయితే చర్మ సౌందర్యం, సంరక్షణ కోసం ఆయా చికిత్సలను, చిట్కాలను పాటించడం సరైందే అయినప్పటికీ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. మనం తినే ఆహారం సరిగ్గా ఉంటేనే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మ సంరక్షణకు ఆహారం కూడా చాలా ముఖ్యమైందే అన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ క్రమంలోనే పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### బెర్రీలు, సిట్రస్ ఫలాలు..

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇవి చర్మాన్ని దృఢంగా మార్చి యవ్వనంగా ఉండేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల ఫ్రీ ర్యాడికల్స్ తొలగిపోతాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు. చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, నారింజ వంటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలోనూ విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లను తింటుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే నల్లని మచ్చలు, మొటిమలు తొలగిపోతాయి. చర్మం సురక్షితంగా ఉంటుంది.

### బొప్పాయి పండ్లు..

బొప్పాయి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లు మన చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ఎక్స్‌ఫోలియేటింగ్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక చర్మంపై ఉండే మృతకణాలు తొలగిపోతాయి. బొప్పాయి పండ్లలో ఉండే వటమిన్లు ఎ, సి, ఇ వల్ల మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది. నల్లని మచ్చలు తొలగిపోతాయి. బొప్పాయిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల వల్ల చర్మ వాపులు తగ్గిపోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండ్లను తింటున్నా కూడా చర్మానికి మేలు జరుగుతుంది. ఈ పండ్లలో పాలిఫినాల్స్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ఈ పండ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉంటాయి. కనుక వీటిని తింటే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. ముఖ సౌందర్యం పెరుగుతుంది.

### అరటి పండ్లు..

అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది చర్మానికి కావల్సిన తేమను అందిస్తుంది. ఈ పండ్లలో విటమిన్లు ఎ, బి, ఇ అధికంగా ఉంటాయి. కనుక అరటి పండ్లను తింటే పొడి చర్మం ఉన్నవారికి మేలు జరుగుతుంది. అరటి పండ్లను ఫేస్ ప్యాక్‌గా కూడా ఉపయోగించవచ్చు. దీంతో ముఖానికి కావల్సిన తేమ, మృదుత్వం లభిస్తాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. పుచ్చకాయలు, కీరదోసలను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో నీరు అధిక మొత్తంలో ఉంటుంది. ఇది చర్మానికి కావల్సిన తేమను అందించి చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపించాలంటే వీటిని తరచూ తింటుండాలి. అదేవిధంగా ద్రాక్ష పండ్లను తింటున్నా కూడా చర్మానికి మేలు జరుగుతుంది. ఈ పండ్లలో రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని సూర్య కిరణాల బారి నుంచి రక్షిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా ఆయా పండ్లను రోజూ తింటుంటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు రాకుండా యవ్వనంగా ఉంటారు.

# అల్లాన్ని నేరుగా తినలేరా..? అయితే అల్లం పాలను తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!

అల్లంను మనం నిత్యం అనేక రకాల వంటల్లో వేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మసాల వంటకాల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్లంను వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కనుక అల్లాన్ని నేరుగా తినమని లేదా అల్లం రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అల్లం ఘాటుగా ఉంటుంది కనుక దీన్ని కొందరు నేరుగా తినలేరు. కానీ అల్లాన్ని పాలలో వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అల్లం, పాలు కాంబినేషన్ చాలా శక్తివంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమం అనేక లాభాలను అందిస్తుంది. అల్లం పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు సైతం అవుతాయి.



### సీజనల్ వ్యాధులకు..

అల్లంలో శక్తివంతమైన కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల అల్లం పాలను సేవిస్తుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు, జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అల్లంలో జింజరాల్ అనే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కారకంగా పనిచేస్తుంది. దీని వల్ల శరీరంలోని వాపులను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు తగ్గుతాయి. ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ సీజన్‌లో చాలా మందికి దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యలు వస్తుంటాయి. వాతావరణం చల్లగా ఉండడం వల్ల ఈ సమస్యలు వస్తాయి. కానీ అల్లం వల్ల ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అల్లం పాలను తాగుతుంటే గొంతులో గరగర, గొంతు సమస్యలు, గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తొలగిపోతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

### గుండె ఆరోగ్యానికి..

అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా అల్లం పాలను సేవిస్తుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారి రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు అనిపించడం, ప్రయాణాల్లో వాంతులు అవడం వంటి సమస్యలు ఉన్నవారు అల్లం పాలను తాగుతుంటే వెంటనే ఉపశమనం లభిస్తుంది. ఈ పాలను తాగడం వల్ల నిద్రలేమి సైతం తగ్గిపోతుంది. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ నిద్రను ప్రేరేపిస్తుంది. కనుక రాత్రి పూట ఈ పాలను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. అల్లం పాలను రోజూ సేవిస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్, బీపీ తగ్గుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమంలో ఉండే పొటాషియం బీపీని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### ఇలా తయారు చేయండి..

ఇక అల్లం పాలను చాలా సులభంగా తయారు చేయవచ్చు. అందుకు గాను ఒక పాత్రలో పాలను తీసుకుని అందులో తురిమిన అల్లం వేసి 4 నుంచి 5 నిమిషాల పాటు బాగా మరిగించాలి. అనంతరం అందులో నల్ల మిరియాల పొడి, దాల్చిన చెక్క పొడి వేయాలి. తరువాత స్టవ్ ఆర్పి పాత్రను దించుకోవాలి. అనంతరం అందులో బెల్లం పొడి వేసి బాగా కలపాలి. అవసరం అనుకుంటే అందులో డ్రై ఫ్రూట్స్ లేదా కుంకుమ పువ్వును కలుపుకోవచ్చు. దీంతో పాలు రుచిగా ఉంటాయి. ఇక అలా తయారైన అల్లం పాలను గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. అయితే అల్లంను తాజాగా ఉండేలా చూసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మరీ అతిగా మరిగించకూడదు. అవసరం అనుకుంటే యాలకుల పొడి కూడా కలుపుకోవచ్చు. ఇక పొట్టలో ఎల్లప్పుడూ అసౌకర్యంగా ఉండేవారు, విరేచనాలు అవుతున్నవారు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడుతున్న వారు, అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, మొటిమలు, ఇతర చర్మ సమస్యలు ఉన్నవారు ఈ పాలను తాగకూడదు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620